SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వీరబ్రహ్మము, శ్రీరామ్

పల్లవరాజచరిత్రము

బెజవాడ, 1923

Record no. 476

Vīrabrahmamu, Śrīrām

Pallavarājacaritramu

Bejavāḍa, 1923

Record no. 476

Bibliographic Record Target

వీరబ్రహ్మము, శ్రీరామ్.

పల్లవరాజచరిత్రము / శ్రీరామ్ వీరబ్రహ్మము గారిచే రచింపఁబడి ప్రకటింపఁబడియె.- బెజవాడ : శ్రీరామ్ వీరబ్రహ్మము, 1923.

2, 2, 2, 133 p. :port. ;19 cm.

Record no. 476

Vīrabrahmamu, Śrīrām.

Pallavarājacaritramu / Śrīrām Vīrabrahmamu gāricē racimpam̐baḍi prakaṭimpam̐baḍiye.- Bejavāḍa : Śrīrām Vīrabrahmamu, 1923.

2, 2, 2, 133 p. :port. ;19 cm.

Record no. 476

JAN 7 1940		
OCT 24 1940		
2·2·43		
28·5·44		
2-2-46		
29·6·46		
20·7·46		
3·8·47		
21-10-47		
4·4·48		
6·11·51		
9.10.58		

పల్లవరాజచరిత్రము

ఇది
నోబిల్ కాలేజియం దాంధ్రపండితులుగనుండి
ప్రస్తుతమున
పార్కు మెమోరియల్
ట్రయినింగ్ స్కూలునందు
ప్రధానాంధ్రోపాధ్యాయులును,
చంద్రకాంత, జపానీయ,
వాసంతిక, ప్రియదర్శిక, మార్కండేయ,
పాదుక, వినోదినీ,
తుఖారామ్, నానారాజన్యచరిత్రేత్యాది
గ్రంథకర్తలును నగు


శ్రీ రామ్ వీరబ్రహ్మము గారిచే

రచింపఁబడి ప్రకటింపఁబడియె.

మచిలీపట్నము.
1923.

వాణీ ముద్రాక్షరశాల, బెజవాడ.

 | [వెల రు 1—0—0



విజ్ఞప్తి

అచిరకాలంబున నాచేఁ బ్రకటింపఁబడిన 'నానారాజన్య చరిత్ర'ను రచించు సందర్భమునఁ గొన్ని చరిత్రాత్మక గ్రంథంబుల నవలోకించు నవకాశము దటస్థించెను. అప్పు డీ పల్లవ రాజులకు సంబంధించిన కొన్ని విషయములను జదివి యుండుటచేఁ బ్రస్తుత మొకింత వాసిదగ్గియున్నను బూర్వ మొకప్పుడు వీరు మహోన్నత దశయం దుండి రాజ్యపాలకులై యున్నట్లు గనఁబడుటయగాక కాంచీపురీత్యాది పుణ్యస్థలంబుల శిల్పచాతుర్యంబు మెఱయ మహోన్నత దేవాలయ గోపురాదుల నిర్మింపించి కీర్తికాయులైన వీరి చరిత్రము పాఠకమహాశయుల కొకింత యుత్సాహకరముగ నుండకపోదని యీ చారిత్రాత్మక గ్రంథమును రచింపఁ గుతూహలుండ నైతిని.

మఱియు వెదకఁబోయినతీఁగ యెదురైనయట్లు నాయీ యభిమత మెఱింగిన మన్మిత్రులగు మ. రా. శ్రీ. ప్రెసింగు వెంకటనారాయణగారీగ్రంథరచనకుఁ దోడ్పడఁగల కొంత సాధన సంపత్తి నొసంగి నాయుద్యమమునకు నెంతయుఁ బ్రోత్సాహకారులైరి. అయినను బూర్వోక్త నానారాజన్య చరిత్రను సాదరభావమునఁ జిత్తగించి పీఠికను వ్రాసియు, నా యితర గ్రంథంబులఁ బఠించియు నాపై నెక్కుడవ్యాజానుగ్రహంబు సూపుచున్న మ. రా. శ్రీ. చిరుమామిళ్ల లక్ష్మీనారాయణ ప్రసాద్ (బి. ఏ. డిప్టీ కలెక్టరు, గుంటూరు) గారు, తాము

పురాణకళాధురంధరులై మహోన్నతోద్యోగమున నుండినవారయ్యుఁ, బురాణ విశ్వాసమును, దైవభక్తియు, యశోభిలాషయుఁ గలవారగుటచేఁ గృతిసంతాన మొందనిచ్చ గలిగి తమ యంకితమునను, దమ సమీపబంధు వర్గమునఁ గల శ్రీయుత శాకమూరు లక్ష్మీదేవమ్మగారి యంకితమునను రెండు గ్రంథముల రచింపఁ గోరి ప్రీతిపూర్వకముగ సదక్షిణ తాంబూల మొసఁగియుండుటచే నేను దద్రచనానిమగ్నుఁడనై యుండినందున నీ గ్రంథరచన కొకింత కాలవిళంబనము దటస్థించెను. ఉద్యోగావస్థయు నాయుద్యమమున కనవకాశము గలుగ నీయదయ్యెను. ఎట్లయినను నీ మూఁడు గ్రంథములను నిప్పటికి రచించి ప్రస్తుత మీ గ్రంథమును బ్రకటింపఁ గలిగితిని.

ఈ గ్రంథ రచనకుఁ దమ గ్రంథమూలమునఁ దోడ్పడిన తదితరగ్రంథకర్తలకు మత్కృతజ్ఞతాభివందనంబు లొనరించుచు నేం జేసిన ప్రమాదవిషయ లోపాదు లున్నఁ దెలిపినచో ముందు సవరించుకొనఁ గలనని మనవి సేయుచున్నాఁడను.

మచిలీపట్టణము,
20—8—23.

ఇట్లు,
గ్రంథకర్త.

ఏతద్గ్రంథరచన కామోదంబు దెలిపి తోడ్పడినవారలు:—

రాజపోషకులు.

రావు సాహెబ్ ప్రెళింగు వెంకట రంగయ్యగారు యం. యల్. సి. బందరు

ప్రధానపోషకులు.

లంకె జయరామయ్యగారు, సర్టిఫైడ్ కప్టెన్, గిలకలదిండి	బందరు
పాటిపల్లి వెంకటసుబ్బయ్య గారు	...

పోషకులు.

సమ్మెట కృష్ణమూర్తిగారు	రంగూను వర్తకులు	బందరు
మడె బలరామయ్యగారు	వర్తకులు	బా[illegible]వ
బుడపనేటి కామరాజుగారు		ఏలూరు.
లంకె వెంకటస్వామిగారు		అర్జంపూడి

అభిమానులు.

దండుప్రోలు ముత్యాలయ్యగారు	ఏలూరు
వాకాడ మీరయ్యగారు	,,
కోపనాతి ముత్యాలుగారు	,,
పోతాబత్తుల వెంకటరత్నముగారు	,,

వసమాడ వెంకయ్యగారు	,,
సైల ఘంటయ్యగారు	,,
బుడపగేటి రామన్నగారు	,,
లంకాడ ఆదినారాయణగారు	భీమిలిపట్నం
పాలేటి అప్పలస్వామిగారు	,,
జి. గోవిందరావుగారు	జమ్‌షెడ్‌పూర్
లక్ష్మం సత్యనారాయణుడుగారు	సికింద్రాబాద్
కోపనాతి సీతారామయ్యగారు	బోడ్సుకుదురు (గోదావరిజిల్లా)
బట్టి గోపాలస్వామిగారు	నర్సాపురము
కోపనాతి రామమూర్తిగారు	,,
బొమ్మడి కృష్ణమూర్తిగారు	,,
గువ్వల నరిసింహులు గా[రు]	రసూల్‌కొండ
జి. రంగనాయకులు గారు	సురడ

విషయసూచిక.

ప్రథమప్రకరణము.

జన్మభూమి	...	1
పల్లవశబ్దోత్పత్తి	...	8
అగ్నివంశ మనుసది కలదు	...	11
అగ్నియం దుద్భవించిన తదితరులు	...	17
భారద్వాజగోత్రు లన నేమి ?	...	21
బిరుదములు	...	27
సంబంధబాంధవ్యములు	...	30
పల్లవులలోని భేదములు	...	33
మతము	...	37

ద్వితీయప్రకరణము.

బప్పాదేవుఁడు లేక వీరకూర్చమహారాజు		41
శివస్కంధవర్మ	...	43
విష్ణుగోపవర్మ	...	51
స్కంధవర్మ	...	52
సింహవిష్ణు	...	53
మహేంద్రవర్మ I	...	54
నరసింహవర్మ	...	57
మహేంద్రవర్మ II	...	58
పరమేశ్వరవర్మ I	...	58
నరసింహవర్మ II	...	60
పరమేశ్వరవర్మ II	...	61

నందివర్మ పల్లవమల్లుఁడు	...	62
దంతివర్మ	...	66
నందివర్మ	...	71
నృపోత్తుంగవర్మ మహారాజు	...	74
అపరాజితవర్మ	...	76

తృతీయప్రకరణము.

జయవర్మ	...	81
విజయదేవవర్మ	...	84
హస్తివర్మ	...	85
కందవర్మమహారాజు	...	87
అత్తివర్మ	...	88
చండవర్మ	...	89
నందప్రభంజనవర్మ	...	90
నందివర్మమహారాజు	...	93
అల్లుం తిరువాళత్తిదేవరాజు	...	99
ఇమ్మడి దేవమహారాజు	...	102
మహారాజసింహుఁడు	...	103
కాంచీపట్టణము	...	104
వేంగీపురము	...	105
శిల్పకళ	...	109

చతుర్థప్రకరణము.

చరమదశ	...	115
ఆధునికులు	...	122

శ్రీరస్తు.

పల్లవరాజచరిత్రము.

ప్రథమప్రకరణము

జన్మభూమి

మన మిప్పుడే రాజులచరిత్రమునుగుఱించి చదువఁబోవుచున్నారమో యట్టి పల్లవరాజుల జన్మభూమిని గుఱించి ప్రప్రథమమున యోజింపవలసియున్నది. మఱియు వీ రెచ్చటఁ బుట్టిరో, యెచ్చటఁ బెఱిఁగిరో యే యే దేశముల వ్యాపించియుండిరో యే కాలము నాఁటివారో యదియును దెలిసికొనవలసి యున్నది.

తొలుదొల్త హిందూదేశమందలి సాంద్రారణ్యప్రాంతములందును నవనాగరికులైన చెంచు, కోయ, ఎఱుక, భిల్లమున్నగుజాతులవారు మాత్రము నివసించుచుండిరి. అప్పుడాసియాఖండముయొక్క మధ్యప్రదేశమునుండి జనబాహుళ్య

మగుటచేతఁ గొందఱార్యులు గొందదారులనుండి పలుతావు
లకు గా మొద లిడిరి.

ఇంగ్లీషువారును, జర్మనీవారును, డచ్చివారును, స్వీడన్
వారును మఱికొందఱును మధ్యాసియానుండి యప్పుడప్పు
డు లేచిపోయి యూరపుఖండమునఁ బ్రవేశించినవారలే యై
యుండిరి. వీరికి "ట్యూటన్" ఆర్యులనియు; స్పెయిన్, ఫ్రాన్సు,
ఐర్లండు దేశీయులను "కెల్టిక్" ఆర్యు లనియు; రష్యావారిని
"స్లావ్" ఆర్యులనియు; ప్రష్యా, ఇటలీదేశస్థులను "ఇటాలిక్"
ఆర్యులనియు; గ్రీసుదేశమువారిని "హెలనిక్" ఆర్యులనియుఁ
బేర్కొనుచుందురు. వీ రెల్లరును యూరపుఖండములోని
యార్యులు. మఱికొందఱార్యులు మధ్యాసియాభాగమును
వదలి పెషావరువద్దనున్న కనుమలమార్గమున నీదేశమునకు
వచ్చి సింధునదీపశ్చిమప్రాంతమున స్థిరనివాసంబు లేర్పఱచి
కొనిరి.

ఇట్లు హిమాలయపర్వతమునకును సింధునదికిని మధ్యఁ
గల ప్రదేశమునందుఁ గొంతకాలమును దరువాత సింధూ
వింధ్యాద్రులమధ్యఁ గొంతకాలమును బిమ్మట వింధ్యాద్రికిని
గన్యాకుమార్యగ్రమునకును గల మధ్యభాగంబులఁ గొంత
కాలమును దగువసతుల నేర్పఱచుకొనుచు నుండిరి. ఇట్లు
మూఁడుభాగములుగ భాగింపఁబడిన హిందూదేశములోని

మొదటి భాగములో సింధునదికి వాయువ్యదిశయందుఁ గల
కొండప్రదేశము సరస్వతీ దృషద్వతీ నదులమధ్య గలదై
మిక్కిలి పవిత్రభూమిగ నెంచఁబడుచుండెను. దీనికి—

"శ్లో॥ సరస్వతీదృషద్వత్యో ర్దేవనద్యోర్యదంతరం
తం దేవనిర్మితం దేశం బ్రహ్మావర్తం ప్రచక్షతే॥"

అను మనుస్మృతి వాక్యానుసారముగ బ్రహ్మావర్తదేశ
మని యందురు. హిమాలయమునకును వింధ్యాద్రికిని నడుమ
నుండు దేశమార్యావర్తమనఁబడుచుండెను. ఎట్లన—

"శ్లో॥ ఆసముద్రాత్తువైపూర్వా దాసముద్రాత్తుపశ్చిమాత్
తయోరేవాంతరం గిర్యో ర్యార్యావర్తంవిదుర్బుధాః॥"

అని మనుస్మృతియందుఁ గలదు. వింధ్యాద్రికి దక్షిణ
భాగమే దక్షిణాపథమని వ్యవహరింపఁబడుచుండెను. ఆర్యు
లీ విధముగ మధ్యాసియానుండి హిందూదేశమందలి వివిధ
భాగములందును స్థిరనివాసము లేర్పఱచుకొని యచ్చటి
యాచార వ్యవహారముల ననుసరింపుచుఁ దరతరములుగ
నిందే యుండినవారగుటచే వీరిని విదేశీయులనిచెప్పుట సమంజ
సము గాదనియు వీరు హిందువులే యనియుఁ జరిత్రకారులు
సెప్పుచుండిరి.

ఇట్లు కాలక్రమమున వచ్చి నివాసంబు లేర్పఱచుకొనిన
వారిలోఁ బహ్లవులని చెప్పఁబడు పల్లవు లొకరై యుండిరి. ఈ

పల్లవులను గుఱించి యాంధ్రుల చరిత్రమునం దిట్లు చెప్పఁబడి యుండెను.—"పల్లవులు స్వదేశస్థులని కొందఱును విదేశస్థులని కొందఱును భిన్నాభిప్రాయులై యున్నారు. మొదట నాంధ్రదేశమునుండియె దక్షిణమునకుఁబోయి యుండిరను విషయమునుమాత్రము చరిత్రకారులెల్ల రంగీకరించియున్నారు. విదేశస్థులని చెప్పఁబడు వారిని దేశ మతాచారముల నవలంబించి దేశీయులలోఁ గలిసి బహు శతాబ్దములు నివసించి యుండి తమ తొంటి జన్మస్థానమును మఱచి తాముండిన దేశమే తమ దేశముగ భావించుకొనుచు దేశపరిపాలనము చేసిన పల్లవులను విదేశస్థులనుగఁ బేర్కొనుచుండుటయు, స్వదేశస్థులని చెప్పఁబడువారిని బహురాజ్యములను సంపాదించి రాజాధిరాజులై నిర్వక్రపరాక్రమంబును జూపి దేశపరిపాలనము చేసిన వారిని దారిదోపిడిగాండ్ర తెగలోఁ జేర్చి పేర్కొనుచుండుటయు వింతగఁ గన్పట్టకమానదు. ఏ దేశస్థులైనను, నేజాతివారైనను నీ దేశమునకువచ్చి యీ దేశ మతాచారముల నవలంబించి యీ దేశనామముల నలంకరించుకొని యీ దేశమే తమ మాతృదేశముగ భావించుకొనినవారిని స్వదేశస్థులనుగానే పేర్కొనవలసి యుండును గాని కడవఱకు విదేశస్థులుగానె భావించి యట్లు పేర్కొనుచుండుట కేవలము పొఱపాటని చెప్పఁదగును. గోదావరీనది నాసికాత్ర్యంబకము కడ జనించి సముద్రములోఁ గలియుటకు నడుమ నెన్నియో

యుపనదు లెచ్చటెచ్చటనో పుట్టి వేర్వేఱు నామములతోఁ బ్రవహించుచువచ్చి గోదావరీమహానదిలోఁ గలియుచున్నవి గదా! అట్లు వరద, మంజీర, ప్రాణహిత, ఇంద్రావతి మొదలగు నుపనదులు వచ్చి గోదావరిలోఁ గలియుచున్నను నా గోదావరిలోని జలమునుగుఱించి ప్రసంగింపవలసి వచ్చినప్పుడు వరదానదీజలమనికాని, మంజీరానదీజలమనికాని, ప్రాణహితానదీజలమనికాని, యింద్రావతీనదీజలమనికాని పిలువక గోదావరీజలమనియె పిలుచుచున్నారము. అట్లే యే దేశస్థులయినను నే జాతివారయినను నాంధ్రదేశమునకు వచ్చి, యాంధ్రదేశ మతాచారముల నవలంబించి యాంధ్రుల వేషభాషల నలవరించుకొని యాంధ్రులతో సంబంధ బాంధవ్యముల నెఱపుచు నాంధ్రమహాజనసంఘములోఁగలసిపోయినవా రాంధ్రులుగానే పరిగణింపఁ బడఁదగినవారుగాని యన్యులుగాఁ బరిగణింపఁ బడఁదగిన వారుగారు. ఆంధ్రులలోఁ గలసిపోయిన పల్లవులయొక్క పూర్వులయిన పహ్లవులయొక్క జన్మస్థానము పారశీకమైనంత మాత్రముచేతఁ బల్లవులను పారశీకులనుగ భావించి విదేశస్థులనుగఁ బరిగణించుట యొప్పిదమైన విషయముగాదు." దీనిని బట్టి చూడఁగఁ బల్లవు లాంధ్రులనియె స్పష్టమగుచున్నది. వీరు విశేషముగ నెలకొని పాలించిన ప్రదేశమే పల్లవనాడనియు నదియె పల్నాడయ్యెననియుఁ జెప్పుదురు.

ఈ పల్లవులు రాజ్యకాంక్షచే ద్రవిడదేశములఁ జొరబడి యందు రాజ్యస్థాపన మొనరించుకొనినంత మాత్రమున వీరు ద్రవిడజాతులలోని వారుమాత్రము కారనుట స్పష్టము. ఈ విషయమై విన్సెంటు స్మిత్తుగారిటుల వ్రాసిరి—"చెన్నపురి రాజధానికి నుత్తరభాగమున ననఁగాఁ గృష్ణా గోదావరులకు నడుమనుండిన, వేంగిదేశమున నేర్పడిన యొక తెగవారని కన్పట్టుచున్నది. ద్రవిడరాజ్యములతోఁ గల విడువని శత్రుత్వమును, బల్లవుల కిదియని నిర్దేశింపఁబడిన ప్రదేశము లేకుండుటయును జూడఁగ బల్లవులు తమిళజాతికి భిన్నమైనజాతియనుటకు గుర్తుగ నున్నది. దక్షిణభాగమంతయు నాక్రమించిన పాండ్య, చేర, చోళరాజులపైని వారియధికార మధికముగఁగూడ విధింపఁబడుచువచ్చెను." ఇట్లగుటచే నీపల్లవులు తమిళజాతులలోని వారుగాక యాంధ్రులనియే స్పష్టమగుచున్నది.

ఆంధ్రదేశమునఁ జిరకాలముగ నెలకొనియున్న యీపల్లవులె పహ్లావులనియు నీపహ్లావులు దొలుతొల్తఁ గందహారము, సెయిస్తానులలోనుండి గాండఫరేసు కాలములో ననఁగాఁ గ్రీస్తుశకము 20 వ సంవత్సరమునకును 60 వ సంవత్సరమునకును నడుమను బంజాబ్ యొక్క పశ్చిమభాగమునకును సింధునది ప్రవహించు పల్లవభూములకును వచ్చి ప్రవేశించిరి. సింధునది ప్రవహించు పల్లవప్రదేశములు పార్థియనుల స్వాధీనములో నున్ననియుఁ దమలోఁ దాము పార్థియనులు పోరాడుకొను

చుండిరనియుఁ గ్రీస్తుశకము 80 వ సంవత్సరమున రచింపఁబడిన "పెరిప్లస్" అను గ్రంథమునందుండినట్లు "ఇండియన్ అంటిక్వేరి" 8 వ వాల్యుం 338 వ పేజీలోఁ గలదు. దీనినిబట్టి చూడఁగ పార్థియనులు, పహ్లావులు పల్లవులు నొకజాతికె చెందుదురనియు, నీజాతివారుత్తరదేశమునుండి యాంధ్రరాజ్యమునకు వచ్చి యాంధ్రులతో సంబంధబాంధవ్యములఁ గావించుకొనియు, నాంధ్రాచారముల నవలంబించియు నాంధ్రులుగఁ బరిగణింపఁబడుచుండినట్లు తెలియుచున్నది.

కాని ద్రవిడదేశమునుండి మాత్ర మాంధ్రదేశమునకు వచ్చినవారు గారు. మఱియు నుత్తరదేశమునుండి యాంధ్రదేశమునఁ బ్రవేశించిరనియు, నందుండి యాంధ్రాచారముల నలవఱచుకొని యాంధ్రులైనట్లు మఱికొందఱాంధ్రదేశమునుండి రాజ్యకాంక్షచే ద్రవిడదేశమునకును వ్యాపించి యందును స్థిరనివాసము లేర్పఱచుకొని ద్రవిడాచారముల నవలంబించి కొంతకాలమునకుఁ దమపూర్వదేశవేషభాషాదుల మఱచి తాము ద్రావిడుల మనుకొను వారును మఱికొందఱు గలరు. మఱియు నొకానొకప్పుడొక్కకుటుంబమునకుఁ జెందిన సోదరులిరువురిలో నొకరు ద్రవిడదేశమునకును మఱియొకరాంధ్రదేశమునకును బ్రభువులై యుండే తరతరములవఱకు స్థిరముగ నిలిచిపోయి ద్రవిడదేశములోనివారు ద్రావిడులుగను నాంధ్రదేశములోనివా రాంధ్రులుగను బరిగణింపఁబడుటయుఁ

దటస్థించి యేకకుటుంబీకులం దేయిట్టి భేదము లేర్పడెను. కావున నాంధ్రదేశములో నున్నవా రాంధ్రులమనియు, దమిళదేశములోనున్నవారు దమిళులమనియుఁ జెప్పికొనుచుండుట న్యాయమయినను వీరెల్లరును నుత్తరభాగమునుండి ప్రవేశించినవారె గాని యన్యులుగారు.

—* పల్లవశబ్దోత్పత్తి. *—

ఈ పల్లవశబ్దోత్పత్తిని గుఱించి పురాణగాథ లిట్లుగలవు. "జంబూద్వీపమునందలి మానవకోటిని బరిపాలించుట కొక వీరపురుషుండైన పాలకుండు గావలసియుండెనని ఋషులెల్లరును హిమాచలమునకు నైరుతిదిశయందుఁగల శిఖరమునఁ దపస్సుసేయుచు జంబూమహర్షి నొక యజ్ఞమును జేయఁ బ్రార్థించిరి. అంత నాఋషివరేణ్యుఁడు పాలాశసమిధలఁ గొని వచ్చి యజ్ఞగుండమునందుంచి యజ్ఞము సేయఁగ నపు డా యజ్ఞగుండమునుండి సాయుధబాహుండగు నొక వీరపురుషుం డుద్భవ మయ్యెను. ఇందులకు నిదర్శనముగ భారతములోని యరణ్య పర్వమునందు మార్కండేయ సమస్య వర్గ 220 వ యధ్యాయమున ౮వ శ్లోక మిట్లు వాకొనుచున్నది—

"శ్లో॥ అగ్నిశ్చాపి మనుర్నామ ప్రాజాపత్య మకారయాత్
జంబుమగ్ని మథ ప్రాహుః బ్రాహ్మణా వేదపారగః॥"

జంబూమహర్షిచేఁ జేయఁబడిన యజ్ఞగుండమునందు వేదపారంగతులైన బ్రాహ్మణులచేఁ గొనియాడఁబడెడి మనువుద్భవించెనని తాత్పర్యము. మఱియుఁ బైశ్లోకములోని 'మకారయాత్' అనఁగా మకారస్వరూపుఁ డని భావము. మకారస్వరూపుఁడనఁగా నగ్నిస్వరూపుఁడు. ఎట్లనఁగాఁ బరబ్రహ్మమూర్తియైన భగవంతుఁడు ప్రణవస్వరూపుఁడు. ప్రణవము 'ఓం' కారస్వరూపము. అట్టి ఓం కారము. 'అ' కార 'ఉ' కార 'మ' కారములఁ గూడి నైయునది. వీనిలో 'అ' కారము కుడివైపు సూర్యనాడి 'పింగళ' యనియు 'ఉ' కార మెడమవైపు చంద్రనాడి 'యిడ' యనియు 'మ' కార మీయిడా పింగళులమధ్యఁ దేజోమయమగు 'సుషుమ్న'యనియుఁ జెప్పఁబడును. ఈసుషుమ్నానాడి తేజోరూపమగు నగ్నిస్వరూపమగుటచే నగ్నిగుండమునం దుద్భవించిన మనువును వీని సంతతియు నగ్నికులులనియు, మకారులనియు వ్యవహరింపఁ బడుచుండెను. మకారుఁ డను శబ్దమె కాలక్రమమున మరకాఁడయ్యెనని యూహ్యము.

అగ్నిసంభూతుఁడైన యీ స్వాయంభువమనువుసంతతి నుండి సూర్యవంశజులనఁబడు నిక్ష్వాకుఁడు, రఘువు మున్నగువారును, జంద్రవంశజులనఁబడు బురూరవుఁడు మున్నగువారును

నుద్భవించిరి. ఇటుల సూర్యచంద్రాగ్నివంశజులై క్షాత్ర ధర్మంబులు గల యీ త్రివిధవంశ క్షత్రియులును బరస్పర సంబంధబాంధవ్యములఁ గలిగి ప్రబలిరి.

ఇట్లగ్నినుండి క్షాత్రధర్మముతో నుద్భవించిన నీ క్షత్రియులు భూపాలనమువహించుటచేఁ బార్థివులై పార్థివశబ్దమే పార్థియనులుగ మారి యుండవచ్చును. ఈ పార్థియనులనే పహ్లావులనియుఁ బల్లవులనియు వ్యవహరించుచుండినట్లు మన మింతకుఁబూర్వము చదివియున్నారముగదా!

మఱియును జంబుకమహర్షి యజ్ఞమును జేయునప్పుడు పాలాశ (తెల్లమోదుగు) సమిధల నుపయోగించుటచేతను, 'పాలా' యనఁగ సంస్కృతభాషయందుఁ బాలించువాఁడని యర్థమిచ్చుచుండుటచేతను నిట్టిపాలాయను ధాతువునుండియే పల్లవశబ్దము జనించెననియుఁ జెప్పుదురు. సంస్కృతమున నుండిన యీ పల్లవశబ్దము ప్రాకృతభాషయగు పాలీభాష యందు 'పల్లీ' యని యైనట్లు నాగవర్మ విరచిత కన్నడ ఛందస్సునందు వివరింపఁబడి 'పల్లి' అనఁగఁ బాలించువాఁడని యర్థము గలిగియున్నట్లు వ్రాయఁబడి యున్నది. మఱియు నమ్మయ్యాళ్వారు మొదలగు వైష్ణవ మతోద్ధారకుల వైష్ణవ వేద మగు నాలాయిర ప్రబంధమునం దీపల్లి శబ్దమునకుఁ బాలించువారి కర్థమున్నటుల విశదముగఁ దెలుపఁబడియున్నది.

ఈ పల్లిశబ్దమును గుఱించి 1798 వ సంవత్సరమున లండనునగరమందు రివరెండు మారీసు ప్రచురించిన 'పల్లి చరిత్రము'యొక్క యొకటవ సంపుటములో 142 మొదలు 146 వ పుట వఱకు నీ పల్లిశబ్దముయొక్క యౌన్నత్యము తెలుపఁబడి యున్నది.

డాక్టరు రాబర్టు దొరవారు వ్రాసిన తమ హిందూదేశ చరిత్రమునందు—సంస్కృతమునఁ బల్లవుఁ డనుటకన్న నా కాలమున వాడుకలోఁగల పాలీభాషను బల్లీలనుట యున్నత పదవిని గలుగఁజేయు భావ మిచ్చుచున్నదనియు నా కారణముచేతఁ గ్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 500 సం॥న వచ్చిన గౌతమబుద్ధుఁ డా కాలమునఁ బల్లవరాజుల నందఱను లోఁబఱచుకొని తన మతమును నుపదేశించు సందర్భమున వీరిని బల్లవులని పిలుచుటకన్నఁ బల్లీలని పిలుచుటయే ఘనవాచకమని ప్రజలకు బోధించి యీ బల్లవ శబ్దమును బల్లీ శబ్దముగ మార్చినటులఁ దోఁచుచున్నదని వివరించియుండిరి.

—* అగ్నివంశ మనునది కలదు *—

సూర్యచంద్ర వంశజులే గాక యగ్నివంశజులును గల రనుటకుఁ బెక్కు నిదర్శనములు గలవు. వానిలో—

1 మహాభారతము—అరణ్యపర్వము 220వ అధ్యాయము 5వ శ్లోకమునందు—

"శ్లో॥ అగ్నిశ్చాపిమనుర్నామ ప్రాజాపత్యమకారయత్
శంభుమగ్ని మథప్రాహుః బ్రాహ్మణా వేదపారగాః॥"

అనఁగ నగ్నివంశజులగు పురందరుఁడు, ఉష్మ, మనువులనుమూవురు పుత్రులలో మనువనువాఁడు రాజ్యము చేసినట్లును నావంశమందలి శంభుఁడను మఱియొక రాజును వేదపారగులైన బ్రాహ్మణులు స్తుతిచేసినట్లును గానఁబడుచున్నది.

2 మహాభారతము—222 వ యధ్యాయము 1 వ శ్లోకమునందు—

"అగ్నీనాంవివిధావంశాః కీర్తితాస్తేమయానఘః
శృణుజన్మతుకౌరవ్య కార్తికేయస్యధీమతః॥"

తా॥ వివిధములైన యగ్నికులులం గూర్చియు సవిస్తరముగఁ జెప్పియుంటిని. ఓ పాపరహితుఁడవైన కురురాజపుత్రా! ఇఁకఁ గార్తికేయుని చరిత్రమును వినుము.

3 భాగవతము—అష్టమస్కంధము ప్రథమాధ్యాయము 20 వ శ్లోకమునందు—

"శ్లో॥ స్వారోచిషో ద్వితీయస్తు మనురగ్నేస్సుతోభవత్
ద్యుమత్సుషేణరోచిష్మత్ప్రముఖా స్తస్యచాత్మజాః॥"

తా॥ స్వారోచిషుఁడను రెండవమను వగ్నికుమారుఁడనియు నతనికి సుద్యుమ్నుఁడు, సుషేణుఁడు, రోచిష్మంతుఁడు మొదలుగాఁగల తనయులు గలిగిరి.

అగ్నిశబ్దమునకుఁ బర్యాయశబ్దమగు వహ్ని (వన్ని) శబ్దమును రాజపరముగఁ బురాతన ద్రవిడ గ్రంథములందు నుపయోగింపఁబడినట్లు పెక్కు నిదర్శనములు గలవు. ఎట్లన—

రామాయణము ఉత్తరకాండము తిరువాలక్క పలము 11వ పద్యము:—

"కొడిమన్ను మాడక్కులమెన్ను మయోద్ధియె య్ది
క్కడిమన్ను వాయిర్కడై నిండ్రరుళ్ కాలనోక్కి
ప్పడిమన్ని వాళుమ్ పలవన్నియర్ మండలీగర్
ముడిమన్న రెల్లాముఱై యెపుగుం దేవల్ కేడ్క"

తా॥ అనేకములగు టెక్కెములతో నొప్పుచుండు సౌధములచే వెలయు నయోధ్యను జేరి సమయోచిత రక్షితార్థమై పురద్వారమున వేచియుండి యనేక "వన్నియులు" చక్రవర్తులు కిరీటధారులగు రాజులును బురముఁ జొచ్చి రాజాజ్ఞలకు నిరీక్షించియుండిరి.

ఇట్లు వన్నియర్ శబ్దము రాజపరముగఁ జెప్పఁబడియుండుటచేత నగ్నికులులను నొకతెగ చిరకాలమునుండి యుండినట్లును, వీరు ప్రజాపాలకులై యుండినట్లును స్పష్టమగు

చున్నది. ఇట్టినిదర్శనములను ద్రవిడగ్రంథములనుండి పెక్కులు చూపవచ్చును. ఇంగ్లీషు చరిత్రకారులును నీవిషయములను స్పష్టపరచుచున్నారు. ఎట్లన—

వాల్టర్ హామిల్టన్ దొరగారు వ్రాసిన The Goegraphical, Statistical and Historical description of Hindustan and the adjacent countries' అను గ్రంథము యొక్క రెండవభాగములో 525వ పుటయం దిటులఁ జెప్పఁబడియున్నది.

* వన్నీ—సింహళద్వీప మధ్యభాగమున నీశాన్యదిశను తిరుక్కణామలై యను పర్వతపార్శ్వమున నున్న యొకజిల్లా. ఇది యొక చక్కని చదరపుభూమి. అనేకసమయము లందాదేశపు వన్నియులు (రాజులు) 'కండి' రాజులకును వారి యైరోపీయ శాత్రవులకును జరుగు యుద్ధముల నవకాశము చేసికొని తమ స్వతంత్రాధికారములను స్థాపింపఁ బ్రయత్నించిరి గాని వారు తుదకుఁ దమదేశమునందుఁ బ్రజలు తమ్మువిడిచి పోవుటచే డచ్చువారికి లోఁబడవలసిన వారైరి.

* Wanny, a district in the interior of Ceylon, situated towards Trincomale, in the north-east quarter. This is a fine flat country. At different periods its Wannies or princes, taking advantage of the wars between the Candian sovereigns and their European enemies, endeavoured to establish an authority after their Country had been much desolated by all parties ubmitted to the Dutch."

దీనిని బట్టిచూడ సింహళమధ్య ప్రదేశమును వన్నిలను రాజులు పరిపాలించినట్లు స్పష్టమగుచున్నది.

మఱియును దిరునల్వేలి మండలమునఁగల * శ్రీవల్లపుత్తూరునకు దక్షిణమున 20 మైళ్ళు దూరమునఁ గల కొన్నికొండలక్రింద 'శివగిరి' యను నొక బలిష్ఠమైన కోట గలదనియును దాని నాధారముఁ జేసికొని యాప్రాంతదేశము నొక వన్నియ ప్రభువు పాలించుచుండినట్లును రాబర్టు ఓర్మం (Robert Orme Esq., F.A. S.) దొరగారు 'కాగమాండలు యుద్ధమును గుఱించి వ్రాయు సందర్భమున వ్రాసియున్నారు.

ఈ వన్నియులలోఁ బురుషులేగాక స్త్రీలును బరిపాలించినట్లు దేశ చరిత్రలవలనఁ దెలియగలదు. ఎట్లన—సర్. జి. ఈ. టెన్నెట్. కె. సి. యస్., యల్. యల్. డి. దొరగారు వ్రాసిన సిలోను చరిత్రయందు—‡ ఇప్పటికాలములో 'వన్ని' దేశము 'వన్నియు'లని పిలువంబడు స్వదేశ రాజులచేతను నప్పుడప్పుడు 'వన్నిచ్చీ' లను బిరుదువహించిన రాజస్త్రీలచేతను బాలింపఁబడుచుండెను.

"Other Polygars of less note were accompanied by Vanniah of Sivagiri, a very large collery fort, situated at the foot of the hills, about 20 miles south of Chevelpetore"

‡ "In modern times the Wanny was Governed by native princes styled Wannyahs and occasionally by females with the titles of Wannichees."

అగ్నికులులు చిరకాలమునుండి యిప్పటిదనుకఁ గలరను విషయమును గుఱించి 'డాక్టరు ఆపర్టు' దొరగారు 1887-88 సంవత్సరమునఁ బ్రచురించిన మద్రాస్ జర్నల్ ఆఫ్ లిటరేచర్ అందు సైన్సు అను మాసపత్రికయొక్క 18వ పుటయందు *ఉత్తర దక్షిణ హిందూస్థానముల నీ యగ్నికులస్థులు (వన్నియులు) వ్యాపించి యుండిరను విషయము నిశ్చమైనదిగ నున్నదని వ్రాసిరి.

"ఇట్లు ప్రజాపాలనాధికారులుగనున్న యీవన్నియులు ప్రస్తుతమున ననామకులుగను స్వల్పులుగను నుండినను బూర్వకాలమున దక్షిణహిందూస్థానమున నుండిన జాతులలో మిక్కిలి యౌన్నత్యమును బొందిన పూర్వీకుల సంతతి వారని నమ్ముటకుఁ దగిన కారణములు గలిగియుండినవని జె. హెచ్. నెల్సన్ (J. H. Nelson) దొరగారు దమ మధుర జిల్లా చరిత్రమున రెండవభాగము 53వ పుటయందు § వ్రాసిరి,

---

*"The existence of these fire races, Agnikula or Vahnikula (Vanniyans) in north and south India is a remarkable fact"

§ The Vannies are at the present time a small and obscure agricultural caste, but there is reason to believe that they are the descendants of ancestors, who in former times held a good position amongst the tribes of southern India."

అగ్నియం దుద్భవించిన తదితరులు.

అగ్నిగుండమునం దుద్భవించుట సంభవమాయని యిప్పటి చరిత్రకారులకు సందేహము గలుగవచ్చునుగాని మన శాస్త్ర విశ్వాసము గలవారికి మనపురాణముల నుండి యిట్టివి పెక్కులు సూపవచ్చును. పంచమవేద మనఁ బరగిన భారతమునందు ద్రౌపదీదృష్టద్యుమ్నుల జనన ప్రకార మిట్లు గలదు—

తొల్లి ద్రోణుండును ద్రుపదుండును బాల్యదశయందు సహపాఠకులై వేదాధ్యయనంబును ధనుర్విద్యయు సమగ్రంబు గఁ జదివిన పిమ్మటఁ గొంతకాలమునకు ద్రుపదుండు పాంచాల దేశమునకుఁ బ్రభు వయ్యెను. అంత ద్రోణుండు దన బాల్యసఖుండైన ద్రుపదు దర్శింపఁబోవఁగా నా ద్రుపదుండు రాజ్యగర్వముచే ద్రోణు నవమానితుఁ జేయఁగ ద్రోణుం డం దుండి మఱలి కురుపాండవులఁ జేరి వారికి ధనుర్విద్యా ప్రావీణ్యంబును గఱపి వారిని శస్త్రాస్త్రకోవిదులఁ జేసెను. అంతఁ గౌరవ పాండవులు దమ యాచార్యులవారికి గురుదక్షిణ నొసఁగ యోజింపుచుండఁగ ద్రోణుండు దనకు ద్రుపదుచేఁ గల్గిన యవమానంబును స్మరణకుఁ దెచ్చికొని తన శిష్యులతో ద్రుపదుని పట్టితెచ్చి యిచ్చుటయె తనకు గురుదక్షిణ గాఁగల దని నుడువఁ దక్షణము కౌరవులు వోయి ద్రుపదుచేఁ బరాజితు

లై వచ్చిరి. కాని యర్జునుఁడు మాత్ర మట్లుగాక ద్రుపదుని బట్టి తెచ్చి ద్రోణున కర్పింపఁగా ద్రోణుఁ డాతని నుల్లసోక్తు లాడి విడిచిపుచ్చె. అంత ద్రుపదుఁ డిట్టి యవమానంబు భరింపఁ జాలక తన్నవజ్ఞసేసిన ద్రోణుఁ గడతేర్పఁగల యొక పుత్త్రుని, దన్ను సైతము నిర్జింపఁగలిగిన యర్జును బలపరాక్రమాదులకు సంతసించి వాని జామాతగఁ జేసికొన నొక పుత్త్రికను గాంచ వలెనని కృతనిశ్చయుండయి యాజుండను మహర్షిం గాంచి—

కం. మునినాథ! నాకు సత్సుత
జననంబగునట్టి క్రతువు ♦ సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదున్
గొను మిచ్చెద నీకు లక్ష ♦ గోధేనువులన్॥

కం. భారతవంశాచార్యుఁడు
భారద్వాజుండు నాక ♦ పాయముసేసెన్
ఘోరాజి నతని నోర్చు న
పారపరాక్రము సుపుత్త్రుఁ ♦ బడయఁగ వలతున్॥

(భారతము—ఆది. 7-13, 14)

అని ప్రార్థించెను. అందుల కా ఋషి సమ్మతించి ద్రుపదునిచేఁ బుత్త్రకామేష్టి సేయింప నందు మంత్రాహుతులచేఁ దృప్తుం డయిన యగ్నిదేవు వలన—

కం. జ్వాలాభీలాంగుఁడు కర
వాల బృహచ్చాపధరుఁడు ♦ వరవర్మకిరీ

టాలంకారుఁడు నహ్నాయ
పోలె రథారూఢుఁడొక్క ♦ పుత్త్రుఁడు పుట్టెన్।

(భారతము—ఆది. 7-17)

తరలము

కులపవిత్రసితేతరోత్పల ♦ కోమలామలవర్ణ యు
త్పలసుగంధి లసన్మహోత్పల ♦ పత్త్రనేత్ర మదాలికుం
తలవిభాసిని దివ్యతేజముఁ ♦ దాల్చి యొక్క కుమారి ద
జ్జ్వలనకుండమునందుఁ బుట్టెఁ బ్ర ♦ సన్నమూర్తిముదంబుతో॥

(భారతము—ఆది. 7-19)

ఇట్లు ద్రుపదుఁ డొనరించిన యజ్ఞకుండమునుండి ధృష్టద్యుమ్నుండును, ద్రౌపదియు జన్మించి రని యుండెఁగదా! మఱియు స్వారోచిషుఁడను రెండవమనువగ్నికుమారుఁడనియు నతనికి సుద్యుమ్నుఁడు, సుషేణుఁడు, రోచిష్మంతుఁడు మొదలు గాఁగల తనయులు గలరనియుఁ జెప్పఁబడెను. ఈ విషయము భాగవతముయొక్క యష్టమస్కంధమునఁ బ్రథమాధ్యాయములో నిరువదియవ శ్లోకమున నిట్లు గలదు—

"శ్లో॥ స్వారోచిషో ద్వితీయస్తు మనురగ్నేస్సుతోఽభవత్
ద్యుమత్సుషేణరోచిష్మత్ప్రముఖాస్తస్య చాత్మజాః॥"

ఈ విషయమే ద్రవిడభాగవతముయొక్క యష్టమస్కంధమునఁ గూడఁ గలదు. అందు—

"ఇయం బిరండాంజీర్ మనువినై యురైక్కప్పిలంగు మక్కనిమునవిూంద్ర । నయందరు శువారోశిడసవనులగం నవై యఱక్కాక్కునాళ్." (అగ్నికులదీపిక— పుట 17)

అనఁగా నీ రెండవమనువే స్వారోచిషమనువు. బహు కాలముక్రిందఁ దేజోవంతుఁడైన యగ్నికి పుట్టి రాజ్యభారమును వహించియుండెను. ఇట్టి నిదర్శనముల ద్రవిడగ్రంథముల నుండి పెక్కులు చూపవచ్చును. మఱియు నితర పురాణముల నుండియు భావనాఋషి యున్నగువా రగ్నినుండి పుట్టినట్లు గాథలు గలవు.

ఈ విధముననే జంబూమహర్షి యొనరించిన యజ్ఞకుండమునుండి స్వాయంభవమనువు జన్మించి యగ్నికులు లనఁబడువారికి మూలపురుషుఁడై విరాజిల్లెను. ఈకారణముచే వీని సంతతివా రగ్నికులులనియు, జంబుకుల గోత్రజులనియు వ్యవహరింపఁబడుచుండిరి. వీరిలో గొందఱు సూర్యోపాసకులయి రవికుల గోత్రులనియు వ్యవహరింపఁబడుచుండిరి. జంబుకుల గోత్రజులు తమిళదేశమునందును, రవికుల గోత్రజులాంధ్ర దేశమందును విశేషించి గలరు. వీరుగాక సాలంకాయన గోత్రులనియు, బృహత్పలాయన గోత్రులనియు వ్యవహరింపఁబడువారు మఱికొందఱును గలరు.

—* భారద్వాజగోత్రు లన నేమి? *—

దక్షిణదేశమునఁ బరిపాలన మొనరించిన వారిలోఁ బాండ్యులు, చోళులు, కేరళులు, చాళుక్యులు, గాంగులు, కాకతీయులు మున్నగువారు సూర్యవంశక్షత్రియుల మనియుఁ జంద్రవంశ క్షత్రియుల మనియుఁ బల్లవు లగ్నికుల క్షత్రియుల మనియుఁ జెప్పికొనిరి. వారిలో చోళులు సూర్యవంశజులు. పాండ్యులు చంద్రవంశజులు. కేరళులు సూర్యవంశజులు. చాళుక్యులు, రాష్ట్రకూటులు చంద్రవంశజులు. వీరి పూర్వికులు గూడ మన పురాణములందుఁ జేర్పఁబడిన మహారాజులైయుండిరి. చోళులకు మనువు, ఇక్ష్వాకు, మాంధాతముచికుందుఁడు, శిబి పూర్వికులైయుండిరి. పాండ్యులకు బురూరవచక్రవర్తి మూలపురుషుఁడుగఁ జెప్పఁబడెను. చేర రాజులకు సగరుఁడు, భగీరథుఁడు, రఘువు, దశరథుఁడు, రాముఁడు మూలపురుషులైరి. చంద్రవంశరాజులనే చాళుక్యులును జేర్పనిరి. రాష్ట్రకూటులు యదువంశజులై సాత్యకి సంతతి వారమనిరి. చంద్రవంశజులైన పురూరవుఁడు, ఆయువు, నహుషుఁడు యయాతి, దుర్వసుఁడు దమపూర్వులుగఁ గళింగ గాంగులు చెప్పికొనిరి.

పాండ్య చోళకేరళాదులు పల్లవులవలెనే బ్రహ్మావర్తమునుండి దక్షిణాపథమునఁ బ్రవేశించి పాలించుచుండిన వారై

నను వీరిని క్షత్రియవంశజులనుగఁ జేర్కొని పల్లవులను మాత్రము బ్రహ్మవంశజులనుగను, బ్రాహ్మణ గోత్రధారులు గను జెప్పుటకుఁగల కారణములఁ జరిత్రకారు లిట్లుచెప్పుచుం డిరి. "పల్లవులకును పాండ్యులకును గర్భ శత్రుత్వముగలదు. పాండ్యులు దాము పాండవసంతతి వారమని చెప్పికొన మొద లు పెట్టిన నాఁటనుండియుఁ బాండవులను బంధుమిత్రపరివార ముగ నిర్మూలము చేసినవాఁ డశ్వత్థామయగుటచేతను, భారత మునం దశ్వత్థామ ద్రోణపుత్రుఁడుగను భారద్వాజుని మను మఁడుగను జెప్పఁబడియుండుటచేతను, అశ్వత్థామ పాండవ బలమును నిర్మూలముచేసినట్లుగఁ బాండవుల సంతతివారయిన పాండ్యుల బలమును దాము (పల్లవులు) నిర్మూలము చేయఁ గలమని సూచించుటకో యనునట్లశ్వత్థామకుఁ బల్లవుఁడు జనించెననియు నాపల్లవుని వంశజులే తామనియు నందుచే దమది పల్లవవంశమనియుఁ జెప్పికొనుచుండిరి. కాని నిజముఁగ నశ్వత్థామకు జనించిన పల్లవుని వంశజులే యైనయెడల నయు ధార్థములును, వ్యత్యస్తములును నగు విషయములను వంశ చారిత్రములందుఁ జెప్పికొనకయె యుందురు. అశ్వత్థామ బ్రహ్మచారియని మహాభారతమునుబట్టి మన మెఱుంగుదుము. అశ్వత్థామకు భార్యలేదు. కనుక మదనికయను నొక యప్స రసను ముడివెట్టిరి. పల్లవులు బ్రాహ్మణుల నాదరించి పోషిం చిరి. పాండ్యులు మొదట జైనమతావలంబకులుగ నుండిరి.

తరువాత శైవులయిరి. వీరు బ్రాహ్మణులకుఁ బ్రతిపక్షులుగ నుండిరి. కనుక బ్రాహ్మణులు దఱచుగఁ బల్లవుల పక్షమున నుండుచు వచ్చిరి. పల్లవుల శాసనములను వ్రాసినవారును బ్రాహ్మణులే గనుకఁ దమపక్షమును బూని తమ్ము నాదరిం చుట కొఱకు వారిని బ్రహ్మకులమని, భారద్వాజగోత్రు లని యశ్వత్థామసంతతివా రని వారల కుల్లాసము గలుగునట్లుగఁ బొగడి యిట్టివెన్నియొ కల్పించి వారలను వశపఱచుకొనిరి. బ్రాహ్మణులు దమకార్యములను సాధించుకొని లాభమును బొందియుండురు. అశ్వత్థామ యాగ్రహమును జూపి విజృం భించినతోడనే భీమార్జునకృష్ణులు భయఁపడి పిఱికిపందలై యాయుధములను విడిచిపెట్టి చేతులను జోడించుకొని నిలువం బడిరని కాసకుడి తామ్రశాసనమునం దశ్వత్థామ పరాక్ర మము వర్ణింపఁబడినది. ఇట్టివర్ణనలు పల్లవులను సంతోషపెట్టు టకుఁగాక మఱియెందులకు?"

—(ఆంధ్రులచరిత్ర—పుట 203)

ఈపై వ్రాఁతలనుబట్టి చూడఁగఁ గుక్షింభరు లైన బ్రాహ్మణులు ముఖప్రీతికరంబులైన స్తోత్రపాఠంబుల నలిపి భారద్వాజగోత్రు లనియు, నశ్వత్థామసంతతివా రనియుఁ బొగడి యావ్రాఁతలనె శాసనములపైఁగూడ నెక్కించి పెక్కు మాన్యములను బహుమతిగఁ బడసియుందురు. కాని బ్రాహ్మణ విశ్వాసముగల యావాస్తవమైన పల్లవులు మాత్ర

మాత్రాంతలయందు భూషణమే కలదని సంతసించిరిగాని యందలి రహస్యదూషణమును గాని పరస్పర విరుద్ధవాక్యము లనుగాని పరిశీలింపరైరి. ఎట్లన శాసకుడి తామ్రశాసనము నందు నశ్వత్థామకు మేనకయను నప్సరసయందుఁ బల్లవుఁడు జనించెనని చెప్పఁబడియుండెను. అమరావతీ శిలా స్తంభముపై సింహవర్మచే వ్రాయింపఁబడిన మఱియొక శాసనమునందు నశ్వత్థామకు మదనికయను నప్సరసయందుఁ బల్లవుఁడు జనించెనని కలదు. ఇంకను నిట్టివ్యత్యస్తము లెన్నియొ గలవు.

“కాంచీపురములోని (కంచి) కైలాసనాథుని దేవాలయములోఁగల యొక శాసనమున బ్రహ్మకు నంగిరసుఁడు, వానికి బృహస్పతి, వానికి సంయువు వానికి భారద్వాజుఁడు, వానికి ద్రోణుఁడు, వానికి నశ్వత్థామ వానికిఁ బల్లవుఁడు జనించెనని చెప్పఁబడియుండఁగఁ, కురము శాసనమున సంయువును నెగరఁగొట్టి బృహస్పతికి మనుమఁడుగఁ జెప్పఁబడిన భారద్వాజుని పుత్రునిగఁ జేసి వర్ణించియుండెను. అమరావతీశాసనములో బృహస్పతిని నెగరఁగొట్టి కురముశాసనమున నంగిరసునకు మనుమడుగఁ జెప్పఁబడిన భారద్వాజుని నంగిరసునకుఁ దండ్రిగఁ జేసి మధ్య సుధామానుఁ డను వానిఁ గల్పించి ద్రోణునకుఁ దండ్రిగఁ జేసెను. ఇంకను నిట్టి వైచిత్ర్యము లీశాసనములోని వంశములందుఁ గన్పట్టుచున్నవి.” ఇందులకుఁ గారణమేమి? తదితరులకు వలె క్షత్రియ మూలపురుషు

లనుగాక బ్రాహ్మణ గోత్రజులుగఁ జేయఁ దలకొన్న వారి యసభ్యలిఖితములే హేతుర్భూతములుగదా !

ఈపైనఁ జేర్కొన్న శాసనము లందలివంశవృక్షము లిట్లు గలవు:—

(1) కంచి శాసనము:— బ్రహ్మ

|

అంగిరసుఁడు

|

బృహస్పతి

|

సంయువు

|

భారద్వాజుఁడు

|

ద్రోణుఁడు

|

అశ్వత్థామ

|

పల్లవుఁడు

(2) కురముశాసనము:— బ్రహ్మ
|
అంగిరసుఁడు
|
బృహస్పతి
|
భారద్వాజుఁడు
|
ద్రోణుఁడు
|
అశ్వత్థామ
|
పల్లవుఁడు

(3) అమరావతీశాసనము:— బ్రహ్మ
|
భారద్వాజుఁడు
|
అంగిరసుఁడు
|
సుధామానుఁడు
|
ద్రోణుఁడు
|
అశ్వత్థామ
|
పల్లవుఁడు

ఇట్టి వ్యత్యస్తము లనేకములు గలవు. కావునఁ బల్లవులిపు డున్నట్లు జంబుకులగోత్రజులును రవికుల గోత్రజులును నగుదురు గాని భారద్వాజగోత్రజులుమాత్రము కారనియు నట్టి వ్రాఁతలు ముఖప్రీతిజనితలిఖితము లనియు స్పష్టము.

—* బిరుదములు *—

ఈ పల్లీ లోకవృందము కొంత సైన్యమునకును గొంత భూభాగమునకును నాయకులుగను ప్రభువులుగను నుండినట్లు వీరినామముల తుద నేఁటిదనుకఁ జేర్పఁబడు గౌరవవాచకమైన 'నాయకర్' శబ్దమె వీరి నాయకత్వమున కొక నిదర్శనముగ నున్నది. వీరి వంశీకు లోకవృందు గొప్పసైన్యమునకు నాయకులుగను గొంత దేశమునకుఁ బాలకులుగను నుండుటచేత నే యిట్టి నాయకశబ్దధారులైరి.

వీరు "పడైయాచి, కండర్, రాయర్, వాళండైయార్, భూపతి, ఉదయార్, చోళనార్, అంజాదశింగం, మఘవరాయార్, శంభురాయర్" అను బిరుదములం గూడ ధరించి యుండిరి. 'పడయాచి' యను జాతినామమును విచారింపఁగ నాతెగవారు యుద్ధభటులుగాఁ గుదిరియుండినట్లు తెలియుచుండెననియు, 'పడై' యనఁగా సేనాసముదయమునకు 'ఆచి'

యనఁ బరిపాలకుఁ డను నర్థ ముండెననియుఁ జెప్పఁబడుచుండెను. అటులనె 'కాణయాక్షి' యనఁగాఁ గప్పు మొనఁగని భూపతి యని యర్థ మిచ్చుచుండినట్లు నెల్సన్‌దొరగారు దమ మధురజిల్లా మాన్యూలు (Madura Manual) రెండవ భాగము 57 వ పుటయందు వ్రాసిరి. 'కండరు' పదమునకుఁ బ్రభువు, అధికారి, శూరుఁడు, సూర్యవంశపురాజు నను నర్థములుండెననిడాక్టరు విన్‌స్లోదొరగారు ప్రకటించిన యరవ-ఇంగ్లీషు నిఘంటువునందు 235 వ పుటలోఁ (1862 సం॥ కూర్పు) గలదు. మిగిలినశబ్దము లకు నిట్టి యర్థములే గలవు. ఇవి వన్ని ప్రభువుల బిరుదునామము లై వారి రాచరికమును స్థిరపఱచుచున్నవి.

పల్లి శబ్దముగూడ రాజశబ్దమునకుఁ బర్యాయశబ్దముగ వ్యవహరింపఁబడుచుండినట్లు నిదర్శనములు గలవు. ప్రస్తుతమున బల్లీలని వ్యవహరింపఁబడుచున్న వారే వన్నీయులనియు, వన్ని శబ్దము సంస్కృతమునఁ గల వహ్నిశబ్దమునకుఁ దద్భవ మనియు డాక్టరు ఆపర్టు(Dr. Oppert) దొరగారు దమ హిందూదేశపు పురాతననివాసుల చరిత్రయం దిట్లు చెప్పుచున్నారు.

* "ఈకాలములోఁ బల్లీలు పల్లెలయందు వ్యవసాయదారులుగను, బట్టణములందు నాగరికులుగను నివసించుచు మొత్తముమీఁద మిగుల మర్యాదగల జాతివారుగ నుండిరి. వారు వన్నియకులమువారు. 'వన్నియన్' అనుశబ్దము వహ్నియను సంస్కృతశబ్దభవము. రాజు లాగ్నేయచక్రధారులు గనుక వహ్నిదేవునకును రాజకీయోద్యోగమునకును సంబంధము గలదు."

*The Pallies at this moment on the whole a highly respectable class, living partly as agriculturists in the country and partly as citizens in towns. They belong to the caste of the Vanniyars. The word Vanniyan is generally derived from the Sanscrit Vahni (fire). Agni the God of fire is connected with the regal office, as kings hold in their hands the fire-wheel of Agneya—Chakra.

ఇట్లు రాచరికపు గుర్తుగనుండిన వన్నిశబ్ద మొక బిరుదనామముగఁ బరిణమించి యేతన్నామధారు లగ్నికులులనియు, వహ్నికులులనియు, వన్నీయులనియు వ్యవహరింపఁబడుచుండెను. పల్లవశబ్దసాదృశ్యముచేత నే గాక తమ రాచరికమును గోలుపోయి పల్లెలందు నివసించుచుండుటచేతను బల్లీ లనియు వ్యవహరింపఁబడుచుండిరి. కావున రాజశబ్దమునకు మాఱు పల్లి శబ్దమునుగూడ నుపయోగింపఁ బడుచుండెను. ఎట్లన డాక్టరు ఆపర్టుదొరగారు దమ గ్రంథములో 128 వ పుటయం దిట్లు వ్రాసిరి:—

* "మలయాళమున రాజచిహ్నములతోఁ సంబంధించిన

* Everything connected with royalty has the term Palli prefixed to it in Malayalam as Pallikovil—a royal palace, Pallimetta—a royal bed, Palliaval—a royal-sword, Pallivetta—a royal chase &c. &c. &c.

ప్రతిమాటకు 'పల్లి' యను శబ్దముపసర్గగఁ జేర్పఁబడియున్నది. ఇందులకు దృష్టాంతరముగ రాజభవనములకు 'పల్లికోవిలగము' అనియు, రాజశయ్యకు 'పల్లిమెద్దై' యనియు, రాజఖడ్గమునకు 'పల్లివాల్' అనియు, రాజాఖేటము (రాజుల వేఁట) నకు 'పల్లివేట్టై' యనియు వ్యవహరింపఁబడుచుండెను."

ఇట్లు రాజోచిత బిరుదనామము లెన్నియో గలిగి యుండి యీపల్లవు లొకప్పుడు మహోన్నతరాజ్యరమాభిరాములై విరాజిల్లియుండినట్లు స్పష్టమగుచున్నది.

—* సంబంధబాంధవ్యములు *—

చాళుక్యులకును బల్లవులకును సంబంధబాంధవ్యములు గలవు. బ్రహ్మదేవుని చులుకము (పుడిసిలి)నుండి యొక మహావీరుఁడు జన్మింపఁగా నీతనివంశమునకుఁ జాళుక్యనామము గలిగ నని చెప్పఁబడియుండెను. అట్లు జన్మించుటకుఁ గారణ మేమనఁగా, నొకకాలమున నింద్రుఁడు బ్రహ్మకడకరుదెంచి భూలోకమున నెవ్వరును యజ్ఞములఁ జేయక దేవతలకు హవిర్భాగంబు లొసంగకుండిరనియు నందుచేఁ బాపము విస్తరిల్లుచున్నదనియు విన్నవించుకొనఁగ బ్రహ్మదేవుఁడు ప్రసన్నుఁడై యర్ఘ్యమిడుకొఱకు నుదకమునకై పట్టియుండిన తన చుళుకమువంక

జూచెననియు నందుండి యొకవీరుఁ డుద్భవమయి చాళుక్యులకు మూలపురుషుఁ డయ్యెననియు బిల్హణకవికృత విక్రమాంకదేవచరిత్రమున వర్ణింపఁబడియుండెను. ఈ చాళుక్యవంశము లోనివాఁ డగు విజయాదిత్యుఁ డయోధ్యానగరమునుండి దక్షిణదేశమునకు దండయాత్ర వెడలెను. ఆకాలమున నవక్రపరాక్రమముతో దక్షిణాపథమునఁ బాలించుచుండిన త్రిలోచనపల్లవమహారాజు కాంచీపట్టణమును రాజధానిగఁ జేసికొని మహావైభవముతో రాజ్యపాలన మొనర్చుచుఁ దన రాజధాని యగు కాంచీపురమును సువర్ణముతోఁ బ్రకాశింపఁ జేయుచుండెను. వీని శౌర్యసాహసము లనుపమానములగుటచే దనమీఁదకు దండెత్తివచ్చిన చాళుక్యరాజగు విజయాదిత్యునితో ఘోరసంగ్రామము గావించెను. ఈ యుద్ధములో విజయలక్ష్మి విజయాదిత్యుని వరించినను విజయాదిత్యుఁడు రణనిహతుఁ డయ్యెను.

అంత గర్భవతిగనుండిన వీనిభార్య ప్రస్తుతకడపమండలములోఁ గల పెద్దముడియ మను నామాంతరము గల ముదివేమను నగ్రహారమున విష్ణుభట్టసోమయాజి యను బ్రాహ్మణునింటకుఁ గొందఱనుచరులతోను, బురోహితునితోను దప్పించుకొనిపోయి యందా సోమయాజివలనఁ గన్నబిడ్డవలెఁ బెంపఁబడుచుఁ గాలముగడపుచుండెను. అంతఁ గొంతకాలమున కా సాధ్వి ప్రసవించి యొక మగశిశువును గాంచెను. వాని కా సోమయాజి క్షత్రియోచితము లైన జాతకర్మాదిసంస్కారములఁ

గావించి వానికి విష్ణువర్ధనుఁ డను నామకరణము గావించెను. ఆబాలుఁడునుదినదినాభివృద్ధిగాంచుచుసకలశాస్త్రములందును, శస్త్రాస్త్రప్రయోగములందును మిక్కిలిసమర్థుఁడై శౌర్యధైర్య స్థైర్యాదిగుణసముదాయముచే మిక్కిలి ప్రసిద్ధుఁడగుచు నొక నాఁడు దనతల్లివలనఁ దన యుదంతంబు దెలిసికొని శౌర్యాతిరేకముచే విజృంభించి చాళుక్యపర్వతమునకుఁ బోయి యందు గౌరినిగుఱించి యఖండతపం బాచరించెను. అంత భక్తపరాధీన యగు గౌరి స్వప్నమున సాక్షాత్కరించి 'సైన్యమును గూర్చికొనిపొమ్ము. నీకు విజయము లభింపఁగల' దని హెచ్చరించె నఁట. అంత విష్ణువర్ధనుఁ డుత్సాహవంతుఁడై సేనల సమకూర్చి తనతండ్రి గోలుపోయినరాజ్యమును మఱల సంపాదించుకొని కదంబులను, గాంగులను, రాష్ట్రకూటులను జయించి నర్మద మొదలు సేతువువఱకుఁగల యేడుకోట్ల యేబదిలక్షల గ్రామములు గలదేశము నంతయుఁ బరిపాలించె నఁట.

ఇట్లే విష్ణువర్ధనుని యపారవిజయములచేతనే యాతనికి విజయసింహుఁ డను బిరుదనామము గలిగెను. ఈ విష్ణువర్ధన జయసింహమహారాజు కాంచీపురాధీశ్వరుఁ డైన యొక పల్లవ రాజకుమార్తెను బరిణయమై యామెవలన నొక కుమారుని గాంచెను. ఆకుమారునకుఁ దనతండ్రిపేరయిన విజయాదిత్యుఁ డను నామకరణము గావించెను. ఈ విజయాదిత్యుఁడు రణ రాగుఁడను బిరుదమును ధరించి విశేషకీర్తి గాంచెను.

ఇట్లు బలశౌర్య సంపన్నులయిన చాళుక్యులకును బల్లవులకును సంబంధబాంధవ్యములు గలవని తెలియుచున్నది. మఱియును బప్పాదేవుఁ డను బల్లవరాజు శివస్కందశాతకర్ణి యను నాంధ్రరాజుయొక్క పుత్రికను వివాహమయ్యెననియు నామిథునమునకు జనించిన శిశువున కాంధ్రాచారానుసరణముగఁ దాతయగు శివస్కందనామ ముంపఁబడెననియు, నీ శివస్కందుఁడే పల్లవరాజ్యస్థాపకుఁ డైనట్లును జరిత్రములు సెప్పుచున్నవి. ఇందుచే సీపల్లవులకు నాంధ్రదేశ రాజ్యాధిపత్యము దండయాత్రలచే రాలేదనియు సంబంధబాంధవ్యములచే లభ్యమయ్యెననియుఁ జెప్పుదురు.

ఈవిధముగ నుత్తరహిందూస్థానము నుండి వచ్చిన పహ్లావులాంధ్రులతోడను, జాళుక్యులతోడను, దదితరభూపాలురతోడను సంబంధబాంధవ్యము లందుచుఁ గ్రమక్రమముగ రాజ్యపాలకులై తుదకపారరాజ్యవైభవోపేతులై ద్రవిడాంధ్ర దేశముల కంతకును గొన్నిశతాబ్దములవఱకు నవిచ్ఛిన్నముగఁ బరిపాలకులుగ నుండినట్లు ముందుఁ జదువఁగలరు.

—* పల్లవులలోని భేదములు *—

గాంగపల్లవులు :— ఇప్పటి మైసూరు రాజ్యములోఁ గల తలకాడును రాజధానిగఁ జేసికొని కొంతదేశము నొకతెగ

వారు పాలించుచుండిరి. ఈ దేశమునకు గంగవాడిదేశ మని పేరు. ఈ పాలకులు గాంగులనఁ బడిరి. పూర్వము బ్రహ్మ యొక్క నాలవతరమువానికి గంగాదేవియనుగ్రహమున నొక తనయుఁడు గలిగె ననియు నప్పటినుండి వాని వంశీకులు గాంగులనఁబడు చుండిరనియు వారి పురాణములందుఁ గండు. ఈ గాంగులు కర్ణాటరాజ్యమును బాలించు చుండినప్పుడు కాంచీపురమును రాజధానిగఁ జేసికొని ద్రవిడదేశములోఁ గొంత భాగమును బల్లవులు పాలించుచుండిరి. ఈపల్లవులలో నొక శాఖ సమీపరాజులగు గాంగులతో సంబంధములఁ గలిగించుకొనుచు 'తొండైనాడు'లో విశేష భాగమునుబరిపాలించుచు గాంగపల్లవులను సాజ్ఞ గలిగియుండిరి. ఈ గాంగపల్లవులు మిగుల విక్రమశాలురై గాంగులను, బాణరాజులను లోఁబఱుచుకొని పరిపాలించుచుండిరి. ఈ బాణులు క్షత్రియవంశజుల మని చెప్పికొనువారితోఁబాటుగాక తాము రాక్షస సంతతి వార మనియు, దానశీలుఁడును దానవాగ్రేసరుఁడు నైన బలి చక్రవర్తియొక్క కుమారుఁడగు బాణాసురుని వంశములోని వారమనియు చెప్పికొందురు. వీరు శైవమతావలంబకులని వేఱె చెప్ప నవసరము లేదుగదా. వీరికిఁ దొలుత మైసూరు రాజ్యములోఁ గల కోలారుమండలములోని 'అవన్యాసగరము'ను, బిమ్మట నుత్తరార్కాడుమండలములోని తిరువళ్ళమును రాజధానులుగ నుండెను.

ఈ బాణుల శాసనములని చెప్పఁబడిన కొన్ని శాసనములు 1903 వ సంవత్సరమున దొరికినవి. వానిలో 226, 228, 229 సంఖ్యలుగలవానిలోఁ బల్లవులును, గాంగపల్లవులును వీరికిఁ బ్రభువు లని చెప్పఁబడెను.

గాంగపల్లవులలో విజయదంతివిక్రమవర్మ మిగులఁ బరాక్రమముగలవాఁడయి పెక్కండ్రను దశమాండలిక సామంతులనుగఁ జేసికొనెను. మఱియు విజయనందివిక్రమవర్మ, విజయనృపతుంగవిక్రమవర్మ, విజయాపరాజితవిక్రమవర్మ యను వారలు మిగుల శూరాగ్రేసరులై విశేష రాజ్య మాక్రమించుకొని పాలించిన ట్లగపడుచున్నది. అపరాజితవిక్రమవర్మ కుంభకోణమునకు సమీపమునఁ గల శ్రీ పెరుంబియమువద్ద వరగుణుఁడను బాండ్యరాజు నోడించెను. వీరి విపులచారిత్రమును ముందు జదువఁ గలరు.

నలంబవాడి పల్లవులు :— ఈపేరుగలవారు కొందఱు దా మీశ్వరాంశజుల మనియుఁ ద్రినయన పల్లవుని వంశములోనివార మనియుఁ జెప్పుకొనుచుందురు. పల్లవరాజ్యభాస్కరాస్తమయకాలమున ముప్పదిరెండువేల జనసంఖ్యగల నలంబవాడిరాజ్య మేర్పడెను. ఈ నలంబవాడిపల్లవరాజ్య మిప్పటి బళ్లారి మండలములోఁ గొంత భాగమును మైసూరునకు నుత్తరభాగమును నీశాన్యభాగమును జేరియుండెను. మహేంద్రాధిరాజ నలంబుఁడు బాణవంశము నిర్మూల మొనరించినట్లు

తెలియఁజేయు శాసన మొకటి సేలము జిల్లాలోని ధర్మపురి యందుఁ గనఁబడెను. వీరిచరిత్రమును గొంత రైసుదొరగారు దమ 'మైసూరుగజటీర్' అను గ్రంథమున వ్రాసియున్నారు. ఈ నలంబులకు బళ్లారిమండలములోని కంపిలియను పట్టణ మొకప్పుడు రాజధానిగ నుండెను. వీరు పదియవ శతాబ్దాంతము వఱకుఁ బాలించినట్లు తెలియుచున్నది.

ద్రావిడపల్లవులు:— గాంగపల్లవులు చోడరాజగు నాదిత్యునిచే జయింపఁబడిన పిమ్మట ద్రావిడ దేశములోని కొందఱు పల్లవులు దాము ద్రావిడపల్లవుల మని చెప్పుకొనుచుఁ జోడరాజులకడ నున్నతోద్యోగములను సంపాదించుకొనిరి. వీరిలోఁ గరుణాకరతొండైమాన్ అను ద్రావిడ పల్లవరాజు చెంగల్పట్టు మండలములోని వందలూరు అను సంస్థానమునకుఁ బ్రభువై యుండెను. ఇట్లె మఱికొందఱు ద్రావిడపల్లవు లందందుఁ గల సంస్థానముల కధిపతులుగ నుండుచు వచ్చిరి.

ఆంధ్ర పల్లవులు:— కాంచీపురమును రాజధానిగఁ జేసికొని కొందఱు పల్లవులు పాలించుచుండ మఱికొంద ఱాంధ్రదేశమున ధాన్యకటకమును (అమరావతి), వేంగిదేశమున వేఁగిపురము (ఏలూరు సమీపమునఁగల పెదవేఁగి, చినవేఁగి యనునవి) రాజధానులుగఁ జేసికొని పాలించిరి. వీరిచరిత్రములను ముందు జదువఁగలరు. ప్రస్తుత మాంధ్రదేశమున ఖిల్లీలని పిలువఁబడుచున్నవారెల్ల రీ యాంధ్ర పల్లవులకు సం

బంధించినవారై యుండుటఁ గావున నగ్నికుల క్షత్రియులు, పల్లవరాజ వంశజులు నను నామములు వీరికి గౌరవవాచకములై యున్నవి.

—* మతము *—

పల్లవరాజ్యస్థాపకుఁ డగు శివస్కందవర్మనామమును బట్టియుఁ గాంచీపురమునఁ గావింపఁడిన కైలాసనాథాది శివాలయ ప్రతిష్ఠాపనలచేతను వీరు ప్రప్రథమమున శివారాధకులైన శైవమతస్థులని తోఁచెడిని. తదుపరి జైన బౌద్ధమతములు మిక్కిలి వ్యాపించుచుండిన కతనఁ గొందఱు దన్మతవిధులకు నలరి జైనమతాచారముల నవలంబించి తన్మతాభిమానము వహించినట్లును గనఁబడుచుండెను. ఎట్లనఁ బల్లవరాజపుత్రి యయిన కుందేవి శ్రీపురమునకు నుత్తరమున నొక జైనదేవాలయమును గట్టించెను.

ఈ జైనమతము క్రీస్తుశకమునకుఁ బూర్వము 490 వ సంవత్సర ప్రాంతమునఁ బ్రారంభించెను. జైనమతస్థాపనాచార్యుఁ డని చెప్పఁబడు మహావీరుఁడు పాటలీపుత్రము (పాట్నా) నకు నిరువదియేడు మైళ్ల దూరమున నున్న వైశాలీనగరమున నతవంశమున జన్మించి తన ముప్పదియవ సంవత్సర ప్రాయమున పారసనాథు లను సన్యాసులతోఁ గలిసి కొన్నినూతన

విధులుగల యొక స్వతంత్రమతమును స్థాపించి పలు దేశములం బెక్కుమతములను బెక్కండ్రు శిష్యులను సంపాదించి పరమపద మందెను.

వీరి మతసిద్ధాంతము లెట్లనగా:—(1) వేదములు దైవదత్తములుగాక పౌరుషేయములే యై యున్నవి. అనఁగా మానవరచితము లని భావము. (2) అర్హంతుఁడను సర్వేశ్వరుఁడు సర్వశక్తియుతుం డయ్యును దటస్థుండై యుండును. (3) మానవుల సుకృతదుష్కృతములే వారిని శిక్షించుటకును రక్షించుటకును గారణములై యుండును (4) సృష్టి నాశనమును జెందఁజాలదు (5) ఈభూమికి దిగువ సప్తలోకములును బైనఁ జతుర్దశలోకములును గలవు. వానిలో దిగువలోకములు నరకలోకము లనియు నెగువలోకములు బ్రహ్మలోకము లనియుఁ జెప్పఁబడును. పైనఁ బను నేడవలోకమున బరమాత్ముఁ డుండు ననియుఁ మానవుల పాపపుణ్యతారతమ్యములఁబట్టి, యాయాలోకముల కేఁగెదరనియుఁ జెప్పబడెను. (6) గురువులను, గడచిపోయిన తీర్థంకరులను బూజింపవలెను (7) అహింసయే పరమధర్మము. ఇట్టి నిబంధనముల నేర్పఱచి జైనమత బోధకులు పెక్కండ్రఁ దమ మతావలంబకులుగఁ జేసికొనిరి. పల్లవ రాజులును గొంతవఱకీ మతమునం దభిమానమును జూపిరి. కాని, కాలక్రమమునఁ దన్మతమును విడిచిపెట్టి కుమారవిష్ణువు,

విష్ణుగోపవర్మ, సింహవిష్ణువు మున్నగు నాయకులచే వీరు వైష్ణవ మతావలంబకు లైనట్లు తోఁచెడిని.

ప్రస్తుతకాలమున ద్రవిడాంధ్ర దేశములందు శైవ వైష్ణవ మతములు రెండును గలవు. 'శేరమాన్ పెరమాన్ నాయనారు' అను పల్లవరాజు శివభక్తాగ్రేసరుఁడును నత్యంత భక్తినిష్ఠాగరిష్ఠుఁడునునై శివసాయుజ్యము నొందఁగ వీని ప్రతిమలను శిలావిగ్రహములుగను లోహవిగ్రహములుగను జేయించి శివాలయములలో బ్రతిష్ఠించి, నేఁటి దనుక నాదలి భక్తులు పూజింపుచుందురు. ఇట్లే 'కులశేఖర పెరుమాళ్ళు' అను వైష్ణవభక్తుఁడు పదునిరువు రాళ్వారులలో నొకఁడగు పల్లవవంశజుఁడు. వీని విగ్రహమును గూడ విష్ణ్వాలయములలోఁ దద్వంశజులు ప్రతిష్ఠించి పూజింపుచుందురు.

ఇఁక రాఁబోవు ద్వితీయప్రకరణమునఁ బల్లవరాజ్య స్థాపనాచార్యుని యొక్కయుఁ దద్వంశజుల యొక్కయు వృత్తాంతమును వివరింపఁబడెడిని.

ద్వితీయ ప్రకరణము

బప్పదేవుఁడు లేక వీరకూర్చ మహారాజు.

పల్లవులు చిరకాలము క్రిందటనె దక్షిణ హిందూస్థానమునఁ బ్రబల రాజ్యముల స్థాపించి నిర్వక్ర పరాక్రమమున రాజ్యమేలఁ దొడఁగిరి. వీరిలోఁ బెక్కండ్రు పెక్కు దానములఁ గావించియు నందందుఁ దామ్రశిలాశాసనముల నెన్నింటినో యేర్పఱచియు నుండుటచేఁ జరిత్రకారులకుఁ దన్నామధేయాదులును, తత్కాలక్రమంబులును దెలిసికొనుట కవకాశము కలిగెను.

పల్లవరాజ్యస్థాపకులలోఁ బ్రప్రథమునిగ బప్ప*దేవుని నామము శాసనములందగఁబడుచున్నది. ఈబప్పదేవుఁ డాంధ్రరాజగు పులమాయియొక్క కుమారుఁడగు శివస్కందుని పుత్రికను బెండ్లాడెను. ఈమిథునమునకు జనించిన శిశువునకు నాంధ్రాచారానుసారముగఁ దాతపేరిడఁబడుటచే నీబాలుఁడు

* అప్పయన, దండ్రియనియు నీశబ్దపర్యాయముగ "బప్ప" వాడఁబడెననియు వీని నిజనామము వీరకూర్చమహారాజనియు శివస్కందవర్మను గుఱించి చదువునపుడు పాఠకులు దెలిసికొనఁగలరు.

శివస్కందుఁడను పేరఁబరగుచుండెను. పులమాయి కుమారుఁడయిన శివస్కందుఁడు క్రీ. శ. 177 మొదలు 184 వఱకుఁ బాలించినట్లుండుటచే నీ బప్పదేవుఁడును క్రీ. శ. 200 సంవత్సరప్రాంతమున నుండినట్లు నిశ్చయించిరి.

ప్రస్తుత గుంటూరుమండలములోని నర్సారావుపేటకుఁ బదిరెండుమైళ్లదూరమున మైదవోలను గ్రామమున లభించినదియు 'విరిపర' గ్రామమునుగుఱించి వ్రాయఁబడినదియు నగు కొన్ని తామ్రశాసనములయందు — శివస్కందవర్మ యువమహారాజుగ నుండి తన తండ్రియొక్క పరిపాలనకాలమునందలి పదియవసంవత్సరమునఁ దమరాజధానియగుఁ గాంచీపట్నమునుండి ధాన్యకటకము (అమరావతి) నందుండిన తమ ప్రతినిధిపేర నాంధ్రరాష్ట్రములోఁ గల విరిపరగ్రామమును దానముచేసినట్లుగ ననుజ్ఞ యివ్వఁబడినట్లందుఁ గలదు. దీనిని బట్టి చూడఁగఁ గాంచీపురము రాజధానిగఁ గల తొండైమండలము నేగాక యంతకుము న్నాంధ్రులకు లోఁబడియున్న కృష్ణాతీరము వఱకుఁ గల దేశమును దమరావతి రాజధానిగఁ గల యాంధ్రపథమంతయుఁ బాలించినట్లు తోఁచుచున్నది. ఈ యమరావతి క్రీస్తుశకము రెండవశతాబ్దమధ్యమున నాంధ్రులచేఁ బరిపాలింపఁబడుచుండినదైన ప్రసిద్ధ శ్వేతశిలాస్తూపమును స్థాపించిన రెండవపులమాయికిఁ దరువాత ననఁగ ద్వితీయశతాబ్దాంతము (క్రీ॥ శ॥ 200) నఁ బల్లవరాజులకు స్వాధీనమయి

నట్లు గన్పట్టుచున్నది. అందువల్లనే మైదవోలుశాసనమునందు యువమహారాజ శివస్కందవర్మ విరిపరవిషయక దానశాసనమును ధాన్యకటకమునందుఁ గల తన ప్రతినిధికి వ్రాయఁగలిగెను.

ఇంతియుకాక శాసనములవిధానమునుబట్టియు వీరి పరిపాలనకాలమును నిర్ధారణచేయవచ్చును. ఎట్లన :—క్షాత్రప రాజులయొక్కయు, గుప్తరాజులయొక్కయుఁ, జాళుక్య రాజులయొక్కయు శాసనము లన్నియు సంస్కృతభాషలో వ్రాయఁబడియుండఁగఁ గ్రీస్తుశకము రెండవశతాబ్దములోఁ బరిపాలించిన యాంధ్రభృత్యవంశజు లగు గౌతమిపుత్ర శాతకర్ణి, పులమాయి, యజ్ఞశ్రీశాతకర్ణి, మాంఢారిపుత్రశకసేనుఁడు మున్నగువారి శాసనములం బోలె నించుకయైనను భేదములేక వీరి (బప్పదేవుఁడు-శివస్కందవర్మ) శాసనము లుండుటంబట్టి వీరు రెండవశతాబ్దమున నుండినట్లు రివరెండు టి. ఫౌల్సుగారు నిర్ధారించిరి.

గుంటూరుమండలములోని తెనాలితాలూకాయందుఁ గల కొండమూడిగ్రామమునందు లభించిన శాసనములతో నీ మైదవోలుశాసనములు పోలియుండుటచేతను, నీకొండమూడి శాసనములు లిపియందును, భాషయందును గౌతమిపుత్రశాతకర్ణుని 'కార్లి' శాసనమును, వాసిష్ఠపుత్ర పులమాయియొక్క 'నాసిక' శాసనములను బోలియుండుటచేతను నీ మైదవోలు,

కొండమూడి, కార్లి, నాసిక శాసనము లన్నియు నొకకాలమునందే వ్రాయఁబడియుండు నని యూహింపఁదగి యున్నది. కావున రెండవశతాబ్దమధ్యమున ననఁగా 150 వ సంవత్సర ప్రాంతమున నమరావతీశిలాస్తూపస్థాపకుఁ డయిన పులమాయికిఁ బిమ్మట ననఁగా 200 సంవత్సర ప్రాంతమున నీ మైదవోలు శాసనము లిఖింపఁబడియుండు ననియు నప్పటికే యీ పల్లవరాజ్యము పాలేరునది మొదలు కృష్ణానదివరకు వ్యాపించి మిక్కిలి శక్తివంతమును, కీర్తివంతమును నై విరాజిల్లె నని నిశ్చయింపఁదగి యున్నది.

—* శివస్కందవర్మ *—

శివస్కందవర్మ యువమహారాజుగ నుండినప్పుడు మైదవోలు శాసనము ప్రకటింపఁబడియుండె నని యింతకుఁబూర్వము చదివియుంటిరిగదా! ఈప్రభువు మహారాజుగ నుండినప్పుడు ప్రకటించిన మఱియొక శాసనము గలదు. అది హిరాహడగల్లి శాసనము. ఈ హిరాహడగల్లి (హార్పనహాల్లి) బళ్లారిమండలములోఁ గలదు. ఈశాసనము కంచి పురపాలకుఁడయిన శివస్కందవర్మయొక్క పరిపాలనకాలములో నెనిమిదవసంవత్సరమున వ్రాయఁబడెను.

ఇందు శివస్కందవర్మ పల్లవవంశతిలకుఁడై మహారాజాధిరాజబిరుదముగలవాఁడనియు, భారద్వాజగోత్రుఁడనియుఁ గలదు. మఱియు నీ మహారాజు అగ్నిష్టోమ వాజపేయాశ్వమేధాది మహాక్రతువులఁ గావించినట్లు లిఖింపఁబడి యుండెను. కావున నాకాలమున నిట్టి క్షత్రియోచితక్రతువులఁ గావించిన నీ పల్లవులు క్షత్రియులుగనె పరిగణింపఁబడు చుండిరి.

—* వీని శాసనములు *—

మఱియు నీ శాసనమునందు వీని తండ్రియైన బప్ప మహారాజుచే దానము చేయఁబడిన చిల్లరేకకొడుంక యను గ్రామములోని యొక తోఁటను దిరిగి పేర్కొనుచు మఱియొక నూర్పుడుకళ్లమును గొంత నివేశనస్థలమును నితఁడు దానముచేసినట్లిందు వ్రాయఁబడి యుండెను. ఈ తోఁటవల్ల వచ్చు నాదాయమును ముప్పదినాలుగు భాగములుగఁ జేసి యొకటి మొదలు నాలుగు భాగములవఱకు నిరువదినాలుగు బ్రాహ్మణకుటుంబములకు దానము చేయఁబడినట్లు వ్రాయఁబడియుండెను. మఱియు నీ బప్ప మహారాజు కోటి (బంగారు నాణెములను) సువర్ణములను, దుక్కిటెడ్లతోఁడి లక్షయరకలను దానము చేసినట్లిందుఁ గలదు. ఈ దానము తన వంశాభివృద్ధికై కావింపఁబడినట్లు పేర్కొనఁబడెను.

ఇట్టి మహాదానము లొనరించిన యీ బప్ప మహా

రాజును వీని పుత్రుఁడు శివస్కందవర్మయు మహా రాజాధిరాజయి వాసి కెక్కి యుండెననుట స్పష్టము. వీనిచేఁ బ్రతిష్ఠింపఁబడిన శాసనములు మైదవోలు, కొండముది (తెనాలి తాలూకాలోనిది) అమరావతి ప్రాంతములందు దొరకుట చేత నీ శివస్కందవర్మ కాంచీపురము మొదలు గుంటూరు మండలము వఱకును రాజ్యవిస్తారము గలిగి యుండెనని తెలియుచున్నది. ఈయన పరిపాలన కాలమున మంత్రులను, నాలోచన సభ్యులను జేర్చుకొని సామంతరాజులతోను వీరశిఖామణులతోను గొలువుదీరి తన రాజ్యమును విషయములు (Provinces) గను, నాడులు (Districts) గను విభజించి వేర్వేఱు పరిపాలకుల నియమించి తాను రాజాధిరాజయి పరిపాలించు చుండెడివాఁడు. వీని పాలనము మంచి కట్టుదిట్టములను, న్యాయశాసనములను గలిగి నిరంకుశముగ నుండెడిది. మఱియు నితఁడనేకాగ్రహారములను, మాన్యములను దానము చేసినట్లు వీని శాసనములు వేనోళ్లఁ జాటుచున్నవి.

ఇతఁడు గావించిన యాగముల చేతను, వీని వంశజులు 'వర్మాంతనామాపి నరేంద్రచిహ్నం' అనునట్లు రాజచిహ్నమయిన 'వర్మ' శబ్దమును గలిగియుండుట చేతను వీరి క్షత్రియత్వము స్థిరపడుచున్నది. ఆకాలమున వీని రాజధానీనగర మగు కాంచీపురము వేదాధ్యయనసంపన్ను లయిన బ్రాహ్మ

ణోత్తముల చేతను, సంస్కృతభాషాపరిజ్ఞాత లగు బండితోత్త
ముల చేతను విరాజిల్లుచుండెడిది. వీనితో నాంధ్ర దక్షిణా
పథములందుఁ బల్లవుల నూతనశక మారంభ మయ్యెను.

—* కాలనిర్ణయము *—

వీని కాలనిర్ణయమును గుఱించి యిదివఱలోఁ గొంత
ముచ్చటింపఁ బడియె యున్నది. వీనిచేఁ బ్రకటింపఁబడిన మైద
వోలు, హిరాహడగల్లి శాసనము లాంధ్రభృత్యశాసనములం
బోలియుండుటచే నీతఁడును నాకాలము వాఁడని తెలిసి
కొంటిమి. మఱియు సముద్రగుప్త మహాచక్రవర్తి యుత్తర
హిందూస్థానమునుండి దాడివెడలి దక్షిణమునఁ బెక్కండ్రు
రాజుల నోడించెను. తత్కాలమున దక్షిణ కోసల
మున మహేంద్రుని, మహాకాంతారమున వ్యాఘ్రరాజును
జయించి కళింగదేశమునకు వచ్చెను. అందాక పర్వతము
మీఁద నున్న కొత్తూరు దుర్గమును బాలించు దమనుని, దేవ
రాష్ట్రమును బాలించు కుబేరుని, అవముక్తాధీశ్వరుం డయిన
నలరాజును, పిష్టపురము (పిఠాపురము) ను బాలించు
మహేంద్రవర్మను, వేంగిని బాలించు హస్తివర్మను, పాలక్క
డను బాలించు నుగ్రసేనుని, కుస్థలపురిని బాలించు ధనుం
జయుని, కాంచీపురాధీశ్వరుం డయిన విష్ణుగోపుని జయించిన
సముద్రగుప్తునిచే నలహాబాదు నందాక శిలాస్తంభముపైఁ

జెక్కింపఁబడిన శాసనమును బట్టి తెలియుచున్నది. ఈ శాస
నము క్రీ॥ శ॥ 340 వ సంవత్సరము నందలిది. కావున క్రీ॥ శ॥
349 వ సంవత్సరమున నున్న యీ విష్ణుగోపునకును శివ
స్కందవర్మకును మధ్య నేఁడుగురు బరిపాలించి నట్లుండుటచే
మొత్తముమీఁద నీ యేడుగురు బదునేను సంవత్సరముల
కాలము చొప్పున రమారమి యొక శతాబ్దము పాలించి
యుందు రని యూహించినచో విష్ణుగోపునకు నొక శతాబ్దము
వెనుక నవఁగా 240 వ సంవత్సర ప్రాంతమున శివస్కందవర్మ
పాలించుచుండిన కాలమని తెలియుచున్నది. మఱియు నమరా
వతి యందాంధ్రరాజుల పరిపాలన కాల మంత్యదశకు వచ్చి
నది క్రీ॥ శ॥ 236 వ సంవత్సర ప్రాంతమే యగుటచేత
నాంధ్రరాజుల యనంతరమున శివస్కందవర్మ మహారాజులు
విరిపరగ్రామమును దానముచేసినట్లు మైదవోలుశాసనమును
బ్రకటింపఁగలిగెను. కావునఁ బైకారణములఁబట్టి శివస్కంద
వర్మ క్రీ॥ శ॥ 240 వ సంవత్సర ప్రాంతమం దుండినట్లు తేలు
చున్నది.

గుంటూరు మండలమునందు దొరికిన మఱియొక శాస
నములో విజయస్కందవర్మ యొక్క ప్రభుత్వకాలమున భర
ద్వాజగోత్రుఁడును బల్లవరాజును నగు యువమహారాజ విజయ
బుద్ధవర్మయొక్క భార్యయు, బుద్ధ్యంకురవర్మ తల్లియు నగు

చారుదేవి దాలూరుగ్రామమున గల నారాయణస్వామి కోవెల క్షేత్రదాన మొనరించి నట్లు గలదు. ఈశాసనమును మైదవోలు హిరాహడగల్లి శాసనములును నొకేవిధముగఁ బ్రాకృతభాషలో లిఖింపఁబడినవై కాంచీపురపరిపాలకులం గూర్చి చెప్పినవగుటచే నీ విజయస్కందవర్మ, యువమహారాజ విజయబుద్ధవర్మ యను రెండునామములును శివస్కందవర్మవే యనియు, నీశివస్కందవర్మభార్య చారుదేవి యనియు వీరిపుత్త్రుఁడు బుద్ధ్యంకురవర్మయనియుఁ జెప్పుచున్నారు.

వీనిపిమ్మటఁ బెక్కండ్ర నామములుగల పెక్కుశాసనములు పలుతావులఁ గనుఁగొనఁబడినవి. వీని యన్నిటిలోను విశేషసంఖ్యగలిగి చాలభాగము వంశక్రమముగఁ బేర్కొనఁబడినదగు నొకశాసనము గలదు. అది వాయలూరు శాసనము. ఈ శాసనమును బట్టియు మఱికొన్ని శాసనములఁ బట్టియు నీపల్లవరాజవంశమునఁ బెక్కండ్రనామములు సెప్పినపిమ్మట ప్రథమపరిపాలకునిగ వీరకూర్చుని జెప్పినపిమ్మటఁ బరిపాలకుల వంశవృక్షక్రమ మిట్లు గలదు.

వంశవృక్షము.

---

11 వీరకూర్చమహారాజు
ఇతడే బప్పాయనియుఁ బేర్కొనఁ బడెను.
క్రీ॥ శ॥ 200.
|
12 యువమహారాజ శివస్కందవర్మ (లేక)
విజయస్కందవర్మ (క్రీ॥ శ॥ 240)
|
13 కుమార విష్ణు I
|
14 బుద్ధ వర్మ
|
15 స్కంధవర్మ
|
16 కుమారవిష్ణు II
|
17 బుద్ధవర్మ
|
18 స్కంధవర్మ
|
19 విష్ణుగోపవర్మ (338)
|
20 విష్ణుదాస (లేక) కుమారవిష్ణు (366)
|

21 స్కందవర్మ (394)

22. + 23. వీరవర్మ (422)

24 స్కందవర్మ (450)

25. సింహవర్మ (కంచి)478	యువమహారాజవిష్ణు గోపవర్మ (478) గుంటూరుమండలప్రతినిధి
26. స్కందవర్మ 506	29 సింహవర్మ 506
27. నందివర్మ I 534	30 విష్ణుగోపవర్మ 534 పాలక్కడ ప్రభువు.
28. సింహవర్మ	31 సింహవర్మ 562
32 సింహవిష్ణు 590	భీమవర్మ
33 మహేంద్రవర్మ I (618)	బుద్ధవర్మ
34 నరసింహవర్మ I (646)	ఆదిత్యవర్మ

35 మహేంద్రవర్మ II (660)	గోవిందవర్మ
36 పరమేశ్వరవర్మ II (674)	హిరణ్యవర్మ
రాజసింహుడు లేక నరసింహవర్మ II (700)	నందివర్మII (717-69) పల్లవమల్లుడు
పరమేశ్వరవర్మ II (715)	దంతివర్మ(779-830)
	నందివర్మIII(830-854)
	నృపతుంగవర్మ(854-880)
	అపరాజితవర్మ(880-900)

—*(19) విష్ణుగోపవర్మ.*—

ఇతఁడు కాంచీపురాధీశ్వరులలో నొకఁడయి కృష్ణానదీ తీరమువఱకుఁగల గొప్ప రాజ్యమేలుచు నుత్తరహిందూదేశము నుండి వచ్చిన సముద్రగుప్తునితోఁ దలపడిన మహావీరుఁడు. ఆకాలమునఁ గొల్లేరుసరస్సుప్రాంతమునఁ బరిపాలించుచున్న మంత రాజుయొక్కయుఁ బాలక్కడను బాలించు నుగ్రసేనుని

యొక్కయు వేంగీపుర పరిపాలకునియొక్కయుఁ దదితర రాజుల యొక్కయు సాహాయ్యముచే సముద్రగుప్తుని వచ్చినదారిని వెనుకకు మరలింపఁ గలిగెను. వీనివిగురించి యింతకుఁ దప్ప మఱేమియుఁ దెలియదు.

—* 24. స్కందవర్మ (వీని కుటుంబమువారు) *—

ఇతఁడు 'ఒంగోడు' (Omgodu No. I.) శాసనమును 'తాంబ్రప' నుండి ప్రకటించుటచే నీరాజు కంచి పరిపాలకుఁడుగా నట్లును వీని కుమారుఁడగు సింహవర్మ కంచి పరిపాలకుఁడై యుండి తన సోదరుఁడగు యువమహారాజ విష్ణుగోపవర్మను పాలక్కడ, దాసనపురము, మెన్మాతురము గలిగిన వేంగి రాష్ట్రము (ఏలూరు ప్రాంతము)నకును ముండరాష్ట్రము(గుంటూరుప్రాంతము)నకును కర్మరాష్ట్రము(ఒంగోలు ప్రాంతము) నకును పాలకునిగ నియమించినట్లును నొకానొక శాసనమునఁ దెలియుచున్నది. అందువల్లనే నీ విష్ణుగోపవర్మ, యువమహారాజవిష్ణుగోపవర్మ యని పేర్కొనఁబడెను.

ఈ యువమహారాజ విష్ణుగోపవర్మకుఁ బిమ్మట వీని కుమారుఁడగు (29) సింహవర్మ స్వతంత్రపరిపాలకుఁడయ్యెను. వీని కుమారుఁడును యువమహారాజవిష్ణుగోపుని మనుమఁడును

నగు (30) విష్ణుగోపుఁ డాంధ్రదేశమున ప్రస్తుత నెల్లూరు గుంటూరుమండలములలోని పాలక్కడను బాలించుచుండఁగ, యువ మహారాజవిష్ణుగోపుని సోదరకుటుంబమువా రనఁగా సింహవర్మపుత్రుఁడగు(26) స్కందవర్మయుఁ, పౌత్రుఁడగు (27) నందివర్మయును గాంచీపురము రాజధానిగఁగల ద్రవిడదేశమును బాలించుచుండిరి. ఈ విధముగఁ, బల్లవ పరిపాలనము ద్వివిధ రాజ్యములుగ నయ్యెను.

—* (32) సింహవిష్ణు. *—

ఇతఁడు మిక్కిలి పరాక్రమవంతుఁడై పెక్కండ్రు భూపాలుర జయించినట్లు వీని చరిత్రము దెలుపుచున్నది. ఇతఁడు కావేరీజలముచే సస్యవంతముగఁ జేయఁబడి మిక్కిలి ఫలప్రదముగ నుండిన చోళుల రాజ్యము నాక్రమించుకొనెను. ఆ కాలమున దక్షిణదేశమున మిక్కిలి ప్రబలరాజ్యములు గలవు. వానిలోమలయ, కాలాభ్ర, మాళవ, చోళ, పాండ్య, సింహ, కేరళ రాజ్యములను గూడ జయించినట్లు కాసకూడి శాసనములు దెల్పుచున్నవి.

—* 33 మహేంద్రవర్మ I*—

ఆంధ్రదేశపాలకుడుగ నుండిన (30) విష్ణుగోపుడట్లు నెల్లూరు గుంటూరు మండలములఁ బాలించుచుండఁగ వీని పుత్రుఁడు (31) సింహవర్మ, పౌత్రుఁడు (32) సింహవిష్ణు, ప్రపౌత్రుఁడు (33) మహేంద్రవర్మ లాంధ్ర దేశమునందే పాలకులుగ నుండిరి. వీనిచేఁ గొండలయందుఁ దొలిపింపఁబడి కట్టింపఁబడిన వగు గుహాయములందలి శాసనములలో "చెవిబుండంపు, నిల్విలోనయపంబు, వెంతులవిత్తు, పసరంబు" ఇత్యాది గృహనామములఁగలిగియుండుటచే నీమహేంద్రవర్మ యాంధ్ర రాజ్యపాలకుఁడనియే నిశ్చయింప నవకాశము గలిగియున్నది.

వీనికాలములలోఁ జెక్కు-కొండలఁ దొలిపించి చక్కని దేవాలయములను గట్టించెను. బెజవాడ, మొగల్ రాజపురము, సీతానివాసము (సీతానగరము), ఉండవల్లి మున్నగు తావులఁ జక్కనిదేవళంముల నిర్మింపఁజేసెను. ఈదేవళములు చోళ, చాళుక్య దేవళములఁ బోలియుండక పల్లవదేవాలయములతో ననేక సాదృశ్యములు గలిగియుంటచే నివి కృష్ణాతీర పరిపాలకు డైన మహేంద్రవర్మ నిర్మితములేయని నిర్ధారించిరి.

మహేంద్రవర్మ యేలూరు గుంటూరుల మధ్యప్రదేశమును బాలించుచుండుతఱి రెండవ పులకేశి వీనిపై దాడివెడలఁగ నిం దుండి దక్షిణదేశమునకుఁ బోయి యందుఁ బులకేశి దయిన పుల్లలూరును (చెంగల్పట్టు జిల్లాలోఁ గాంచీపురమునకు నుత్తరముగఁ బదునేను మైళ్లదూరమునఁ గలదు) స్వాధీనమొనరించుకొని యందే యుండి బెజవాడ ప్రాంతమునందు వలెన కాంచీపుర ప్రాంతమునందును గొండగుహలఁ దొలిపించి విచిత్రపద్ధతిని జెక్కు-దేవళములఁ గావింపఁ జేసెను.

మహేంద్రవర్మ గొప్పకవియు, సంగీతకళారహస్యవేదియు నని మామన్డూరు శాసనములవలనఁ దెలియుచున్నది, ఇతఁడు సంస్కృతమున మత్తవిలాస ప్రహసన మను నుత్తమ గ్రంథమును రచించెను. అం దితఁడు పల్లవరాజుననియుఁ గాంచీపురప్రభుఁడ ననియు సింహవిష్ణుని కుమారుఁడ ననియుఁజెప్పుకొనెను. మఱియు "అవనిభాజన, మత్తవిలాస, గుణభార శత్రుమల్ల" మున్నగు నామములు గలిగినట్లు పేర్కొ-నఁబడెను. ఈ నామములను గృహనామము లనిరి గాని వాస్తవముగ నివి బిరుదనామము లై యుండవచ్చును. ఇతనికి సంగీత విద్యయందుఁ గూడ నేర్పుగలిగిన ట్లందుఁ జెప్పఁబడి యున్నది.

తిరుప్పరుత్తికున్రు (Tirupparuttikkunru) గ్రామమునందలి వర్ధమానాలయమున నొక్క-గోడపైఁ గలశాసనమును

బట్టి యీ మహేంద్రవర్మ మామన్దూరుపల్లైకు సమీపమున మహేంద్రమంగలమను నొక గ్రామమును దనపేరిట గట్టించె నని తెలియుచున్నది. చిత్రమేఘసరస్సను పేర నొక గొప్ప తటాకమును గూడ మామండూరు వద్ద నెలకొల్పెను.

పుల్లలూరు దండయాత్రనుబట్టి గొప్పయుద్ధవీరుఁ డనియు, శైవమతాభిమానియై పెక్కుదేవళముల నెలకొల్పుటచే గొప్ప మతాభిమాని యనియు, సంగీతసాహిత్యవిద్యలయం దసమానవైదగ్ధ్యంబు గలిగి చిత్రకళావేది యగుటచే మంచి కళాకౌశలుం డనియు, కృష్ణా పాలేరు కావేరీ నదీతీరములందును శైలాంతర్భాగములందును విచిత్రరీతిని గొండల దొలిపించి యనేకదేవళముల నెలకొల్పుటచే నద్భుతశిల్పకళారహస్యజ్ఞుం డనియు మహేంద్రవాడి మామండూరు దలవానూరు పట్టణముల ప్రాంతముల గొప్పతటాకములనిర్మించి దేశమును సస్యవంతముగను ప్రజాక్షేమంకరముగను జేసిపాలించుటచే రాజకీయజ్ఞానధౌరంధేయుఁ డనియు స్పష్టమగుచున్నది.

ఈ విధముగఁ బ్రథమ మహేంద్రవర్మ పల్లవరాజవంశములో నొకక్రొత్తశకమును స్థాపించి సకలజనశ్రేయోదాయకముగఁ బాలించి కీర్తి గాంచెను.

— * 34 నరసింహవర్మ (643 — 660) *

వీని రాజ్యపరిపాలన కాలమునఁ జైనాదేశయాత్రికుఁడైన హూఎన్త్సాంగు కాంచీపురమున నుండెను. కూరము శాసనములంబట్టి యీ క్రింది విషయములు దెలియుచున్నవి. కాంచీపురమునకు నిరువదిమైళ్ల దూరమున నుండినదియుఁ జెంగల్పట్టు జిల్లా సైదాపేట తాలూకాలోనిదియు నగు మణిమంగలము, పరియాల, సూరమార ప్రాంతముల జరిగిన యుద్ధములలో నరసింహవర్మ హర్షవర్ధను నంతవాని జయించి సాధించినట్టియుఁ దన స్నేహమునకై పర్షియాదేశచక్రవర్తిచేఁగూడ వాంఛింపఁ బడినవాఁడును నగు జగత్ప్రసిద్ధ చాళుక్యచక్రవర్తియైన ద్వితీయ పులకేశిని వధించి, వాని రాజధాని యగు వాతాపి నగరమును నాశన మొనరించిన మహావీరుఁ డీ నరసింహవర్మయని సింహళదేశచరిత్రయందును, తమిళ పెరియ పురాణమునందును వర్ణింపఁ బడి యున్నది. ఇట్లు చాళుక్యుల నణఁగద్రొక్కి నరసింహవర్మ దక్షిణమునకును మైసూరునకును మధ్యగల దేశమును నిరంకుశాధికారముగఁ బరిపాలించెను. ఇందుచే వీనికి మహామల్లుఁ డనియు, వాతాపికొండ నరసింగపోతరాయుఁ డనియు బిరుదులుగలవు. ఈయుద్ధము క్రీ॥ శ॥ 642 వసం॥న జరిగె నందురు.

వాతాపి (బాదామి) నగరమున తన విజయమును సూచించుటకై యందొక జయస్తంభమును స్థాపించెను. ఈతని పేరిటనే, ప్రస్తుతమున మహాబలిపుర మనఁ బడునది యాకాలమున మహామల్లపుర మని వ్యవహరింపఁ బడుచుండెను. ఇతని విజయములచే వీనికి లభించిన మహామల్లుఁ డనుబిరుదమును బట్టి యీపురము మామల్లపుర మయ్యెను.

వాతాపి యుద్ధానంతరమున నరసింహవర్మ మఱియొక విజయమును గాంచెను. సింగాలీ రాజగు మనవమ్మ నరసింహవర్మ నాశ్రయింపఁగ వానికిఁ దోడుచూపువాఁడయి దక్షిణ దిగ్విజయయాత్రకు బైలుదేరి చోళులను, కేరళులను, కాళాభ్రులను, పాండ్యులను జయించి సింహళమునకు దాడివెడలెను. ఆ సమయమున మనవమ్మతో మామల్లపురము (మహాబలిపురము) వద్ద సముద్రమును నోడల సాహాయముచే దాటి సింహళమును ముట్టడించెను. ఈ యుద్ధమునందు సింహళాధీశుఁడైన హాతదత్తుని శిరచ్ఛేదము గావించిన మనవమ్మను సింహళ రాజ్యపట్టాభిషిక్తునిగనొనర్చి దిగ్విజయముతో నరసింహవర్మ తన రాజధాని కరుదెంచెను. ఈయుద్ధము క్రీ॥ శ॥ 660 వ సంవత్సర ప్రాంతమున జరిగియుండు నని నిశ్చయించిరి.

—*మహేంద్రవర్మ II —(660—673.)*—

ఇతని గుఱించి చెప్పవలసిన దంతగ లేదు. వీని పరిపాలనకాల మంతయు శాంతియుతముగ జరిగెను. కాని తనశత్రువులెల్లరును దలయెత్తకుండ మిక్కిలి నేర్పుగఁ బరిపాలించెను.

—* పరమేశ్వరవర్మ I —(674—699.) *—

ఈ పరమేశ్వరవర్మ కాలమునఁ బశ్చిమచాళుక్యరాజును ద్వితీయ పులకేశివల్లభుని కుమారుఁడునునగు విక్రమాదిత్యుఁడు 675 వ సంవత్సర ప్రాంతమునఁ గొన్నిలక్షల సైన్యముతో దాడి వెడలి వచ్చెను. ఈయుద్ధము కాంచీపురప్రాంతముననె జరిగెను గాని యిందుభయపక్షములును ధైర్యముతో నిలచి పోరాడినందున విజయ మెవరికిని లభించి యుండలేదు. అంతఁ బరమేశ్వరవర్మ మఱలఁ దిరుచునాపల్లికి 10 మైళ్ళదూరమునఁ గల పెరువెలనల్లూరువద్దఁ దనశత్రు వగు బులకేశివల్లభుని డీకొని పరిపూర్తిగ నోడించెను.

కాంచీపురమునఁ గల కైలాసనాథుని దేవళములోని

శాసనములం దీ ప్రథమ పరమేశ్వరవర్మ యుగ్రదండుఁడనియు, లోకాదిత్యుఁడనియు బిరుదనామముల ధరించియుండెను. వీని శత్రు వగు విక్రమాదిత్యునకు రణరసికుఁ డను బిరుదుగలదు.

ఆకాలమున నీ పల్లవవంశజులు మామల్ల (మహామల్ల) వంశీకు లని పిలువఁబడుచుండిరి. ఈ పౌరుష నామము నరసింహ వర్మ నాఁటినుండి కలిగినదని చెప్పనక్కఱలేదు గదా!

ఈ పరమేశ్వరవర్మయుఁ గొన్ని దేవళముల నిర్మాణఁ జేసినట్లు గన్పట్టును.

—* నరసింహవర్మ II (700-714.) *—

ఈయనకు గృహనామముగ 'రాజసింహ' నామ ముంపఁబడెను. ఇది బహుశః బిరుదనామ మై యుండును. వీని పరిపాలనకాలము మిక్కిలి శాంతముగను దీర్ఘముగను జరిగెను. ఈయన రాజ్యకాల మంతయు శివారాధకు లగు శైవులను భక్తిపురస్సరముగ సేవించుట యందును బెక్కు శివాలయముల స్థాపించుట యందును గడచెను.

ఇతఁడు కాంచీపురములోని కైలాస నాథాలయమును

ఐరావతేశ్వరాలయమును మహాబలిపురములోని తీరస్థదేవళమును పనామములై దేవళమును నిర్మాణఁ జేసి లక్షలకొలఁది యేత ద్దేవాలయముల కొఱకై వినియోగించి మిక్కిలి జనా దరమును గాంచి భక్తాగ్రేసరుఁ డై విలసిల్లిన మహనీయుఁడు.

ఐరావతేశ్వరాలయము గృహముల మధ్యనుండి కాకే శ్వరాలయమున కెదురుగ నుండును. ఇందుఁ జాల శాసనములు దేవళము చుట్టును గలవు. కాని యవి మిక్కిలి శిథిల స్థితిలో నుండి చదువుటకు దుర్గ్రాహ్యముగ నున్నవి. ప్రవేశ ద్వారమునకుఁ గుడిభాగమున నొక శాసనమున 'నరసింహ' యను నామము స్పష్టముగఁ జెక్కఁబడి యున్నది. ఇంతకు మించిన విశేషము లేవియు నిందుఁ గానరావు.

—*పరమేశ్వరవర్మ II —(715-717.*— -)

ఇతఁడు రాజసింహుఁడనియు నరసింహవర్మయనియుఁ బిలువఁబడు వాని తనయుఁడు. ఈయన కాంచీపురములోని వైకుంఠ పెరుమాళ్ల దేవళమును గట్టించెను.

తిరువాడి గ్రామమునఁ గల వీరధనేశ్వరాలయమును

పోలికయుం దీ వైకుంఠపెరుమాళ్ల కోవెలను బోలి యుండుట చేతను, నందలి యొక శాసనమునఁ 'బరమేశ్వర పోతరాయర్' అని పేర్కొని యుండుట చేతను నీ దేవళమును గూడఁ బరమేశ్వరవర్మయే కట్టించి యుండునా యను సందియము గలుగుచున్నది గాని నిశ్చయింపఁ బడలేదు.

వీనికి బూర్వము వీని సోదరుఁడగు మూఁడవ మహేంద్రవర్మ కొంతకాలము పాలించె నని కొన్ని గ్రంథము లందుఁ గలదు.

—— * నందివర్మ పల్లవ మల్లుఁడు —— (717 - 779.) * ——

పరమేశ్వరవర్మకుఁ బిమ్మట రాజ్యాధిపత్యమునుగుఱించి కలహములు ప్రబలసాగెను. ప్రజానురాగుఁడును బల్లవవంశ భూషణుఁడును నగు నందివర్మపల్లవమల్లుని తండ్రియగు హిరణ్యవర్మ రాజ్యారోహణమునకుఁ బ్రబలప్రయత్న మొనరించెను. పల్లవరాజ వంశజుఁడయిన చిత్రమాయునితోను మఱి కొందఱు పాండ్యరాజులతోను గొప్పయుద్ధము చేయవలసి వచ్చెను. ఈయుద్ధము మన్నైకుడిలోను, శంకర గ్రామములోను జరిగెను. ఈచిత్రమాయుఁడు పరమేశ్వరవర్మయొక్క పుత్రుఁడో

సమీపజ్ఞాతియో యై యుండును. కావున సింహాసనమునకై వీనికిని హిరణ్యవర్మకును పోరాటము తటస్థించెను. చిత్రమాయునకు సాహాయము చేయవచ్చినవాఁడు రాజసింహపాండ్యుఁడని తెలియుచున్నది.

శంకర గ్రామమునఁ గావింపఁబడిన యుద్ధమునందు హిరణ్యవర్మయొక్క సేనాధ్యక్షుఁడైన యుదయచంద్రుఁడను వాఁడు చిత్రమాయుని చిత్రవధ చేసి తన ప్రభుపుత్రుఁడైన నందివర్మ పల్లవమల్లుని సింహాసనాధిష్ఠితునిగఁ జేసెను.

సింహవిష్ణు (82) సంతతిలోని వాఁడయిన చిత్రమాయునకును సింహవిష్ణు సోదర సంతతిలోని వాఁడనని చెప్పికొను హిరణ్యవర్మకును రాజ్యారోహణమును గుఱించి వివాదము సంభవ మయ్యెను. ఈ హిరణ్యవర్మకు రాజ్యమున మిక్కిలి పలుకుబడియు, శక్తియుక్తులును గలిగి యుండెను. ఇతనికిఁ బెక్కండ్రు రాజకుటుంబములోని వీరులు ప్రోత్సాహకారులుగ నుండిరి. వీరిలో ముత్తరాయన్ (రాజు) అను వీరుఁడు తంజావూరున నొక ఘనతరోద్యోగిగ నుండెను. ఈయన పల్లవ పాండ్య రాజ్యముల సరిహద్దుల యం దుండిన పల్లవముఖ్యుఁడై యుండెను. రెండవ ముఖ్యుఁడు మన యుదయచంద్రుఁడు. ఇతఁడు కాంచీపురమునకు సమీపమునఁ గల వేగవతీ నదీ తీరమునఁ గల విల్లివాలమునకు సామంతరాజుగను హిరణ్య

వర్మకు ముఖ్యస్నేహితుఁడుగను నవసరమునుబట్టి కొన్నివేళల సేనాధ్యక్షుఁడుగను నుండుచు వచ్చెను.

హిరణ్యవర్మ వీరల సాహాయ్యముచేఁ దన కుమారుఁ డగు నందివర్మ పల్లవమల్లుని సింహాసనాధిష్ఠితుని జేయుటయందు విజయము గాంచఁ గలిగెను. ఆ తరుణమున నందివర్మ యుక్త వయస్సు రానివాఁడుగ (మైనరుగ) నుండెను.

చిత్రమాయునకు సాహాయకులుగ వచ్చిన వారిలోఁ బాండ్యరా జగు రాజసింహుఁడును (వీనికి తర్ మారన్ అను పేరును గలదు.) నీ రాజసింహుని మామ యగు మాళవాధీశుఁడును మఱికొందరును గలరు.

ఈ విధముగ హిరణ్యవర్మ స్వజాతీయు లైన పల్లవ రాజులతోనేగాక పాండ్యరాజులతోను యుద్ధములు చేయవలసి వచ్చెను. ఈ యుద్ధములు శంకరగ్రామము, మన్నైకుడి (మన్నికురిచి లేక 'మన్ని' యందురు. ఇది తిరువిశాలూరు దగ్గఱఁ గలదు.) ఇదావి (Idavai:— కుంభకోణము దగ్గఱ గలదు). గ్రామములచెంత జరిగెను. ఇందు పాండ్యులు సింహాసన భ్రష్టులు గావింపఁబడిరి. మిగిలిన శాత్రవులు నలుముఖంబులకుఁ దరమఁ బడిరి. ఇట్లు తరమఁ బడినవారు పశ్చిమ చాళుక్యుల రాజ్యమునకుఁ బారిపోయి దాఁగికొనిరి. ఆ కాలమునఁ జాళుక్య ప్రభువుగఁ దృతీయ విష్ణువర్ధన మహారాజు పరిపాలించుచుండెను.

ఈవిధముగ నందివర్మ పల్లవమల్లుఁడు ప్రభుత్వాధికారంబు వహించి చిరకాలము రాజ్యమేలెను. వీని పరిపాలన కాలమునఁ జాళుక్యరా జగు ద్వితీయవిక్రమాదిత్యుఁ డపార సైన్యసమేతుఁ డయి తొండైమండలముపై దండెత్తివచ్చెను. తొండైమండలమునకు రాజధాని కాంచీపుర మని చదువరులెఱింగియే యుందురు.

ఇట్లు దండెత్తివచ్చిన విక్రమాదిత్యుఁడు పల్లవరా జగు నందిపోతవర్మను జయించి, వానిసంగీతసాధనము లైన "కటుముఖవాదిత్ర, సముద్రఘోష, ఖట్వాంగధ్వజ" అనువానిని, సుప్రసిద్ధములును శ్రేష్ఠతరములును నైన కొన్నిమత్తగజములను, దమ దేదీప్యమానతేజోవిశేషముచే దిశల వెలిగించు రత్నసముదాయమును దీసికొనెను. కాని కాంచీపట్నమునుమాత్రమేమాత్రమును జెఱుపక రాజసింహేశ్వరాలయము (కైలాసనాథాలయము) నకు ననేక సహస్ర సువర్ణముద్రికల (నాణెములు) దానముచేసి, నరసింహపోతవర్మచేఁ గట్టింపఁబడిన తదితరదేవళములకును బెక్కు దానము లాచరించెను. అసహాయులను బీదసాదలను దన నిరుపమానవితరణముచేఁ బరితృప్తులఁ జేసెను.

ఈయుద్ధము క్రీ॥ శ॥ 741 వ సంవత్సరమున జరిగినప్పటికిఁ బిమ్మటఁ జాలకాలమువఱకును నీ నందివర్మపల్లవ

మల్లుఁడు రాజరికము చేసి పెక్కు దానశాసనములఁ బ్రకటించి యుండినట్లు వీని శాసనములు పెక్కులు గనుఁగొనఁబడినవి. వానిలో వీని నలువది యేడవ పరిపాలన సంవత్సరమునఁ గావింపఁబడిన దానశాసనము విరించిపురమునందును, నేఁబదియవ సంవత్సరమునఁ గావింపఁబడిన శిలాదానశాసనము 'పంచపాండవమలై' యందును, నేఁబదిరెండవ యేటఁ జేసిన శిలాదాన శాసనము సాదుపులై యందును, నేఁబదియెనిమిదవయేట నొసఁగింపఁబడిన తామ్రశాసనము 'తొండన్‌తోత్తం' సమీపమునను, నలువదిరెండవయేటఁ గావింపఁబడిన శిలాశాసనము తిరువల్లము చెంతను గనుఁగొనఁబడెను.

యుద్ధానంతరమందును జాలకాలము ప్రజాపాలన మొనరించి దానశాసనములను నెలకొల్పుటనుబట్టి చూడఁగ విక్రమాదిత్యుఁడు కాంచీపట్టణమును స్వాధీనము చేసికొనక విజయమును మాత్రము ప్రకటించి మఱలెనని తోఁచుచున్నది.

—* దంతివర్మ—(779 830.) *—

నందివర్మ పల్లవమల్లుని భార్యపేరు రీవాదేవి. తనవలె ధీరత్వముగల యొకయున్నతపర్వతమునం దుద్భవించి రీవానది మిక్కిలి గంభీరముగను మనోహరముగను బాఱుచుండినదగు

టచే నీ నదియందలి గౌరవముచేతను భక్తిచేతను నీమెజనకుఁ డీమెకు 'రీవాదేవి' యని పేరిడెను. ఈపెతండ్రి రాష్ట్రకూట వంశమునకుఁ జెంది దంతి యనుపేరఁ బరగెను. అందుచే నీరీవా దేవికిని నందివర్మపల్లవమల్లునకును జనించిన శిశువునకుఁ దల్లిచేఁ దనతండ్రి నామమగు దంతినామ మిడఁబడెను.

క్రీ. శ. 780 వ సంవత్సరమున సోదరులైన గోవింద ధ్రువులకు సమరము తటస్థింపఁగా మన దంతివర్మ ప్రథముడగు గోవిందునకు సహాయముగ వెళ్లినట్లును నందు ద్వితీయుడగు ధ్రువుఁడే జయమందినట్లును నొక శాసనమునఁ గల దీనినిబట్టిచూడఁగ దంతివర్మ పరిపాలనారంభకాల మింతకు ముం దనఁగ 779 వ సంవత్సరమే యని ధ్రువపడుచున్నది.

ఈ కాలమునందును బల్లవరాజులు కాంచీపురమునందే గాక కావేరీతీరము మొదలిప్పటి పుదుకోటసంస్థానము వఱకుఁ బాలించుచుండిరి. ఈవిషయము మీరాజుయొక్క పరిపాలనకాలములో నైదవయేటఁ బుదుకోటలోఁగల కున్నాన్దర్కోవెలకును, దిరుచునాపల్లి చెంతఁగల తిరువళ్ళూరు నందును గావింపఁబడినదానములు స్థిరపఱచుచున్నవి.

వీని పరిపాలనకాలములో నాఱవ సంవత్సరమున గింజి సమీపమునఁగల తొండూరునందును, ఏడు, తొమ్మిది, పది

సంవత్సరములందు చెంగల్పట్టుజిల్లా యందలి యుత్తర మల్లూరునందును గొన్ని వీనిపేరిటి దాన శాసనములు గనంబడుచున్నవి.

కంచిసమీపమునం గల కూరమునందును జెన్నపురిలోని తిరువలిక్కేణి యందును లభించిన వీని శాసనములు వీని పరిపాలనము యొక్క పండ్రెండవ సంవత్సరమునాంటివి యని తెల్పుచున్నవి.

మలైయాధిపతి శాసనములలో రెంటియందు విడేల్ విడుగు ముత్తరాయన్ (Videlvidugu Muttarayan) అనునతండు దాను దంతివర్మకు సామంతరాజు (a vassal) నని చెప్పికొనుటచే దంతివర్మ తన పదియాఱవయేట ముత్తరాయర్ రాజధానికిని బ్రభువుగ నుండినట్లు స్పష్టము.

వీని పరిపాలనయొక్క యిరువదియొకటవ సంవత్సరమును నుత్తరమల్లూరుశాసనము పేర్కొనుచున్నది. ఈకాలము క్రీ॥శ॥ 800 అయి యుండును.

ఈకాలములోనె మూడవగోవిందుం డనువాండు దాడివెడలి కంచిపురపాలకుండైన యీ దంతివర్మను గప్పము గట్టునట్లు చేసెను. దీనినిబట్టి మన పల్లవరాజుల ప్రతాపాగ్ని

చల్లంబడుచుండె ననుటకు నిదర్శనముగ నున్నది. మఱియు క్రీ॥శ॥ 800 మొదలు 828 వ సంవత్సరము వఱకు ననంగా వీని పాలనము యొక్క యిరువది యొకటవ సంవత్సరము మొదలు నలువదితొమ్మిదవ సంవత్సరము వఱకును నెట్టిదాన శాసనములును గానరా కుండుటయు నిందులకు నిదర్శనముగ నున్నది.

అయినను వీని పరిపాలనమునందలి నలువది తొమ్మిదవ సంవత్సరము నాంటిదియు, నేంబదియొకటవ సంవత్సరము నాంటిదియు నగు రెండు శాసనములు మాత్రము గనంబడుచున్నవి. వానిలో నొకటి గుడిమల్లమునకుం జేయంబడిన దానమును, రెండవది తిరుచానూరు నందలి శాసనమును నై యున్నవి.

దక్షిణభాగమునం దనంగా ముఖ్యముగాం దంజావూరు తిరుచునాపల్లి మండలములం దీ దంతివర్మయొక్క చరమదశయం దొక్క శాసన మైనను గానరా కుండెను. మఱియు 795 మొదలు 830 వఱకుం గల యీ ముప్పదియైదు సంవత్సరముల కాలమునం దెన్నడును గావేరీతీర మందలి యే శాసనము లందును వీనిపేరు గానరా కుండెను. ఇందులకుం గారణ మేమి? విచారింపంగాం బల్లవరాజ్యముయొక్క దక్షిణభాగ మంతయుం బాండ్యరాజగు మారన్ జడయన్

(Maran Jadaiyan—వరగుణ పాండ్యునియొక్క మఱియొక నామమై యుండును) వల్ల నాక్రమింపఁబడెనని తెలియుచున్నది. ఈ వరగుణుఁడు చోళరాజ్యమును బల్లవరాజ్యమయిన తొండైనాడును దన మధురరాజ్యమునకు గలిపికొనెనని హాలాస్య మహాత్మ్యమువల్లను తిరువిళైయాదల్ పురాణము వల్లను దెలియుచున్నది.

దంతివర్మకుఁ బిమ్మట రాజ్యపాలకులైన నందివర్మయొక్కయు, నృపోత్తుంగవర్మయొక్కయుఁ జెక్కు శాసనములు తంజావూరు, తిరుచునాపల్లి మండలములో ననేక గ్రామములందు లభించుటచే నీ వరగుణునియొక్క విజయము దంతివర్మకుఁ బిమ్మటఁ గాక దంతివర్మయొక్క కాలమునందె జరిగియుండెనని విశ్వసించుట కాధారము గలిగి యుండెను.

ఈ యాక్రమణము దంతివర్మయొక్క రాజ్యకాలము నందనఁగా క్రీ॥ శ॥ 825 వ సంవత్సర ప్రాంతమున జరిగియుండెనని చరిత్రకారులు నిశ్చయించిరి. ఈ కాలమె పాండ్యరాజగు వరగుణుని పరిపాలన సమయ మగుటచేఁ బైన చెప్పఁబడిన 'మారన్ జదయన్' అను నతఁడు వరగుణుఁడెగాని యన్యుఁడుగాఁడని నిర్ధారింపవచ్చును.

ఈ విధముగఁ బల్లవరాజ్యములోని చాలభాగమును పాండ్యరాజగు వరగుణుఁ డాక్రమించుకొని కాంచీపురమును

గూడఁ గబళింపఁ బ్రయత్నములను సలుపుచుండెను. ఇంతలో దంతివర్మ మహారాజుయొక్క యవసానకాలము సంప్రాప్త మయ్యెను.

—* నందివర్మ (830—854) *—

దంతివర్మ కదంబరాజపుత్రియైన అగ్గలానిమతి యను నామెను బెండ్లాడెను. ఈ దంపతులకు జనించినవాఁడె మన ప్రస్తుత కథానాయకుఁ డగు నందివర్మ. ఇతఁడు తన తండ్రియొక్క సింహాసనమునకై కొంత పోరాడవలసి వచ్చెను. (ఈ విషయము వేలూరుపాలెము శాసనముల నుండి గ్రహింపఁబడినది) తిలాస్థానము శాసనములును వీని యుద్ధములను వర్ణించుచున్నవి.

ఇంతకుముందు క్షీణదశ నంది మిగుల వగలఁ బొగులుచున్న పల్లవ రాజ్యలక్ష్మిని దన భుజబల పరాక్రమముచే మఱల నందివర్మ యున్నతస్థితికిఁ దీసికొనివచ్చి యలరింపఁ దొడఁగెను. ఇతఁ డితరులవలెఁ గాక తన శాత్రవుల యుద్ధభూమికి బలిపెట్టుచు దన పరిపాలనారంభమునుండి పదివత్సరములవఱకును నెడతెగని పోరాటములఁ గావించి విజ

యుండగు చుండెను. ఇతడు గావించిన తెల్లారు (Tellaru) యుద్ధమును గుఱించి తిలాస్థాన శాసనము పేర్కొనుచున్నది.

ఉత్తరార్కాటు మండలములోని నరిదవాసి తాలూకా యందొక భాగమైన తెలారుపట్టు అను దానికీ తెలారు రాజధానిగ నుండెను. ఇది కంచికి ముప్పదిమైళ్ల దూరమున గలదు. ఇందు బల్లవులచే బెక్కు దేవళములు నెలకొల్పబడి యుండెను.

వరగుణ పాండ్యరాజు దంతివర్మ కాలమున నాక్రమించుకొనిన రాజ్యమునుగాక మిగిలిన పల్లవరాజ్య మంతయు నాక్రమించుకొన బ్రబల ప్రయత్నములు సల్పుచుండుటను జదువరు లెఱింగియె యుందురు. అట్లు విశేషసైన్యమును గూర్చుకొని కంచిపైకి దాడి వెడలుచుండెను. అంత నందివర్మ తెలారువద్ద దన శత్రువును దాకి యుండును. కుంభకోణమునకు చెంత గల ఇలియారునందును బరాజితుని జేసి వైగై (Vaigai) నదీతీరము వఱకును దఱుమ గొట్టెను. 'నందికలంబగము' అను గ్రంథమున 31వ పద్యమం దీ విషయము వర్ణింపబడెను.

ఈ విజయములచే నందివర్మ 'తెలరేరింద' అను బిరుదాంచితుడై కంచియందేగాక కావేరీతీరమువఱకును మిక్కిలి శాంతియుతముగ రాజ్యపాలన మొనరింప గలిగెను.

వీని దానశాసనములు తంజావూరు తిరుచునాపల్లి మండలములలో గల తిలాస్థానము, సెందల (Sendalai) కోవిలాది, తిరువలత్తూరు, అను గ్రామములందు వీని పరిపాలనారంభమునుండి వరుసగా 10, 12, 18, 22 వ సంవత్సరములలో గావింపబడిన శాసనములు దొరికినవి. వీని బట్టిచూడ నీ నందివర్మ మిక్కిలి పరాక్రమముతో జిరకాలము పాలించె నని స్పష్టమగు చున్నది.

ఇతడు కవితాప్రియుడై పెక్కుగ్రంథములను దాను రచించియు, విశేషౌదార్యము జూపి సుకవులచే రచింపజేసియు గీర్తి గాంచెను. వీని కీర్తిచిహ్నమగు గ్రంథములలో నందికలంబగమను గ్రంథమొకటి. పెరుందేవనారను కవి 'భారతవెంబ' యను నొక తమిళగ్రంథమును వీని యంకితమున రచించియం దీరాజుయొక్క తెలారువిజయములను వర్ణించి యుండెను. ఈ కవిచే నింకను మఱికొన్ని తమిళగ్రంథములు రచింపబడె నట.

ఇట్లీనందివర్మ తన తండ్రిచే గోల్పోవబడిన రాజ్యభాగమును సంపాదించి కవియు గవిపోషకుడునై కీర్తిగాంచి మించెను.

ఇతఁడు రాష్ట్రకూటరాజపుత్రిక యగు శంఖాదేవిని బరిణయమయ్యెను. ఈమె యమోఘవర్షుని తనయ. ఈ యమోఘవర్షుఁడు క్రీ॥ శ॥ 815 మొదలు 879 వఱకుఁ బాలించెను. ఈశంఖాదేవివలన నందివర్మ నృపోత్తుంగు డను సుతుని బడసి వాని చిఱుతప్రాయమునందే పరమపద మందెను.

—* నృపోత్తుంగవర్మ మహారాజు (854—880.) *—

నృపోత్తుంగుఁడు దన చిఱుతప్రాయమునందే విశేషకీర్తి గాంచి మించెనని బాహూరుశాసనములవలనఁ దెలియుచున్నది. ఇతఁడు రాజ్యారూఢుఁడైన వెంటనే యరిసిలేరు (Arichit or Arasilayaru) నదీతీరమునఁ గల పాండ్యరాజులపై దాడి వెడలి విజయుఁ డయ్యెను. ఈ నది కుంభకోణము సమీపమునఁ దూర్పుగాఁ బ్రవహించి కారికాల్ గ్రామము చెంత సముద్రములోఁ గలియుచున్నది. ఈ యుద్ధము మారవర్మ పరచక్రకోలాహలునితో జరిగినట్లు చెప్పఁబడుచున్నది.

ఈ నృపోత్తుంగమహారాజుయొక్క యశశ్చంద్రికలను ముప్పదిరెండు సంస్కృతశ్లోకములలో మిక్కిలి మనోహరముగ బాహూరు శాసనములు వర్ణించుచున్నవి.

ఇతఁడు మిక్కిలి పరాక్రమవంతుఁడును సుప్రసిద్ధుఁడును మహోదారవంతుఁడును నై యనేకదానశాసనములను బల్లవ రాజ్యమం దంతటను ననఁగా నుత్తరమునఁ దిరువలంగాడు, తిరువైరియూర్ మొదలు దక్షిణమున కడియార్, కోవిలాడి, లాల్గుడి వఱకును, మఱియు గుడిమల్లము, నార్దమలై గ్రామములయందును బ్రకటించినట్లు కనఁబడుచున్నది. ఈ శాసనములం దుత్తరమున బాణవంశరాజగు విద్యాధరుండును దక్షిణమున ముత్తరాయన్ రాజును దనకు సామంతులుగ నుండినట్లు గలదు.

ఈవిధముగ నృపోత్తుంగుని రాజ్యము స్వర్ణముఖీనది మొదలు దక్షిణము వేలూరువఱకు ననఁగాఁ గాళహస్తి మొదలు పుదుకోటసంస్థానము వఱకు వ్యాపించియుండెను. ఇతని పరిపాలనారంభము మొదలంత్యదశవఱకుఁ గల యిరువదియాఱు సంవత్సరములును వీని దానశాసనములు విరాజిల్లుచు నకుంఠితకీర్తివైభవముతో వీని జీవితము గడచినట్లు వీని శాసనములే వేనోళ్లఁ జాటుచున్నవి.

—* అపరాజితవర్మ (880—900) *—

అపరాజితవర్మ నృపోత్తుంగుని కుమారుఁడే యని కొందరును బల్లవవంశమునకుఁ జెందిన యొకానొక పురుషుఁ డని మఱికొందఱును జెప్పుదురు; కాని నృపోత్తుంగుని కుమారుఁడే యని వి. వెంకయ్యగారూహించి యుండిరి. (G. O. No. 492, 2nd July 1916, part II, No. 9, page 64)

నృపోత్తుంగుఁడు శ్రీ పెరుంబీయమునందు జరిగిన యుద్ధములోఁ మరణింపఁగ వీనికుమారుఁ డయిన యపరాజితవర్మ వెంటనే సింహాసనాసీనుఁ డయ్యెను.

ఇతఁ డాయుద్ధములోఁ దంజావూరు తిరుచునాపల్లి పరగణాలను జోళరాజులకు వదలిపెట్టి తనరాజ్యమగు తొండై మండలమును బ్రవేశించి యందవిచ్ఛిన్నముగ నిరువదేండ్లు పాలించెను. ఈ కారణముచేతనే వీని శాసనములన్నియుఁ దమిళదేశములోని యుత్తరభాగమందలివియగు మంగాడు, తిరువోరియూరు, సత్యవేడు, తిరుత్తాని, ఉత్తరమల్లూరు, మొన్నగు గ్రామములందె కనుఁగొనఁబడినవి; కాని, తంజావూరు తిరుచునాపల్లి పరగణాలయం దొక్కటియుఁ గానరాకుండెను.

తిరువ్వొరియూరునందు దొరికిన రెండుశాసనముల యందు 'పోతరాయర్' అను బిరుదనామము వీనిపేరునకు ముందుఁ జేర్చఁబడియున్నది. వీని పరిపాలనముయొక్క మూడవ సంవత్సరము మొదలు పందొమ్మిదవ సంవత్సరము వఱకుఁ బదునొకండు శాసనములు గనుఁగొనఁబడినవి. అవి యీక్రిందఁ జేర్పఁబడెను—

3	సం॥న	నెం.	351/1908	మంగాడు
4	,,	,,	158/1912	తిరువ్వొరియూరు
4	,,	,,	161/ ,,	,,
4	,,	,,	31/ ,,	సత్యవేడు
5	,,	,,	32/ ,,	,,
6	,,	,,	190/ ,,	తిరువోరియూరు
7	,,	,,	163/ ,,	,,
8	,,	,,	159/ ,,	,,
12	,,	,,	180/ ,,	,,
18	,,	,,	435/1905	తిరుత్తాని
18	,,	,,	433/ ,,	,,

ఇట్లు పెక్కు దానశాసనముల వెలయించి, వితరణ ఖనియై యాచంద్రార్క యశోవిరాజితుం డయ్యెను. వీని పందొమ్మిదవ పరిపాలన సంవత్సరమును దెలియఁజేయుచుఁ ద్రిభువనవీరదేవుని కాలమునఁ బ్రకటింపఁబడిన యొక శాసన ముత్తరమల్లూరువద్దఁ గనుఁగొనఁబడెను.

మామండూరు చెంతఁగల 'ఉక్కమ్' అను గ్రామ మీనృపాలుని పేరు దాల్చి' 'అపరాజిత చతుర్వేదిమంగల' మను పేరఁ జరగుచున్నది. (S. I. I. Vol. III, Page 2) ఇందుల కీయపరాజితవర్మ యీ గ్రామమును దగురీతి సంస్కరించి దానము చేసియుండవచ్చును.

తిరుపిరంబీయ మనఁబడు శ్రీపెరుందీయముకడ వరగుణపాండ్యరాజు మన యపరాజితవర్మతోడను వీని స్నేహితుఁడగు బశ్చిమగంగపృథ్వీపతితోడను బోరాడి కడపటి వానిని బానిసగఁ దీసికొని పోయె నని యుదయేందిరము శాసనములు నుడువుచున్నవి. ఈ పృథ్వీపతియొక్క కడపటిశాసన మొందు క్రీ॥ శ॥ 879 వ సంవత్సరము నాఁటి దై యుండుటచేత నీయుద్ధ మీ సంవత్సరమునకుఁ బిమ్మట జరిగియుండునని యూహ్యము.

ఆ కాలమునఁ బాండ్యరాజులును జోళరాజులును మిత్రభావమున నుండిరి. గనుక వరగుణపాండ్యరాజు దన మిత్రులగు జోళరాజుల సాహాయ్యముచేఁ దమ కత్యంతశత్రువుగ నుండిన పశ్చిమగంగ పృథ్వీపతి నట్లు సాధించిరి. పిమ్మట మఱికొంతకాలమున కనఁగఁ దొమ్మిదవ శతాబ్దాంతమునఁ (900) జోళరాజైన యాదిత్య చోళమహారాజు (ప్రథముఁడు) చేరరాజగు స్థానురవి యనువాని సాహాయ్యము దీసికొని యపరాజితవర్మపై దాడివెడలి వానిని బరాజితుని జేసి వాని రాజ్యము సర్వస్వమును నాక్రమించుకొనె నని యొక శాసనము (తిరువాలంగాడు శాసనము) దెలుపుచున్నది.

ఆదిత్యచోళుఁడు దన పాలనముయొక్క యిరువదియొకటవ యేట ననఁగా క్రీ॥ శ॥ 900వ సంవత్సరమునకు బూర్వమునఁ దొండైమండలము నాక్రమించుకొని యుండె (G. O. No. 503, 27th July 1907—Part II, No. 29, Page 71.) నని చెప్పఁబడియెఁ గాన నపరాజితవర్మ క్రీ॥ శ॥ 900వ సంవత్సరమువఱకు నుండె ననుట స్పష్టము.

ఇట్లు క్రీస్తుశకము 200వ సం॥ మొదలు 900 సం॥ వఱకు ననఁగా నేడువందల సంవత్సరములు ద్రవిడాంధ్ర దేశముల నిర్వక్ర పరాక్రమంబుగాఁ బాలింపఁబడు చుండిన పల్లవరాజ్య భాస్కరుఁ డపరాజితవర్మతోఁ బాటస్తమింపఁ

జొచ్చెను. నలువైపులనుండియుఁ దరుముచుండిన చోళ, చాళుక్య, పాండ్య రాష్ట్రాధీశులకు మన పల్లవరాజులు వశ్యులు గావలసి వచ్చెను. అయినను నింతటితోఁ బల్లవ రాజ్యవైభవ మంతరించినదని చెప్పనొప్పదు. ఏలయన ద్రవిడాంధ్రకర్ణాట రాజ్యములం దింకను నందందు స్వల్పభాగములకు స్వతంత్రులుగనో, సామంతులుగనో యుండి తమ భూభాగములను బదునేడవ శతాబ్దమువఱకును బాలించుకొనుచునే యుండిరి. ఈ విషయమునుగుఱించి చెప్పుటకు ముందించుక సింహావలోకనముగావించి యందం దింకను మఱికొన్ని శాసనములందుఁ బేర్కొనఁబడిన మఱికొందఱు పల్లవరాజులగుఱించి రాఁబోవు ప్రకరణమున ముచ్చటించుదము.

తృతీయ ప్రకరణము

జయవర్మ

తెనాలితాలూకాలోని కొండముది గ్రామమునందొక తామ్రశాసనము గనుఁగొనఁబడెను. అది కూడూరాహారవిషయాధిపతియైన జయవర్మపేరిట లిఖింపఁబడెను. రాజముద్రికయందు జయవర్మమహారాజని పేర్కొనఁబడెను. ఈ శాసనములోని లిపియు శివస్కందవర్మయొక్క శాసనములోని లిపియు నొకమాదిరిగనె యుండినవి. ఇదియును ప్రాకృతభాషలోనె లిఖింపఁబడి 'మహేశ్వర, బృహత్పలాయన' యను శబ్దములు మాత్రము సంస్కృతభాషలో నుండెను.

కూడూరాహారవిషయములోని పంతూరను గ్రామమును నెనమండుగురు బ్రాహ్మణులకు దానముచేసియుండినట్లు కూడూరులోనుండిన తన ప్రతినిధి కాజ్ఞయొసంగినట్లిందుఁ గలదు. కూడూరాహారరాష్ట్రమునకు నీ కూడూరు రాజధానిగ నుండెను. కూడూరు బందరు దగ్గఱఁగల గూడూరో, పెడనదగ్గఱఁగల గూడూరో యై యుండును. కూడూరు రాజధానిగ నుండిన ప్రదేశమునకుఁ గూడూరాహారరాష్ట్రమని పేరు గలదు; కాని

పిమ్మట వేఁగి రాజధానియైనప్పుడు వేంగిరాష్ట్ర మను పేరు వచ్చెను. కావున తొలుదొల్తఁ గూడూహారరాష్ట్ర మనియుఁ బిమ్మట వేంగిరాష్ట్ర మనియు వ్యవహరింపఁబడుచున్న యీ దేశమునకుఁ బల్లవు లొకప్పుడు పరిపాలకులుగ నుండిరని వీరి శాసనములె చాటుచున్నవి. కృష్ణాజిల్లాలోని యేలూరు సమీపమున దక్షిణవల్లూరుజమీలోని వగు పెదవేఁగి, చినవేఁగి యను గ్రామములు కలిసి పూర్వము వేంగిరాష్ట్రమునకు రాజధానిగ నుండినట్లు తెలియుచున్నది.

వేంగి యనఁగ నఱవములోఁ బెద్దపులియను నర్థ ముండుటచే శత్రువులకు భీతిని గొల్పఁగల దను నర్థ మిచ్చునటులఁ దమ రాజధానికి 'వేఁగి' యని పే రిడినటులఁ జెప్పుదురు. ఇట్టి యభిప్రాయమునే యిచ్చునట్టులఁ బ్రస్తుత బొబ్బిలిసంస్థానమునకుఁ బూర్వము బెబ్బులి యనియె నామ ముండె నఁట. అది కాలక్రమమున బొబ్బిలిగ మాఱినది.

వేఁగి రాజధానిగఁ గల వేంగిరాష్ట్రమును బల్లవులు చిరకాలము పాలించి యుండి రని పెక్కు శాసనములు దెల్పుచున్నవి. కాని వేఁగికిఁ బూర్వము కూడూరు రాజధానిగ నుండెను. జయవర్మమహారా జెం దుండియె పంతూ రను గ్రామమును దానము సేయుచుఁ దన రాజధానీనగరములో

నున్న తన వ్యాపృతునకు వ్రాసియుండెను. ఈ శాసనము మహాత్యాగివంశశ్రేష్ఠుఁడును జయవర్మ మహారాజుయొక్క మహాదండనాయకుఁడును నగు బాపహానవర్మచేఁ గూర్పఁబడిన ట్లిందుఁ గలదు.

ఈ దానశాసనములోని విషయ మే మనఁగ:- నెనమండుగురు బ్రాహ్మణ కుటుంబముల కీపంతూరు గ్రామమును నిరువదినాలుగు భాగములుగ భాగించి యందు గౌతమిగోత్రుఁడగు సప్తార్యున కెనిమిది భాగములును, కౌసవ్యగోత్రుఁ డైన సవిజ్ఞార్యునకు మూఁడు భాగములును గోకర్ణార్యునకు మూఁడు భాగములును, కౌండిన్యగోత్రోద్భవుఁ డైన భావనార్యునకు రెండుభాగములును, భారద్వాజగోత్రుఁ డైన రుద్రవిష్ణునకు నొకటియు నఱభాగమును, ఈశ్వరదత్తున కొక్కటియు నఱభాగమును, ఔపమాన్యగోత్రుం డయిన రుద్రఘోషార్యునకు నొకభాగమును, కౌశికగోత్రుం డయిన స్కందరుద్రార్యునకు నఱభాగమును నొసఁగినట్లు లిఖింపఁబడి యుండెను.

ఈ జయవర్మమహారాజు మాహేశ్వరపాదభక్తుఁడ నని చెప్పికొనుటచే శైవుఁడనియు, బృహత్పలాయనగోత్రుఁడనియు, మహారాజని యుండుటచే సామంతుఁడుగాక స్వతంత్ర

రాజనియు వీనిశాసనము కృష్ణామండలమునందు దొరకుటచే నాంధ్రరాజ్యమును బాలించినవాఁడనియు శాసనము ప్రాకృతభాషలోనుండి, లిపి గౌతమిపుత్రశాతకర్ణి యొక్కయు, వాసిష్ఠపుత్ర పులమాయియొక్కయు నాసికశాసనములం బోలియుండుటచే నితఁడును నా కాలమునాఁటి వాఁడె యనియు స్పష్ట మగుచున్నది. వీనిని గుఱించి యింత కెక్కుడేమియుఁ దెలియదు.

విజయదేవవర్మ.

విజయదేవవర్మ యొక్క శాసన మొకండు నూతనముగ లభించినదఁట. ఇది వేంగిపురమున దొరకినదగుటచే జయవర్మకుఁ దరువాతివాఁడని చెప్పుదురు. ఏల యన, మొదటఁ గూడూరును, దరువాత వేఁగియు నాంధ్రరాజ్యము నందు రాజధానులుగ నుండిన వగుటచేతఁ గూడూరు రాజధానినగరముగాఁ జేసికొని యున్న జయవర్మకు వేంగి రాజధానిగఁ గల విజయదేవవర్మ తరువాతివాఁడని స్పష్ట మగుచున్నది. ఈ శాసనమును బ్రాకృతభాషలోనే యుండుట చేత నితఁడును మిక్కిలి ప్రాచీనుఁ డనియె తోఁచుచున్నది.

ఇతఁడు సాలంకాయనగోత్రుఁ డని చెప్పబడియుండుటచే పల్లవరాజని తెలియ నగును. పల్లవులలో సాలంకాయన గోత్రులు, బృహత్పలాయనగోత్రులు, రవికులగోత్రులు శంభుకులగోత్రులు ననువారు గలరు. వీని యిష్టదైవము చిత్రరథస్వామి. ఈ స్వామివారి దేవళము వేంగిపురమునఁ గలదు. ఇంతియ వీనిని గుఱించి తెలిసిన విషయములు.

—* హస్తివర్మ *—

ఇతఁడు వేంగిపురపాలకుఁ డయి కాంచీపురాధీశ్వరుం డైన విష్ణుగోపవర్మకు సామంతరాజని తోఁచుచున్నది. మఱికొందఱు స్వతంత్రుఁ డనియు నందురు. వీనివలెనే పిష్టపురము (పిఠాపురము) ను బాలించు మహేంద్రవర్మయు నాకాలమునందే యుండినవాఁడు. క్రీ॥ శ॥ 340 వ సంవత్సర ప్రాంతమున సముద్రగుప్తుఁ డుత్తరదక్షిణహిందూస్థానము మీఁదికి దాడివెడలి తన విజయములను గుఱించి యలహాబాదునం దొక శిలాస్తంభముపైఁ జెక్కించెను. అందీ హస్తివర్మ, మహేంద్రవర్మ మున్నగువారి నామములు గనఁబడుచున్నవి.

సముద్రగుప్తుఁ డుత్తరమునుండి దక్షిణదేశముపైకి దాడివెడలినప్పుడు దక్షిణకోసలమును మహేంద్రుఁడును,

మహాకాంతారమందు వ్యాఘ్రరాజును, పర్వతము మీఁదనున్న (గంజాంజిల్లాలో మహేంద్రగిరికి 12మయిళ్లదూరమునఁగలదు.) కొత్తూరును స్వామిదత్తుండును, ఈరందపల్లను దమనుఁడును, దేవరాష్ట్రమును కుబేరుఁడును, అవముక్తదేశమును నలరాజును, పిష్టపురమును మహేంద్రవర్మయు, వేంగిని హస్తివర్మయు, పాలక్కడను నుగ్రసేనుఁడును, కుషలపురిని ధనుంజయుఁడును పాలించుచుండినట్లే యలహాబాదు శాసనమునఁగలదు. ఇందు జెప్పబడినగ్రామములన్నియు గంజాం, విశాఖపట్నము, గోదావరీ కృష్ణా నెల్లూరు మండలముల లోనివే యై యున్నవి.

ఈ చెప్పఁబడినరాజులలో హస్తివర్మ మహేంద్రవర్మ లనువారలు పల్లవులై యుండి కాంచీపురాధీశ్వరుం డయిన విష్ణుగోపవర్మకు సామంతరాజులుగ నుండియుందురు. వీరెల్లరును గలిసి సముద్రగుప్తునిదండయాత్ర నడ్డగించి దక్షిణమునకుఁ బోవనీయరైరి. అంత సముద్రగుప్తుఁడును తన స్వస్థానమును విడిచి చాల దూరము వచ్చియున్నవాఁడగుటచే విశేషించి ముందునకుఁ బోవ నిష్టములేనివాఁడై పేరునకు మాత్రము జయించినట్లొప్పించుకొని మఱలిపోయె ననియు నితఁడు కంచివఱకుఁ బోలేదనియుఁ గొందఱు చరిత్రకారులు చెప్పుచున్నారు. ఎవ రెట్లు చెప్పినను బల్లవుల పరిపాలనము

మాత్ర మవిచ్ఛిన్నముగాఁ దత్కాలమున సాఁగుచునే యుండెను. ఆ కాలమునఁ గాంచీపట్నమును విష్ణుగోపవర్మ పాలించుచుండెనని చదువరు లిదివఱకే చదివియుండిరిగదా!

——* కందవర్మమహారాజు *——

ఈ రాజుయొక్క శాసనమొండు * కృష్ణాజిల్లాలోని చెజ్జరాల యనుగ్రామమునందు దొరికెను. ఈ శాసనమందీయనఁ పుత్రికచేత నొకానొక గ్రామము దానముచేయఁబడినట్లుదహరింపఁబడియుండెను. అందీ కందవర్మ యానందఋషి గోత్రోద్భవుఁడైనట్లును, హిరణ్యగర్భుని వంశజుఁడైనట్లును జెప్పఁబడియుండెను. పల్లవు లెల్లరును దమ శాసనములందు బ్రహ్మవంశజు లనియే చెప్పికొని యుండుటచే వీనిని బల్లవుఁడనియే నిశ్చయింపవలసియున్నది కాని——

"బ్రాహ్మణోస్య ముఖమాసీత్
బాహూ రాజన్యః కృతః
ఊరూతదస్యయద్వైశ్యః
పద్భ్యాగ్ శూద్రో అజాయతాః"

* Ins. No.155 of Annual Report on Epigraphy of 1899.

అనునట్లు చాతుర్వర్ణములవారును బ్రహ్మ యొక్క వదనబాహూర్వంఘ్రులం దుద్భవించిన వారగుటచే నెల్లరును బ్రహ్మయొక్క సంతతివారమనియు చెప్పికొన నర్హతఁగలిగి యుండి వర్తించుకొను చుండిరని యూహ్యము.

ఈ శాసనమునందు కందవర్మ మహారాజని చెప్పఁబడి యుండుటయు గాక ధరణికోటకుఁ బ్రాచీననామ మైన ధాన్యకటకమును గుఱించియు, త్రికూటపర్వతమును గూర్చియు జెప్పఁ యుండుటచేత నీ కందవర్మ గుంటూరుమండలమునుఁ బాలించిన స్వతంత్రరాజని తోఁచుచున్నది.

—* అత్తివర్మ *—

వీని శాసనముఁగూడ గుంటూరు మండలమునందుఁ గల గోరంట్ల గ్రామమునందు దొరకుటచేతను, సంకు వానందగోత్రోద్భవుఁ డయిన కందవర్మపుత్రుఁ డత్తివర్మ* యని యుండుట చేతను, నితఁడు పై నుదహరింపఁబడిన కందవర్మ పుత్రుఁ డయి యుండవచ్చునని తోఁచెడిని.

ఈ రా జాతూర్కరు గ్రామమును, కృష్ణవేణీ దక్షిణ తీరమందుఁగల తాతికుంట గ్రామములో అష్టాశతపట్టి పరిమాణముగల పొలమును కోటిశర్మ (కొట్టిశర్మ) యను

* Indian Antiquary Vol. IX. Page 101, 103.

బ్రాహ్మణునకు దానముచేసినట్లును వర్ణింపఁబడి యుండెను. ఈ శాసనము సంస్కృతభాషలో లిఖింపఁబడి యున్నందున నితఁడు నాలవ శతాబ్దములోనివాఁడై యుండవచ్చును. ఇతఁడును గుంటూరు మండలమును బాలించిన వాఁడై యుండును.

—* చండవర్మ *—

ఈయన కళింగదేశమును బరిపాలించిన మహావీరుఁడు. చండవర్మ మహారాజు పితృభక్తితత్పరుఁడును, దానశీలుఁడును నైనట్లు వీని శాసనములె నిదర్శనములుగ నున్నవి. కాని యాతని రాజధాని యెద్దియో యేకాలమునాఁటి వాఁడో స్పష్టముగఁ దెలియరాకుండెను. అయినను గంజాం మండలములోని శ్రీకాకుళమునకును నరసన్నపేటకును మధ్యను సింగపురమను నామాంతరముగల సింహపురమునుండి యీ చండవర్మ మహారాజొక దాన శాసనమును బ్రకటించి యుండెను.

ఈ శాసనమునందుఁ దన యాజ్ఞ పరిపాలనకాలమున చైత్రశుద్ధ పంచమినాఁడు దేవశర్మయను నొక బ్రాహ్మణునకు భావిఫలప్రాప్తికై కోహితూరు (కొత్తూరు) అను గ్రామమును దానముచేసినట్లు లిఖింపఁబడి యుండెను.

ఈ శాసనము గంజాము మండలములోని నరసన్నపేటకు రెండుమైళ్లదూరమున నున్న 'కోమర్తి' యను గ్రామమున సంపాదింపఁబడెను. ఇందలి లిపినిబట్టి చండవర్మ నాలవ శతాబ్దములోని వాఁడని చరిత్రకారు లూహించిరి. చాల భాగము సంస్కృతమయమై శాసనధర్మముల నతిక్రమించి వర్తించువారిని శపించు భాగము మాత్రము శ్లోకరూపమున నుండి మిగిలిన దంతయు గద్యరూపమున నుండెను. వీని శాసనమునందును 'పితృభక్తః' అని యుండెను.

ప్రస్తుతకాలమునందలి కొందఱవలెఁ గాక ప్రాచీనకాలమున— "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" అని తలిదండ్రులను గురువులను దైవసమానులుగ నెంచి మిక్కిలి భక్తిశ్రద్ధలతోఁ బూజించుచుందురు. ఆ విషయములను హృదయమునం దుంచుకొనుటయగాక యాచంద్రతారార్కముగ నుండునట్లు తమ శాసనములందును 'పితృభక్త' అని లిఖించుకొనుచుండిరి.

—* నందప్రభంజనవర్మ *—

కళింగదేశమును బాలించిన చండవర్మ నామముగాక మఱియొక పల్లవరాజనామము గానఁబడెను. ఈయన నంద

ప్రభంజనవర్మ. వీని శాసన మొండు* గంజాము మండలములోని శ్రీకాకుళమునఁ గనుఁగొనఁబడెను. నందప్రభంజనవర్మ యీ శాసనమును సారపల్లి గ్రామమునుండి ప్రకటించెను. ఇందు దేవరాతగోత్రు లయిన చారణులకును, హారిశ్చంద్రస్వామి యను బ్రాహ్మణునకును, 'దేయవట' మను గ్రామమును దానముచేసినట్లు చెప్పఁబడి యుండెను.

ఈ శాసనములోని లిపి చండవర్మ శాసనములోని లిపిని బోలి యుండెను. చండవర్మకు వలెనే నితఁడును 'పితృభక్తః' అనియుఁ గళింగాధిపతి యనియుఁ జెప్పికొని యుండెను. ఇందుచే వీ రిరువురు నొక కుటుంబములోని వారై యుందురని చరిత్ర పరిశోధకు లూహించి వాకొని యుండిరి. వీరి యూహానుసరణిని నందప్రభంజనవర్మ సాలంకాయన గోత్రోద్భవుఁడైన పల్లవ రాజకుల తిలకుఁడై యుండును.

ఈవిధముగఁ గొంతకాల మవక్రపరాక్రమంబున ద్రవిడాంధ్రరాజ్యములం దసమాన వైభవంబున రాజ్యపాలన మొనరించి, కాలక్రమమున విధివశముచేఁ దమ యపారరాజ్యమును గోల్పోవుచు నందందుఁ జిన్నచిన్న రాజ్యములకు స్వతంత్రులుగను సామంతులుగను బాలించుచుండినను దమ సహజ వితరణగుణానుగుణ్యముగ బహు భూదా

* Indian Antiquary Vol. XIII. Page 48.

నాములఁ గావింపుచు, ననేక దేవాలయ స్థాపనోత్సాహులై పెక్కు శిలాతామ్ర శాసనాదుల వెలయించి తమ నామ మాచంద్రార్కముగ వెలయించినవారగుటచే మన మీపాటి వృత్తాంత మైనను దెలిసికొనుట కవకాశము గలిగినది.

ఈ పైనఁ జెప్పఁబడిన వారలే గాక మఱికొందఱు పల్లవరాజముఖ్యులందును స్వతంత్రులుగను సామంతులుగను యుండి కీర్తి ధనమును గడించి మించినవారు గలరు.

పాండ్య, చోడ, చేర, చాళుక్యరాజులు విజృంభించి తమ రాజ్యముల నాక్రమించుకొని తమ్ము బలహీనులుగఁ జేసినప్పుడు దైవబలము చాలమి నించుక మిన్నకుండి మఱల కాలగతికై నిరీక్షించుచు దైవసంఘటనచేఁ బూర్వోక్తరాజ్యములు క్షీణ దశ నొంద నున్న తఱిఁ బల్లవరాజులు మఱల నుత్సాహపూరితులై తమపూర్వులు గోల్పోయిన రాజ్యములను గ్రమ్మఱ సంపాదింపఁ బ్రయత్నించిరి.

అట్టివారిలో నందివర్మమహారాజు, అల్లుంతిరుకాళత్తి దేవరాజు, అభిదేవమలిదేవమహారాజు, ఇమ్మడిదేవమహారాజు మహారాజసింహుఁడు మున్నగువారు గలరు. వీరుగాక త్రిపురాంతక శాసనములలో:— అల్లాడ పెమ్మయదేవ మహారాజు, విజయగండ గోపాలదేవ మహారాజు, పొడకనూరి

సిద్ధిరాజు, వీని మనుమఁ డల్లాడనాథదేవమహారాజు, మధుసూదన దేవ మహారాజు, భీమయదేవ మహారాజు, వీని కుమారుఁడు సిద్ధమదేవుల విజయదేవుఁడు, విజయాదిత్య దేవ మహారాజు మొదలగువారల నామములు పల్లవరాజుల శాసనములందుఁ గనఁబడుచున్నవి. వీరెల్లరును బల్లవవంశసంజాతులయి స్వతంత్రులుగనో, సామంతులుగనో, లేక రాజ కుటుంబములలోనివారుగను యుండి తమ పేరట దానశాసనముల వెలయింపఁజేసి యుందురు. వీరిలో జగత్ప్రసిద్ధులైన వారి సంగ్రహ చరిత్రను మాత్ర మిట వివరించెద:—

—* నందివర్మమహారాజు *—

ఇతఁడు శాలివాహన శకము 1024 నకు సరియైన చిత్రభానునామ సంవత్సర వృషభమాసమున (క్రీ॥ శ॥ 1102వ సంవత్సరము) నత్యంత వైభవముతోఁ జోడపురమునఁ బట్టాభిషిక్తుఁ డయ్యెను. ఈ మహారాజు మాడుకవి, పెనుగోడు సీమలఁ బాలించువారిని దన సామంత రాజులనుగ జేసికొనెను.

వీనికి దారపరాజు తండ్రియు, దుర్గాదేవి తల్లియు, ఇరుగరాజు- సమర్తరాజు నన్నలును, భీమరాజు- బంధురాజు దమ్ములును నై యుండిరి. వీరు ముక్కంటికాడు వెట్టియును,

వంశమునకుఁ జెందియుండి కంచిలోని కామకుట్యాంబిక యిష్ట దైవముగాఁ గలవారు. అయినను వేంగడము (తిరుపతి) లోని వేంగడనాథుని (వెంకటేశ్వరస్వామిని) దర్శించితినని చెప్పికొని యుండుటచే శివకేశవభేదము లేనివా రని తోఁచు చుండినను శైవులే యని చెప్పవలసి యున్నది.

వీని రాజ్యము నెల్లూరు మండలమునందలి పూగినాడు వఱకు విస్తరించి యుండెను. ఈ రాజొక చంద్రగ్రహణ కాలంబున- క్రిందికల్లు, గుడివిట్ట, బద్దిమడుపు, జోకూరు, ఉప్పుల పురము, రావిపాడు, ఇద్దుకులపాడు, జద్రుపడియ, సంగము, గోనుగుంట, గుడిపాడు గ్రామములను బీదకుటుంబములకు నగ్రహారములుగ నిచ్చివేసిన మహాదాత. మఱియు పాదటూరు గ్రామములోని యిరుగేశ్వరునకును దారేశ్వరునకును దేవళములను మండపములను గోపురప్రాకారములను నిర్మించి వాసిగాంచి యుండెను. మఱియు వింధ్యవాసిని యను గుడిని గట్టించెను. పోడరసముద్ర మను నుకకాసారమును ద్రవ్వించెను. వృషభేశ్వరునకును దారేశ్వరునకును భూదానములను జేసి పూఁదోటలను నెలకొల్పెను. తన తలిదండ్రుల పేటను సోదరుల పేరిటను దేవాలయ గోపుర మండప ప్రాకారాదుల నిర్మించి కీర్తికాయుఁడయ్యెను. ఇంకను పెక్కు

దేవస్థానములకు భూదానములఁ గావించి యుండెను. ఈ మహారాజు:—

శ్లో॥ తటాకం ధననిక్షేపం బ్రహ్మ స్థాపనమేవచ
వనం శివాలయం కావ్యం సుతాస్స్యు స్సప్త దా నృణాం॥

అను * సప్తసంతానములం దాసక్తి గలవాఁడై వాని

---

* మానవుఁ డాచరింపవలసిన సమస్తపుణ్యకార్యములలోను సప్తసంతానము లనునవి యత్యంతప్రాముఖ్యము లైన వని పెక్కుగ్రంథము లందుఁ జెప్పఁబడి యున్నవి. సప్తసంతానము లనఁగా—

క॥ "తనయుఁడు చెఱువున్ను గావ్యం
బు నిధానము గుడి వనంబు । భూదేవస్థా
పనమును నను నియ్యెడును
జను శాస్త్రము లందు సప్త । సంతతు లనఁగన్."

ఈ సంతానము లేడింటిలోఁ గావ్యము శాశ్వతమై యాచంద్రార్కము విరాజిల్లుచుండు ననియు నవ్వెంతకాలమున నెవ్వని కీర్తిచంద్రిక లీ యిహలోకమున విరాజిల్లుచుండునో యాతఁ డన్ని దేవతాయుగములు దేవతా సభ యగు సుధర్మయందు విలసిల్లుచుండు ననియుఁ బలుగ్రంథము లందు వక్కాణింపఁబడి యున్నది. ఎట్లన—

క॥ ధర్మములలోన నుత్తమ
ధర్మము గావ్యము నిజంబు । ధర నెవ్వని కా
ధర్మము చేకుఱు నతఁడు ను
ధర్మను వసియించుఁ బెక్కు । దైవతయుగముల్.

(అప్పకవి)

నెల్ల నిర్వర్తించినట్లు వీని శాసనములం బట్టి గ్రహింప దగి యున్నది.

మఱియును నీ సప్తసంతతులలోఁ గృతిస్వీకారమె యుత్తమోత్తమ మనియు, దీనిచే నుభయవంశము లందును (తల్లివైపును దండ్రివైపును) నూటొక్కతరముల వారిని నరకమునుండి తప్పించి సద్గతి గలిగించుననియుఁ జెప్పఁబడి యున్నది. లక్షణశాస్త్రమగు నప్పకవీయములో నిట్లు గలదు.—

తే॥ గీ॥ "దుష్కృతము లెన్ని చేసినఁ దుదిని సప్త
సంతతులలోన నొక్కటి సలుపు నేని
కుతుకమునఁ దన నూటొక్క కులము వారి
నరకములఁ బాపి ముక్తికి నడుపు నిదియు
నెగడుఁ గావునఁ గావ్య మన్నిటికిఁ దొడవు."

ఎట్టి పాపాత్ముఁ డైనను నీ సప్తసంతానములలో ముఖ్య మైన దగు కృతిస్వీకారము గావించుకొనఁ గలిగ నేని యతఁడు పరమపావనుఁ డై స్వర్గలోకసుఖముల ననుభవింపఁ గలఁ డని చెప్పఁబడి యున్నది. ఎట్లన.—

క॥ "పురివలద నీరు గోదా
వరిని గలసి యోగ్య మైన వడువునఁ గడు దు
శ్చరితుం డైనను గావ్యాం
తరమునఁ జెప్పఁబడి పావన చరిత్రుఁ డగున్.

క॥ క్షితి నెవ్వనినామము స
త్కృతి నెన్నిదినంబు లుండు నది వినా పుణ్య
వ్రతుఁ డంతకాల ముండును
ధృతి నింద్రద్యుమ్ను నునికి దృష్టాంతముగన్."

(అప్పకవీయము)

విఖ్యాతయశుఁ డైన నందివర్మమహారాజు క్రీ॥ శ॥ 1102 వ సంవత్సరప్రాంతమున సఖండైశ్వర్యముతోఁ దుల

మఱియుఁ బైన జెప్పఁబడిన సప్తసంతానములలోఁ గృతియె ముఖ్య మైన దనుటకుఁ బెక్కు గ్రంథంబు లందుఁ దద్విశేష మిట్లు ప్రశంసింపఁబడి యున్నది.

గీ॥ "సప్తసంతానములలోఁ బ్రశస్తిఁ గాంచి
ఖిలముగా కుండునది ధాత్రి కృతియెఁ గాన
కృతి రచింపుము మాకు శిరీషకుసుమ
పేశలసుధామయోక్తులఁ బెద్దనార్య."

(మనుచరిత్ర)

గీ॥ తరు తటా కాది సంతతుల్ ధరణి నెచట
నిలిపి రచట నె యుండు వానికిని గృతిము
ఖంబునన్ విశ్వవిఖ్యాతిఁ గాంచుఁ గృతియె
సంతతివతంస మది మాకు సంఘటింపు॥

(వసుచరిత్ర)

గీ॥ ధార్మికులలోనఁ గృతిపతి ధన్యుఁ డతని
కీర్తి గంగ తెఱంగునఁ గ్రీడ సేయు
ముజ్జగంబుల తరుసరోముఖ్యవివిధ
సంతతుల కంటెఁ గృతి మహాశాశ్వతంబు.

దూఁగి యనేక భూదానాదులఁ గావించి చిరస్మరణీయ కీర్తికాయుఁ డయి విలసిల్లెను.

క॥ గండి తెగి చెఱువు పాడగు
ఖండింప నశించు వనము ♦ ఘనవృష్టిమరు
త్తాండవముల గుడి గూలు న
ఖండిత మై కావ్య మమరు ♦ గలకాలంబుల్॥
(రామ విలాసము)

సీ॥ రామాయణము కవి ♦ రచియించుటనె కదా
రఘువంశవిఖ్యాతి ♦ రహి వహించె
భారతంబును వ్యాస ♦ భట్టారకుఁడు సెప్పఁ
బాండుసూను చరిత్ర ♦ పరిఢవిల్లె
కాళిదాసుండు స ♦ త్కవితఁజేర్చుటఁ గదా
భోజరాజచరిత్ర ♦ భువిని నిలచె
పెద్దనార్యుఁడు కృతిఁ ♦ జెంపుఁ జూపుటఁ గదా
దేవరాయచరిత్ర ♦ తేజరిల్లె
గీ॥ గాన నీరీతి సత్కృతి♦కర్త భర్త
ధరణి వెలయుదు రాచంద్ర♦తారకముగఁ
గృతి యనఁగ ధర శాశ్వత ♦ కీర్తిదనువు
గనుకఁ గృతి నొందవలయు భూ♦కాంతుఁ డెపుడు॥
(రామకృష్ణార్జునరూప నారాయణీయము)

—* అల్లుంతియువాళత్తి దేవరాజు *—

ఇతఁడు క్రీ॥ శ॥ 1182 వ సంవత్సరమం దుండిన

సీ॥ గండి తెగుటనో స♦కాలానుగుణ్యావ
ర్షప్రాప్తి లేమినో ♦ సరసు లింకు
చోరనిరంకుశ♦క్షోణీశ దుర్వ్యయ
త్నంబుల ధననిధుల్ ♦ నాశ మగును
భూరినిదాఘాత♦పోరుతీక్ష్ణత చేత
వరభూరుహాలోపేత♦వనము లెండు
ఉర్వి నపాత్రున ♦ కొనరింపఁబడిన బ్ర
హ్మస్థాపనం బెన్న ♦ వ్యర్థ మగును
గీ॥ ఉరుతరానిలోద్ధతి గుడుల్ ♦ విరిసి కూలు
కొడుకు దుశ్శీలుఁ డైనచో ♦ గోడు గూర్చు
గాన నాచంద్రతారభా♦స్కరము వెలుగు
సత్కృతియె వతంసము సప్త ♦ సంతతులను.
(కొండవీటి విజయము)

ఇట్లు సమస్తగ్రంథము లందును గృతిమాహాత్మ్యము వర్ణింపఁబడి యున్నది. ఇందుచేఁ గవులకుఁ బూర్వప్రభువులు రత్నహారములు, గుఱ్ఱములు, నేనుగులు నగ్రహారములునిచ్చి ప్రోత్సహించి యుత్తమగ్రంథంబుల వ్రాయించి

పల్లవరాజు. వీనిశాసనములు నెల్లూరుసీమలోఁ బెక్కులు గనఁబడినవి. అం దీతఁడు విశేష భూదానములఁ గావించిన

కృతు లందు చుండిరి. భట్టుమూర్తి దాను సత్కరింపఁబడినవిధము వసు చరిత్రయం దీరీతి గలదు.

శా॥ శ్రీరామక్షితిపుల్ మదగ్రజు జయశ్రీలోలు నానాకళా
పారీణుల్ బహుసంస్కృతాంధ్రకృతులన్ బల్మాఱు మెప్పించి త
త్కారుణ్యంబున రత్నహారహయ వేదండాగ్రహారాది స
త్కారం బందితి రామభూషణకవీ దన్యుండ వీ వన్నిటన్!

ఇట్టికృతు లందు ఛందోదోష మున్న యెడఁ గృతిభర్తకు గీడు వాటిల్లు ననియు శ్రీకారములోఁ గూడిన మగణ మాదిఁ గల పద్యము గ్రంథారంభమునఁ జెప్పఁబడినచో నది సమస్తదోషముల నడఁగించు ననియు లక్షణశాస్త్రములం దీరీతి గలదు.

గీ॥ వేదముల కెల్ల నోంకార మాది యైన
కరణిఁ గృతులకు నెల్ల శ్రీకార మాది
గాఁగ గవివరు లెల్లను దానిఁ దక్క
నితరవర్ణంబు నిడరు సత్కృతుల మొదల.

క॥ పదపడి శ్రీకారము కృతి
మొదల నిలిచి దోషపుంజము నడంచి శుభం
బొదవించుఁ బరుస మినుమును
గదిసి సువర్ణంబు సేయు కరణిన్ ధరణిన్.

ట్లును జాల దేవళములసంస్కరించి యుద్ధరించినట్లును నగ్రహారముల నెలకొల్పినట్లును గలదు.

గండవరము గ్రామములోని శాసనములోఁ దాను పల్లవుఁడ నని చెప్పికొని యుండెను. ఈ రాజు స్వతంత్రుఁడు గాక తెలుఁగు చోడరాజుల క్రింద సామంతుఁడుగ నుండి యుండ వచ్చునని కొంద ఱూహించిరి. 1792

అభిదేవమతిదేవ మహారాజు వీనిశాసనములలో దన్నుగుఱించి తాను బల్లవుఁడననియు, భారద్వాజగోత్రుఁడ

పరుసవేదిని సోకిన యినుము బంగార మగు నట్లు సమస్తదోషములును శ్రీకారప్రభావముచే నడఁగు నని చెప్పఁబడి యుండుటచే గ్రంథారంభ మందు శ్రీకారము గల పద్యములను వ్రాయుదురు.

కృతులం దిట్టి ప్రభావ ముండుటచే శాస్త్రపరిచయముగల కీర్తికాము లెల్లరును గవుల నాదరించి యుత్తమగ్రంథంబుల వ్రాయించి కృతు లందుచు శాశ్వతకీర్తి విరాజితులగుచుందురు. ఐహికాముష్మిక సాధకం బైనయీకృతిస్వీకారాభిలాషమూలమున భాషాభివృద్ధియగుచు లోకంబునకు మహోపకారము గలుగుచుండును. కాశీ రామేశ్వరాది యాత్రలుసల్పుచు శాస్త్రోక్త ధర్మంబు లందు విశ్వాసము గల మహనీయు లెల్లరుఁ గృతిస్వీకారము వలన నీ లోకమున నాచంద్రార్క విరాజితకీర్తి ధనంబును, బరలోకమున శాశ్వతానంద సుఖములను బడయ గలుగు న ట్లుత్తమ గ్రంథముల వెలయించెదరు గాత.

ననియుఁ జెప్పికొని యుండెను. ఇతఁడును దదితరులవలె ముక్కంటికాడువెట్టి వంశజుఁడై కంచిలోని కామకుట్యాంబికకుఁ బాదభక్తుఁడై యుండెను. ఇతఁడును ననేకాగ్రహార భూదానాదులఁ గావించి యుండెను. వీని శాసనములంబట్టి యితఁడు క్రీ॥ శ॥ 1218వ సంవత్సర ప్రాంతమునం దుండెను.

—* ఇమ్మడి దేవ మహారాజు *—

ఇతఁడు భీమరాజునకును సిరియాదేవికిని జన్మించి క్రీ॥ శ॥ 1268వ సంవత్సర ప్రాంతముననున్న యొక సామంత రాజు. ఇతఁడు శ్రీశైలమునకుఁ దూర్పుభాగమున డెబ్బది యగ్రహారములను నెలకొల్పి మహాభక్తాగ్రగణ్యుఁడై పెక్కు ధర్మకార్యము లాచరించినట్లు వీని యగ్రహార సంఖ్యయె తెలుపుచున్నది.

తన తల్లిదండ్రుల యాముష్మికసుఖంబులకై నాగలావరమునం దితఁడొక దేవాలయమును నిర్మించి యందు శ్రీ చెన్నకేశవ పెరుమాళ్లను బ్రతిష్ఠించెను. ఈ స్వామి పూజా కైంకర్యాదులకై శ్రీరంగ భట్టుకొడుకైన పెరుమాడి నంబిని నియమించి గొప్ప భూదానమును గావించియుండెను.

—* మహారాజసింహుఁడు *—

ఈ రాజు మహాదాతయు, మిక్కిలి ప్రసిద్ధుఁడు నైనటుల దెలియుచున్నది. వీని దానశాసనములు క్రీ॥ శ॥ 1243 మొదలు 1279 వఱకుఁ గనఁబడుచునే యుండెనఁట. ఈ శాసనములు కందనోలనఁబడు కర్నూలు మండలములోఁ గల త్రిపురాంతకమునందును, గోదావరి జిల్లాలోని ద్రాక్షారామమునందును గనఁబడుటచేత నితఁడీ తెలుఁగు దేశమం దున్న సామంతప్రభువో లేక కాకతీయులతో స్వసైన్యములఁ గూర్చికొని పోరాడుచు వచ్చిన స్వతంత్రుఁడో యూహింపఁ దగిన కారణములు గానరాకుండెను.

ఎట్లయిన నేమి, పదుమూడవ శతాబ్దాంతము నుండి పల్లవరాజ్య భాస్కరు డస్తమింపఁ దొడంగెను. పరరాజ కీర్తిచంద్రికలు ప్రకాశింప నారంభించెను. అయినను నం దందు మన పల్లవరాజ్యచిహ్నతారకలు మిణుకుమిణుకు మనుచుఁ దమ కాంతుల నీనుచునే యుండెను.

నాఁటినుండి నేఁటి దనుక స్వతంత్రులుగనో, సామంతులుగనో తుదకు జమీపాలకులుగను యుండి మన ప్రస్తుత హూణప్రభుత్వమువారిచేఁ గూడ నాదరింపఁబడుచు గౌరవ

భావములోఁ జూడఁబడుచున్నవారిని గుఱించి రాఁబోవు ప్రకరణమున వివరింపఁబోవుచుఁ బ్రకృతమున నీ పూర్వ పల్లవ రాజులకు ద్రవిడాంధ్ర దేశములలో రాజధానీనగరములుగ నుండిన కాంచీపురము వేంగి యను వానిగుఱించి యించుక చదువరుల కెఱింగించుట యప్రస్తుతము గాదని తలంచి యట్లు చేసెదను.

—* కాంచీ పట్నము. *—

పల్లవులచేఁ బాలింపఁబడిన దక్షిణదేశములోఁ గొంత భాగమునకు బూర్వము తొండైమండలమని పేరుగలదు. దీనికి నుత్తరమునఁ దిరుపతి కాళహస్తి పర్వతములును, దక్షిణమునఁ బాలేఱును, బడమట ఘాట్టు లనఁగా గట్టులును నెల్లలుగాఁ దొండై మండల శతకమునందును, మఱియొక శతకములో నుత్తరమున వేంగడమును (తిరుపతి) దక్షిణమున పినాగై యను నదియుఁ దూర్పున సముద్రమును బడమటఁ దూర్పు కనుమలనియు వర్ణింపఁబడియుండెను. తొండైమండల మన దండక నాడుయొక్క రూపాంతరమై యుండుననియు, నిదియె సంస్కృతమున దండకారణ్య మనఁబడునది యనియుఁ జెప్పుదురు.

ఈమండలమునకు రాజధానీనగరముగఁ గాంచీనగరమును నియమించుకొని పల్లవరాజులు పెక్కు శతాబ్దములు పరిపాలించిరి. ఇందు ముఖ్యముగఁ బల్లవరాజులచేఁ బెక్కు దేవాలయములు గట్టింపఁబడెను. వానిలోఁ గైలాసనాథ దేవాలయమును, మఱికొన్ని దేవళములును సత్యున్నతములై యపూర్వవైభవముతో నలరారుచుండును. ఈదేవాలయప్రాకార గోపురాదులందనేక దానశాసనములు గలిగి యుండుటను చరిత్రరచన కెంతయో సహకారములైనవి. నేటికిని నందుఁగల పల్లిగోపుర మనునది మిక్కిలి యౌన్నత్యముగలిగి తన శిల్పకళానైపుణ్యముచేఁ జూచువారల కచ్చెరువును గలిగించు చుండును.

ఇందుఁ బెక్కు శిలామంటపములును, సత్రశాలలును గలిగి విరాజిల్లుచున్నది. మఱియుఁ గాంచీపురము దక్షిణదేశమందుఁగల పుణ్యస్థలములలో ముఖ్యమైనది యై యేటేటఁ బెక్కు వేలమంది యాత్రికులచే సందర్శింపఁ బడుచున్నది. మఱియు నిచట జరుగు వరదరాజస్వామివారి యుత్సవ మత్యంత వైభవముతోఁ గూడినది యై యుండును.

విశ్వబ్రాహ్మణుల యిష్టదైవ మగు కామాక్షి దేవాలయ మొండిందుఁ గలదు. ఈయాలయమునకు సమీపముననే యిం కొల్లు కామాక్షమ్మ యను నామెచేఁ దనభర్త జీవితాంతమునఁ

దనవశముచేసి యుంచిన యేఁబదివేల రూప్యములను వెచ్చించి యొకగొప్ప సత్రమును నిర్మించెను. ఇందు యాత్రికులకుఁ దగు వసతులు గలిగి మిక్కిలి సౌఖ్యకరముగ నుండును.

కాంచీనగరము పల్లవచరిత్రకు సంబంధించిన పెక్కు శిలాశాసనములను శిల్పకళానైపుణ్యమును గలిగి విరాజిల్లుచుండును. భక్తాగ్రేసరుల యుల్లంబు లుల్లసిల్లఁజేయ ననేక మహోన్నతదేవాలయగోపురప్రాకారాదులు గలిగి దీపించుచుండును. యాత్రికుల కన్నుల పండువు సేయు నుత్సవాదులచే నిరంతరశోభాయమానముగ నుండును.

—* వేంగీపురము *—

వేంగీపురమునుగుఱించి మ॥ రా॥ శ్రీ॥ చి. వీరభద్రరావుగారి యాంధ్రదేశకథాసంగ్రహమున స్పష్టముగ వర్ణింపఁబడి యుండుటచే నాభాగమె యిందుఁ బొందుపఱచెద:—"వేంగిదేశమునకు ముఖ్య పట్టణముగా నుండిన వేంగీపురము కృష్ణామండలములోని యేలూరునకు నుత్తరమున నెనిమిదిమైళ్ల దూరమున నుండెడిది. ఆ స్థానమునం దిపుడు పెదవేఁగి చినవేఁగియను పల్లెలు మాత్రము గలవు. వీనికి దక్షిణముగ నైదుమైళ్ల దూరమున

దెందులూరను గ్రామము గలదు. ఈ గ్రామమునకు గంగనగూడెము, సేనగూడెము మొదలగు సివారుపాలెములు చుట్టును నున్నవి. ఇవి యన్నియుం గలిసి యొక మహాపట్టణముగా నుండి వేంగీపుర మని పిలువంబడుచుండును. ఈ ప్రదేశమునందు శిథిలమై పోయిన శివాలయములు పెక్కులు గలవు. మఱియును విఘ్నేశ్వరుని యొక్క విగ్రహములు నాలుగు దెందులూరునకు దక్షిణముగా నున్న చెఱువు సమీపమున నుండి యున్నవి. వానిలో నొకటి మిక్కిలి పెద్దదిగా నున్నది. ఈ గ్రామమునకుఁ దూర్పు ప్రక్కను భీమలింగముదిబ్బ యను పేరు గల యెత్తయిన యొక పాటిమట్టి దిబ్బ గలదు. దానికి నుత్తరముగ పూఁకమ్మ చెఱువును దాని నడుమ నొక మట్టిదిబ్బయు, దానిపై రెండు రాతినందులును గలవు. ఈ గ్రామమునకుఁ బడమరగా నొక చెఱువు గలదు. దానిని నారికేళవారి చెఱువని చెప్పుదురు. దానిగట్టుపైని రెండు శిలాశాసనములు నిలువుగాను, మఱిరెండు సాఁగిలంబడియు నుండెను. పెదవేఁగికిని చినవేఁగికిని నడుమ మఱియొక మంటిదిబ్బ గలదు. వీని నన్నిటిని బరిశోధించి చూడఁగా వేంగీపురము మిక్కిలి యున్నతస్థితియం దుండిన పూర్వకాలమున నొక యందమైన మహానగరముగ నుండె ననుటకు సందియము లేదు. ఇచ్చటి దేవాలయముల యొక్క రాలను

దురకలు గొనిపోయి యేలూరులోని కోటను గట్టిరని తెలియుచున్నది. వేంగీపుర మనియెడి మహానగర మొకటి యిక్కడనుండెనా యని కొందఱు సంశయించుచుండిరి, గాని విజయదేవవర్మ యొక్కయు, విజయనందివర్మ యొక్కయు శాసనము లాసంశయమును నివారించినవి. మఱియును దండి యను మహాకవి కొల్లేరును వర్ణింపుచు దానికి ననతిదూరముగా నుండిన యీ వేంగీపురమునె యాంధ్రనగరి యని పిలిచియున్నాఁడు. విజయదేవవర్మ విజయనందివర్మ శాసనములలో నుదహరింపఁబడిన చిత్రరథస్వామి దేవాలయ మిప్పటికిని నిలచియుండి యాపేరుతోనె పిలువంబడుచున్నది."

ఇట్టివర్ణనలచే నుతికెక్కిన కాంచీపుర వేంగీపురములు రాజధానీనగరములు గాఁగాఁ బల్లవులు ద్రవిడాంధ్రదేశములను మహోన్నతవైభవమునఁ బెక్కు శతాబ్దములు పరిపాలించి తమ కీర్తిచిహ్నములుగ ననేకజయస్తంభముల నెలకొల్పి చిరస్మరణీయులైరి. దక్షిణదేశమునఁ గల యనేక దేవళములు నేఁ యత్యద్భుతశిల్పకళాచాతుర్యముచే మిక్కిలి మనోహరములై వెలయుచున్నవి. ఈదేశములలోఁ గొన్ని కొండలను దొలిపించి నిర్మింపఁబడిన యాలయములు దమ పనితనముచే మిక్కిలి యాశ్చర్యమును గలిగించునవి యై యాత్రికజనానందకరములై యున్నవి. ఇవియన్నియుఁ బల్లవరాజులచే వెలయింపఁ బడినవియె.

—*శిల్పకళ*—

విశేష విమర్శనము జేసిన పిమ్మటఁ జిత్రకారులు పల్లవుల దేవాలయ శిల్పవిశేషమును గుఱించి చతుర్విధములైన భేదములు గలవని వివరించియుండిరి. అందు క్రీ॥ శ॥ 610 మొదలు 640 వఱకుఁ బాలించిన మహేంద్రవర్మ పద్ధతి యొకటి క్రీ॥ శ॥ 640 మొదలు 674 వఱకుఁ బాలించిన మామల్లుని (మహామల్లుని) పద్ధతి యింకొకటి. 674 మొదలు 800 వఱకు నుండిన రాజసింహునిపద్ధతి వేఱొకటి. 800 మొదలు 900 వఱకు నపరాజితుని కాలములో నేర్పడినపద్ధతి మఱియొకటి. ఇట్లు నాలుగువిధములుగ దేవాలయనిర్మాణవిధానములం గూర్చి చెప్పుచుండిరి.

తంజావూరు పుదుకోటలమధ్యఁ గల సీమలందుఁ బాండ్యచోళరాజుల యాధిక్యతచే జరిగియుండిన ముత్తరాయలకాలమందిట్టి శిల్పనైపుణ్యము గానరాక కేవలము కంచి రాజధానిగా గల దొండైమండలమునందే కానవచ్చు నీశిల్పవైభవము మిక్కిలి

ప్రశంసనీయముగ నుండె నని యెంచఁబడుచుండెను. వల్లం, మహేంద్రవాడి, తలవానూరు, శియమంగలము, పల్లవరం, అను నగరరాజములయందు వెలయుచున్న దేవళములు సింహవిష్ణుని కుమారుఁడైన మహేంద్రవర్మచే గట్టింపఁబడినఁ వని మతవిలాపప్రహసనాది గ్రంథాములచేఁ దెలియఁబడు చున్నది.

ఈ దేవళము లన్నియుఁ దొండైమండల మందె గలవు. ఇవి గుంద్రని లింగములను, ప్రత్యేకపద్ధతులు గలిగిన ద్వారపాలురనుఁ ద్వారములపైఁ జెక్కింపఁబడిన జంటతోరణములను బలకలు దీర్పఁబడిన స్తంభములను గలిగియుండెను. శిలల యందు మిక్కిలి సుందరములైనట్టియు సద్దమువలెఁ దళతళలాడునట్లు నునుపుజేయఁబడినట్టియు శిలావిగ్రహములు గలిగి హైందవశిల్పకళాచాతుర్యమును జాటు చుండెను.

రాజసింహునికాలములోఁగట్టింపఁబడినదేవాలయములలో గొండలనుండి తొలిపింపఁబడినవి మిక్కిలి యరుదుగ నుండెను. చాలవఱకుఁ బెద్దపెద్ద ఱాలొకదానిపై నొకటి జేర్పఁబడి కట్టఁబడియుండెను. సోమస్కంథవిగ్రహమునకు ముందొక విధముగాఁ జెక్కింపఁబడిన లింగములు గలవు. ఇందలి తోరణ మొక్క వరుసయె కలిగియుండెను.

మహాబలిపుర మందుఁ గల గుహాలయములును ప్రాతి

రథములును గొన్ని ప్రథమ నరసింహవర్మచేఁ బ్రారంభింపఁబడి ప్రథమ పరమేశ్వరవర్మ కాలమున సంపూర్తి చెందెను. కాని యింకను గొన్ని యసంపూర్తిగ నున్నవియును గలవు. ఇందలి యాలయములందుఁ గల ద్వారపాలురు మహేంద్రవర్మచేఁ జెక్కింపఁబడిన రీతిఁగాక వేఱువిధముగ నుండెను. స్తంభములపై సింహములు గూడఁ జెక్కింపఁబడియుండెను. మహాబలిపుర మందు నిట్టి గలవు. ఇందలి మండపములును దదితరవిగ్రహములును మిక్కిలి సుందరముగ నుండెను.

రాజసింహుని కాలమునాడు గట్టింపఁబడిన దేవళము లింకొక పద్ధతిని గలిగియుండెను. ఇందలి సింహవిగ్రహములు వేఱొక రీతిగానుండెను. తోరణ మొంటివరుసగనె యుండెను. సోమస్కంద విగ్రహమునకు ముందుఁ గొన్ని లింగములుంచఁబడెను. కొండలనుండి తొలచి నిర్మింపఁబడిన గుహాలయములు మిక్కిలి యరుదుగ నుండెను. ఇవి యన్నియు ఱాలు జేర్చి కట్టబడినవియె. వీనియందలి పనితనమును మిక్కిలి యద్భుతముగ నుండెను.

ప్రథమ నరసింహవర్మ మహారాజుచేఁ గట్టింపఁబడిన యైరావతేశ్వరాలయమను నది యొకటి కైలాసనాథాలయము మనునది మఱియొకటి కాంచీపురమునందు గలవు. పనామములై

యందొకటుండెను మహాబలిపురమందు పోరుకోవెల (shore temple) యనునది యింకొకటియుఁ గలదు. వీని పనితన మెల్ల మిక్కిలి చక్కగ నుండును.

ఐరావతేశ్వరాలయము మిండ్లపడుమను గాకేశ్వరాలయ మున కెదుటఁ గలదు. ఇందనేక శాసనములును గలవు.

ప్రథమ పరమేశ్వరవర్మ తిరువాడివద్ద వీరధనేశ్వరాల యమును గాంచీపురమున వైకుంఠ పెరుమాళ్ల కోవెలను గట్టించెను.

ఇందలి శిల్పనైపుణ్యమును జూచి తీరవలసినదియె గాని వ్రాయుటకుమాత్రముసాధ్యము గాదు. నరసింహవర్మ పల్లవ మల్లుఁడు కాంచీపురమున మాతంగేశ్వరాలయమును ముక్తేశ్వ రాలయమును గూడఁ గట్టించెను.

దంతివర్మ యెనిమిదవ శతాబ్దమునఁ గట్టించిన కురము గ్రామ మందలి దేవళము మిక్కిలి విచిత్రశిల్ప కళానైపుణ్య ముచే విరాజిల్లు చుండెను.

అపరాజితవర్మ కాలమునఁ గట్టింపఁబడిన యాలయ ములు మ అనేకవిధముగ నుండెను. ద్వారపాలురు చతుర్బా హువులఁ గలిగియుండిరి. పూర్వకాల పల్లవరాజులచేఁ గట్టింపఁ

బడిన దేవళములకును నపరాజితవర్మచేఁ గట్టింపఁబడిన దేవళ ములకును జాలభేదము గలదు. స్తంభములపై సింహవిగ్రహ ములు చెక్కింపఁబడి యుండలేదు. అపరాజితవర్మ కాలము లోన తిరుత్తానియందు వీరధనేశ్వరాలయ మొండు గట్టింపఁ బడెను. ఇదియు మిక్కిలి యందముగ నుండును.

శివస్కందవర్మకాలము నాఁటి శిల్పకళ బౌద్ధ శిల్ప సాదృశ్యము గలిగి యాచారములందు హైందవ పద్ధతులఁ బోలి యుండె ననియుఁ బనితనము మాత్ర మైరోపీయ నైపుణ్య ముతో విరాజిల్లుచుండె ననియు నొక విదేశచరిత్రకారుఁడు వక్కాణించి యుండెను. మఱియు నితఁడు నాగరికప్రపంచమం దంతయు రోమునయొక్క శిల్ప నైపుణ్యము వ్యాపించి యుండె ననియు హిందూదేశమందును ననేకవిధముల రోముదేశశిల్ప కళ విస్తరించె ననియు నుడివి యందలి మన హైందవశిల్పమున కచ్చెరు వంది తమ దేశ విద్యావిధానముతోఁ బోల్చికొనెను; కాని మన హైందవశిల్పకళానైపుణ్య మత్యద్భుత మైన దై విదేశీయులకును నివ్వెఱపాటు గలిగింపఁగలిగినది యై యుండె నని శ్లాఘింపఁ దగి యున్నది.

అమరావతి యందలి శ్వేతశిలాస్థూపవిధానమును నాగ్రాయందలి యశోకుని లోహస్తంభవిధానమును నెవ్వరికి నబ్బుర మొసఁగ కుండును!

బెజవాడకు సమీపమునఁ గల యుండవల్లిలోని గుహాలయ మెంతయు యద్భుతముగ నుండెను. ఇట్లే కాంచీపురమునందలి శిల్పచాతుర్యమును జూడ మిక్కిలి సుందరముగ నుండెను. ఇట్టి యద్భుతకళ నాచంద్రార్కము వెలయించి పల్లవరాజులు యశస్కాయు లైరి. ఈ విధముగ మహావైభవమున దేశపాలన మొనరించి విధివశముచేఁ జోళుల చేతను, పాండ్యుల చేతను జయింపఁబడి పల్లవరాజులు నామమాత్రావశిష్టు లై యుం దందు స్వల్పరాజ్యములను స్వతంత్రులుగనో, సమయము గానియప్పుడు సామంతులుగను యుండి దక్షిణదేశమున విదేశపరిపాలనారంభకాలమువఱకు నుండినట్లు పెక్కు గ్రంథనిదర్శనములు గలవు. కావునఁ జరమదశలోని పల్లవపరిపాలనమును గుఱించి రాఁబోవు ప్రకరణమున నించుక వివరించెద.

చతుర్థ ప్రకరణము.

—* చరమదశ *—

పాండ్య చోళ కేరళ ప్రభువులచేఁ దమ రాజ్యమును గోలుపోయిన పిమ్మటఁ గూడ నందందుఁ గొందఱు పల్లవ ప్రముఖులు దేశపరిపాలనోద్యోగంబు నెఱపుచునే యుండిరని మన మిదివఱకె చదివియుంటిమిగదా? ఇట్టి చరమదశయందలి పల్లవుల రాజ్యవ్యవస్థను గుఱించి కొందఱు విదేశచరిత్రకారులు చక్కఁగఁ దెలిపియున్నారు.

సింహళద్వీప మధ్యభాగమున కీశాన్యదిశను దిరుక్కాణామలై (త్రికోణపర్వతము) యను బర్వతముయొక్క పార్శ్వమున నున్న యొకభాగమునకు వన్నిమండల మని పేరుగలదు. వహ్నికులస్థులచేఁ బరిపాలింపఁ బడినదగుటచే దీనికీ పేరు వచ్చెననుట స్పష్టము.

ఈ వన్నిమండల మొకప్పుడు స్వదేశరాజులైన ‘వన్నియుల’ చేతను, ‘వన్నిచ్చి’ లనుబిరుదునామము గల వన్ని

యరాజకాంతలచేతను బరిపాలింపఁబడు చుండెను. వీరు ప్రప్రథమమున జాఫ్నా మలబారు రాజులకును వీరికిఁ బూర్వ ముండిన కొండిరాజులకును గప్పము గట్టుచుండినను గాలక్రమమున వీరికిఁ బిమ్మట రాజ్యపాలకు లైన వారికిమాత్ర మట్లు కప్పము గట్టక స్వతంత్రు లై చిరకాలము పాలించిరి.

మొట్టమొదట బుడతకీచు లనఁ బడు పోర్చుగీసువారు జాఫ్నాదేశమును బట్టుకొని స్వాధీన మొనరించుకొనిరి. వీరు (పోర్చుగీసువారు) వన్నియదేశమునకుఁ బేరునకు మాత్రము రాజులుగ నుండినను వీరి పరిపాలనము సముద్రప్రాంతమును దాటి మఱియెన్నడును విస్తరించి యుండ లేదు. వన్నియవీరు లెడతెగని పోరాటములచే విశ్రాంతి నెఱుంగకుండి రందున వీరిపై నెన్నడును దమయధికారమును నెలకొల్పి యుండ లేదు.

ఈ పోర్చుగీసుల యనంతరమున డచ్చి వారును దమ యధికారమును స్థాపింప నెంచిరి; కాని సమరాభిముఖు లయ్యును గొన్ని సామజములను గప్పముగఁ గొనుటతో మాత్రమె తృప్తి నొందవలసిన వార లైరి.

కాని 1782 వ సంవత్సరమున డచ్చివారు ప్రబల ప్రయత్న మొనరించి వన్నియుల నన్నివైపులను నోడించి వారి దేశములను స్వాధీనపఱచుకొని నట్లు పరిణమింపఁ జేసిరి. ఈపో

రాటమున 'వన్నిచ్చి మెరియా సెంబత్తి' యను వహ్నికుల రాణి మిక్కిలి ధైర్యసాహసములతోఁ బోరాడెను; కాని విదేశీయుల యాయుధవిధానముచేఁ దుదకు బంధీకృతురాలు గావలసి వచ్చెను. అయిన నీమె యీసంగరమునఁ బ్రదర్శించిన ధైర్యశౌర్యవిక్రమాదులు చరిత్రప్రసిద్ధంబు లై యుండెను.

ఇట్లు డచ్చివారు దాము జయించిన రాజ్యముల యందుఁ దద్రక్షణార్థ మై తూర్పు సముద్రతీరమునందు 'ముల్లిటివా' యను బట్టణమున నొక బలిష్ఠ మగుఁ గోటను గట్టిరి. కాని వన్నిదేశ మప్పటికె దైన్యస్థితిలో నుండి నిర్మానుష్యముగా నుండెను. కావున వీరి కీవిజయ మంతగాఁ బ్రయోజనకారి గాకపోయెను. అందలి జనులును నీ నూతనవిదేశీయప్రభుత్వమునకు సైపక వ్యవసాయాది వృత్తుల బరిత్యజించి భిల్లులను గలసి దారిదోపుడుగాండ్రయి యాదీవి కిరుపార్శ్వములఁ గలసముద్ర తీర మందలి సేద్యభూములపైఁ బడి దోఁచుకొన సాఁగిరి. మఱియు మూనారు, ట్రింకోమలీ దేశవాసు లగు డచ్చి వారితో దోపిడియుద్ధము జరిగించుచుండిరి. జాఫ్నాద్వీప కల్పమునందుఁగూడ వీరు ప్రవేశించుటచే నచ్చటను గొన్ని కోటలఁ గట్టిరి. తరువాత సింహళము బ్రిటీషువారి పరిపాలనమునకు వచ్చిన పిమ్మటఁగూడ నీదేశస్థితి యిటులనె యుండెను.

'నివెరకులార్యా జిల్లాప్రాంతమునఁ బ్రముఖుఁడగు పండారవన్నియుఁ డనఁబడు కొండిరాజుతో 1803 వ సంవత్సరమున బ్రిటిషువారు దలపడినపుడు సంపూర్ణపరాజితు లైరి. ఆరాజు ట్రింకోమలీ యఖాతసమీపమున నుండు కాట్టియారు' ను నాక్రమించుకొని మొల్లైద్వీపముయొక్క కోటయందలి రక్షకసైన్యమును వెడలఁగొట్టి యాకోటను బట్టుకొనెను. అప్పు డందలి బ్రిటిషు సేనానాయకుఁడును మఱికొందఱు సిపాయిలును నొక చేపలపడవలోఁ బడి తప్పించుకొని జాఫ్నాకుఁ బాఱిపోయిరి.

అప్పుడు వీరికి (వన్నియులకు) కుదివిల్ చెఱువుచెంత నొక వరిచేలోఁ బాతుకొనియున్న కొన్ని యనుపయోగ శతఘ్నులు దప్ప మఱేమియుఁ జిక్కలేదు. అయినను వీరి కీవిజయము స్థిరముగ దక్కక కొలఁదికాలములోనె తెరమగొట్టఁబడిరి. కోట లన్నియు మఱల స్వాధీనములు దప్పిపోయెను.

ఇట్లు క్రమక్రమముగ వన్నియుల ప్రతాపాగ్ని చల్లారఁదొడఁగెను. ఈ యెడతెగని పోరాటములచే వన్నిదేశము పాడువడెను. వ్యవసాయము క్షీణించెను. పశువులు దస్కరింపఁబడెను. చెఱువులు సంస్కారహీనము లై బీడువడెను. ఇట్టి

విపత్తుల పాలై మిగిలిన వన్నియప్రజలు ఫలవంతములగు వన్నిదేశభూముల విడిచి వ్యవసాయాభిలాష గలిగి యుండినను సముద్రప్రాంత మందలి నిస్సారము లైన యిసుకపఱ్ఱలఁ జేరవలసిన వా రైరి.

ఈ విధముగ దక్షిణహిందూస్థానమున ము న్నొకప్పుడు మహోన్నతదశ వహించి ప్రజాపాలన మొనరించిన వహ్నికుల (పల్లవ) సంతతివారు విధివశంబునఁ దొల్లింటి రాజ్యైశ్వర్యములఁ గోలుపోయి కుక్షింభరత్వమున కై యూందండు సంచరింపుచు గాలము పుచ్చవలసినవా రైరి.

ఈ వహ్నికుల క్షత్రియులు మిగుల శూరశిఖామణులనుట కా ప్రాంతములవా రనేక గాథలఁ జెప్పుచుందురు. రివరెండు టెయిలర్ దొరవారు వ్రాసిన క్యాటలాగు రెయిసోన్ (Catalogue Raisome) అను గ్రంథముయొక్క 3వ భాగము 427 వ పుటయందుఁ 'తిరువిజేచురము' కోటలో రాజ్యము చేసిన కాండవరాయన్, చేతురాయన్, అను నిరువురు వన్నియరాజుల గుఱించి వ్రాసి యుండిరి. అందు కాండవరాయన్, చేతురాయన్ అనువార లుత్తర దక్షిణములు 1,141 అడుగుల వెడల్పును, దూర్పు పడమరలు 1200 అడుగుల నిడుపును గల యొకకోటను గట్టిరి. దాని

ప్రాకారము 30 అడుగుల వైశాల్యము గలదు. దానిచుట్టును గల యగడ్త 30 అడుగుల వెడల్పు గలిగియుండును. ఈ ప్రాకారము లోపల మఱియొక చిన్న కోటయు నందలి యొక కొండ శిఖరమున నొక నగరును నుండెను. ఇట్లత్యున్నత ప్రతాపమున రాజ్యపాలన మొనరించుచుఁ దాము కప్పము గట్టుచున్న రాజుల ధిక్కరించి కప్పములఁ గట్టుట మాని మిగులఁ బ్రసిద్ధులైరి. వీరిలోఁ గాండవరాయఁడు మిగుల శూరుఁడై యుండ వీని పాలిగాఁ డొకఁడు వీనిపై దండెత్తి వచ్చి గొప్ప యుద్ధమును జరిగించెను. ఈ యుద్ధమున వీని జయింపలేక మాయోపాయముచేఁ దన ప్రయత్నము నెఱవేర్చుకొనఁ దలఁచి కాండవరాయుని యుంపుడుకత్తె యగు 'కుప్పాచి' యను దాని సాహాయమున వాని శిరచ్ఛేదము గావించెను. అంత నీ సంగతిని వీని సోదరుఁడైన చేతురాయఁన్ విని మిగుల క్రోధోద్రేకమానసుఁడై 'కుప్పాచీ' ని దీని చెలికత్తెల నూర్వురను నొక చెరువుకడకుఁగొంపోయి యందు వారితలల నఱికి రక్తప్రవాహమును బ్రవహింపఁజేసి తన రోషానలంబును జల్లార్చుకొనెను. ఆ కారణముచే నీ చెఱువునకు "పిణయేరి" (శవముల చెఱువు) అనునామము గలిగెను.

ఇటులఁ బౌరుషమే ప్రధానముగాఁ గల యీ వన్నియులు రాజ్యపరిపాలకులై ప్రకృతమున నుండినట్లు పెక్కు

నిదర్శనములు గలవు. రామనాథపట్నము నందుఁ గనుఁగొనఁబడిన కొన్ని తామ్ర శిలాశాసనములందు వన్నియప్రభు వొకఁడు పదునెనిమిది దుర్గముల కధిపతియైనట్లును, మహమ్మదీయాక్రమణమునకు ముందు రామనాథపరిపాలకుఁడగు సేతుపతివలన జయింపఁబడినట్లును వ్రాయబడి యున్నది.

ఇట్లు దక్షిణహిందూస్థాన మంతయు వన్నియు లనఁబడు నగ్నికుల క్షత్రియులు పరిపాలించినట్లు చరిత్రల వలనను శాసనముల వలనను స్పష్ట మగుచున్నది.

అప్పుడు రాజ్యపాలకులుగ నుండినవారు బ్రిటిషు రాజ్యారంభమందును నున్నతదశయం దుండి కాలక్రమమున నేఁటికిని గొంద ఱందందు జమీనాపాలకులుగ నుండి తమ పూర్వౌన్నత్యమును సూచింపుచునే యుండిరి. ముఖ్యముగా దక్షిణదేశమునఁ దిరుచినాపల్లి, తిరునల్వేలి మండలములందు నగ్నికుల క్షత్రియ పాలితములైన కొన్ని జమీనాలు గలవు. వానిలో "ఏయాయురం పన్నై" జమీా "అలఘాపురి" జమీా "శివగిరి" జమీా యనునవి తిరునల్వేలి మండలమునందును, 'ఉదయార్పాలియం' జమీా "అరియాలూరు" జమీా యనునవి తిరుచునాపల్లి మండలమునందును, చిదంబరముచెంతఁగల "పిచ్చవరం" జమీా యనునది దక్షిణార్కాడు మండలము

నందును, "మేల్పాకము" జమీ చెన్నపురి ప్రాంతమందును గలవు.

—: ఆ ధు ని కు లు . :—

ఆంధ్రదేశమున నగ్నికులక్షత్రియు లైన జమీందారులు లేకుండినను ధనధాన్యసంపత్తితోఁ దులఁదూఁగు చుండి కీర్తివిస్తారు లైన కొన్ని కుటుంబములవారు గలరు. వారిలో—పొన్నమండ, పోతాబత్తుల, బత్రె, కత్రీ, మల్లాడ మున్నగు గృహనామములు గల వారు కోరంగిలోను, తెలుకోటి, కోకిలగడ్డ, జల్ల, పినపోతు చెక్క, పొన్నాడ మొదలగు గృహనామములుగలవారు తాళ్ళరేవునందును; కోల, సీసు, అను నింటిపేర్లుగలవారు నీలపల్లిలోను; కామాడ, అనువారు యానాములోను; కొపనాతి, కొల్లు, రేవు, తాడి యనువారు బెండమూర్లంకలోను; పెదశింగు (ప్రెసింగు), బలగము ననువారు బందరునందును; చెన్నువారు విశాఖపట్టణమునందును మఱికొన్ని తావులందు మఱి

కొందఱును విదేశ స్వదేశములతో నావికా వ్యాపార మొనర్చుచు నైశ్వర్యకాములై యుండిరి. వారిలోఁ గీర్తిశేషులగు మల్లాది సత్యలింగము నాయకరుగా రెంతయుఁ బ్రశంసనీయులు. వీరు దమ స్వార్జిత మగు నిరువదిలక్షల ధనములో నేనిమిదిలక్షల రూప్యములను ధర్మకార్యముల కై వినియోగింప మరణశాసనమును వ్రాసిరి. అందు—

(1) విదేశములకు నున్నత విద్యాభ్యాసమున కై వెళ్ళు విద్యార్థి కొకనికిఁ బ్రతివత్సరము వేతనము నిచ్చుట.

(2) బాలుర విద్యావిధానమునకును, జీవనోపాధికి ననువైన శిల్పకళల నేర్పుటకును నొక మాధ్యమిక పాఠశాల నిర్మాణ మొనర్చుట.

(3) దేవాలయ ప్రతిష్ఠాపనల రెంటి నొనర్చుట.

(4) ఇన్నూరు బీదసాదల కన్నదాన మొనర్చుట కవకాశము గల యొక ధర్మసత్ర మేర్పరచుట.

మున్నగు మహాత్కార్యము లొనర్ప శాసించి పరమపద మందెను. తద్ధర్మకర్త లీ మహాత్కార్యముల మిక్కిలి పరిశీలనాభావమున నెఱవేర్చియు నెఱవేర్చుచు నుండిరి.

గోదావరీ మండలమునఁగల బెండమూర్లంక నివాసస్థులగు కొవనాటి కృష్ణమ్మగారు దివ్యక్షేత్రముగఁ బరిగణింపఁ బడుచున్న యంతర్వేది యందు విశేషధనవ్యయ మొనర్చి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి యాలయమును గట్టించి విశేషవైభవముతో నేఁటికిని సాంవత్సరికోత్సవములు జరగునట్లేర్పఱచి యుండిరి. ఈ యుత్సవమునకు జనులు తండోపతండములుగ వివిధప్రాంతముల యందుండి పోయి స్వామిని సేవింపు చుందురు.

ఈ యాలయకర్త యయిన కృష్ణమ్మగారు మహాభక్తులైనట్లు వారినిగుఱించి యాప్రాంతములవా రనేక చిత్రగాథలఁ జెప్పుకొనుచుందురు. అందు నొకటి రెంటి నీక్రిందవివరించెదను.

(1) "కృష్ణానదీతీర మండలి యొక బ్రాహ్మణునకు మధ్యకాలమున నేత్రదృష్టి తొలఁగి యంధత్వము సంప్రాప్తంబయ్యెను. అప్పుడు మిక్కిలి విచారగ్రస్తుఁడై యుండ నొక నాఁటిరాత్రి స్వప్నమునందాపరుని యిష్టదైవము సాక్షాత్కరించి నీవు నాభక్తుఁడైన కృష్ణమ్మ యను నతఁడొకఁడు బెండమూర్లంకనివాసి గలఁడు. వాని యొద్ద కేగిన నీ యంధత్వంబు వాయఁగలదని చెప్పెను. అంత నావిప్రుఁడు బెండమూర్లంకకు వచ్చి విచారించి కృష్ణమ్మగారు కార్యాంతరములచేఁ దాళ్ళరేవునందుండినట్లు తెలిసికొని యచ్చటి కేఁగి కృష్ణమ్మగారిని దర్శించి తనయుదంతమును స్వప్నవిధానమును నెఱిఁగింపఁ గృష్ణమ్మగారు భగవంతుని కారుణ్యమునకుఁ బరమానందభరితులై అయ్యా! సమస్తసృష్టి చిత్రములకును భగవంతుఁడు కారణుఁడయ్యు నాయా కార్యములను నాయా మానవాళిచేఁ జేయించి మనుష్యుల ద్వితీయకారణులుగ నొనర్చుచుండును. కావున మీ యంధత్వంబు వాయఁగలనాఁడు భగవంతుఁడయ్యు నది నాచేఁ జేయింప నెంచెఁ గాఁబోలు! అని దైవధ్యానపరాయణులై తనచేత నున్న తడివస్త్రమును వాని కిచ్చి దీనిచే మీ కనులను దుడుచుకొనుఁడని చెప్పెను. ఆ బ్రాహ్మణుఁడట్లొనర్ప వానికి వెంటనే చక్కని నేత్రదృష్టి గలుగ మిగుల సంతోషించి యచట నుండి వీడ్కొనెను.

(2) ఒక దినమున బెండమూర్లంక గ్రామమునకు 15 మైళ్ల దూరమునఁగల యంతర్వేదిగ్రామ మందలి పెద్దలును జిన్నలును సవారిబోయల మోఁత విని కృష్ణమ్మగారువచ్చుచున్నారని యెదురేఁగి సవారితోఁ గూడ శ్రీ నృసింహస్వామి వారి యాలయమునకును రాఁగా నా గుడితలుపులు వాని యంతట నవియే తెఱచుకొనెను. అంత సవారితోఁగూడ బోయలును గృష్ణమ్మగారును దేవాలయములోనికిఁ బ్రవేశించిన వెంటనే యాలయకవాటములు మఱల నవియే మూసి

కొనెను. అంతఁ బ్రక్క నున్న వారిదియేమి యాశ్చర్యమా
యని తలుపులఁ దెఱచుకొని లోనికి వెళ్ళి చూడఁగ నందు
నెవ్వరును గనఁ బడరైరి. ఈ చిత్రమును గ్రామములో వింత
వింతలుగఁ జెప్పికొనసాఁగిరి. నాఁటికిఁ బ్రొద్దుఁగ్రుంకెను. మఱు
నాఁడు బెండమూర్లంకనుండి కృష్ణమ్మగారు గడచిన దినమునఁ
బరమపద మందిరనువార్త వచ్చెను. అప్పుడు పౌరులెల్లరు
కృష్ణమ్మగారు నృసింహస్వామివారిలో నైక్యమైరని తెలిసికొని
మిక్కిలి భక్తిశ్రద్ధలఁ జూపిరి.

ఇట్టి కథ లనేకములు సెప్పుదురు. ఇందలి సత్యా
సత్యము లెట్లున్నను గృష్ణమ్మగా రత్యంతభక్తాగ్రేసరు లని
యిప్పటికిని నాప్రాంతముల వారు విశ్వసింపుచుందురు.

వాడపల్లిలోఁ గల శ్రీవేంకటేశ్వరాలయము తాళ్ళ
రేవు వాస్తవ్యులయిన పినపోతు గజేంద్రుడుగారిచేఁ గట్టింపఁబడి
నది. ఇందును బ్రతివత్సరము మిక్కిలి గొప్పయుత్సవములు
గావింపఁబడు చుండును.

నీలపల్లి నివాసు లగు క్షత్రి కూరేశులుగా రమితధనా
ఢ్యులును భక్తితత్పరులును నై మూఁడు సారులు సువర్ణతులా
భారములఁ దూఁగి మూఁడుదోసిళ్ళ వరాలను ఆయవరము
దేవాలయమున కొసఁగి నట్లు చెప్పుదురు.

బందరు నందుఁ గల రావుసాహెబు ప్రెశింగు (పెద
శింగు) వెంకట రంగయ్యగారి తండ్రి యగు స్వామి యనువారు
ముప్పదిరెండు దేవళములలో ధ్వజస్తంభప్రతిష్ఠాపనములను జరి
గించి మిక్కిలి భక్తితో నుత్సవాదుల జరిగించి యుండిరి.

రాసులోని తిరువలిక్కేణి (Triplicane) యందుఁ
గల శ్రీపార్థసారథిస్వామి కోవెల మిక్కిలి గొప్పదియై పేరె
న్నికగాంచి యుండెను. ఈ యాలయ నిర్మాత పల్లవప్రముఖుఁ
డై యుండెను. అందుచే నా స్వామివారికిఁ బ్రతివత్సరము
నొకదినమున నగ్నికులు లొక గొప్ప యుత్సవమును
జేయించెదరు. ఈ యుత్సవము మదరాసులోని కోమలేశ్వ
రము పేటలోఁ గల కులశేఖరము పెరుమాళ్లు సభవారి
యాజమాన్యమున జరుపఁ బడు చుండును.

అట్లె చింతాద్రిపేటలోఁ గల యాదికేశవ పెరుమాళ్ళ
యుత్సవమునుగూడ నీకులజులచేతనే జరిగింపఁబడు చుండును.
మైలాపూరులోని కపాలేశ్వరస్వామివారి యాలయ మందు
ప్రథమహారతి నిచ్చు నధికారము తమకే (అగ్నికులక్షత్రియు
లకు) గలదని హైకోర్టువారి తీర్మానము స్థిరపఱుచు చున్నది.
ఈ యాలయమును బల్లవులె కట్టించి యుండిరి. చిదంబరము
లోని కోవెలయు హిరణ్యవర్మచేఁ గట్టింపఁబడినట్లుశాసనములు

గలవు. షియాళిలోని వైదీశ్వరస్వామివారి యాలయమును బల్లవరాజనిర్మిత మైనదియే.

మఱియుఁ జెన్నపురిలోని శాంథోము (St. Thome)ను కందప్పరాజను బల్లవుఁడు పాలించు చుండ దత్కాలమున నందుఁ బ్రవేశించిన క్రైస్తవ మిషనరీల బోధఁ దుప్పొంగి తానును దనతో మఱికొందఱును క్రైస్తవు లైనట్లు తెలియు చున్నది. ఈ కందప్పరాజు భక్తిపారవశ్యత గలవాఁడై యన్య బోధలకుఁ జెవియొగ్గి యట్లయ్యెను.

ఇట్లు దైవభక్తియు గౌరవాసక్తియుఁ గలిగి నడుచుకొను చుందురు. ఇంతియగాక సంఘాభివృద్ధికి దేశాభ్యుదయమునకుఁ బాటుపడుచుండువారును గల రనుట కొకటి రెండు విషయ ముల మాత్రము వివరించెద:—

1888 వ సంవత్సరమున నేర్పడిన వహ్నికులక్షత్రియ సంఘము వారిచే మదరాసునందు మూఁడును, కంచి, మధు రాంతకము, తిరుకాళి, కండరము, కుమాలము— అనుపట్టణ ముల నాలుగును విద్యాలయములు నెలకొల్పఁబడెను. చెన్న పురిలోఁ బచ్చయప్పకాలేజికి సంబంధించియున్న చెంగల్వనాయ కరు "టెక్నికల్ స్కూలు" నెలకొల్పఁబడియెను. ఈ మహాసీ యునిచే నొక యనాథశరణాలయముగూడఁ బోషింపఁబడు

చుండెను. గోవిందప్పనాయకర్ స్కూలను నదియు లోవరు సెకండరీ వఱకుఁగలిగి యీకులజుల కీర్తి చిహ్నమై యున్నది.

స్వసంఘాభిమానముగలిగి సంఘపురోవృద్ధికి బాటు పడుచు సాంఘికుల యొక్కయు దేశపాలకులయొక్కయు గౌర వోన్నతుల కర్హులైనవారు పెక్కండ్రు గలరు. వారిలోఁ బ్రస్తుత మున్న బందరువాస్తవ్యులు శ్రీయుత పెశింగు వెంకటరంగయ్యా గారు ప్రథమగణ్యులై యుండిరి. వీరు బాల్యమునుండియు మిగుల ధైర్య స్థైర్యములు గలవారై తమ 20 వ యేటఁ దమతండ్రిగారి నావలలో నావికోద్యోగమునఁ బనిసేయుచు నెనిమిది సంవత్సరములవఱకు సముద్రతీరపట్టణము లన్నిటికి బోయియుండిరి. ఈ కాలములో సముద్రవ్యాపారమును వర్తకరహస్యమును బాగుగా గ్రహించినవాఁ డగుటచే మచిలీ పట్నమునందు వర్తకము నొనరింపఁ బ్రారంభించెను. వీరి జనకుని యొక్కయు సోదరుని యొక్కయు మరణానంతరమున నెల్లవిషయములకు దానే స్వతంత్రుఁడై విరివిగ వర్తక మారం భింపసాగెను. ముఖ్యముగా వీర నేకవ్యాపారములను వృద్ధికి దెచ్చిరి. ఒకదాని తరువాత నొకటిగాఁ బది యోడలఁగట్టించి వర్తకమును విరివిఁ జేయఁ దొడఁగిరి. ఇప్పటికి కొరమాండలు తీరమున గల నౌకాధికారులలో వీరే యధిక నౌకలు గల గొప్పవర్తకశిఖామణు లని యెన్నఁదగి యున్నది.

వీరన్నవీరి సంఘమునం దెక్కువ గౌరవముగలదు. వీరు తమసాంఘికులుగలసమీపగ్రామములందు బంచాయతికోర్టుల నిలిపి తమవారి వివాదవిషయముల నెల్ల తామె యుక్తాయుక్తముగఁ బరిష్కరింపుచుందురు. 1918వ సంవత్సరమున బందరులో జరిగినయగ్నికులక్షత్రియమహాజనసభయందీయన సభాధ్యక్షుఁడుగ నెన్నుకొనఁబడెను. ఆసందర్భమునఁదమ బాలురకొక వసతి గృహమును (Hostel) బదివేల రూప్యములు వెచ్చించి కట్టింప వాగ్దాన మొనరించి యట్లే కావించుచుండిరి. అందు సంఘబాలురకుచితభోజనాదిసౌకర్యములొసఁగఁబడుచుండును.

ఈ వసతిగృహమున నాయుర్వేదశాస్త్రానుసారముగనౌషధముల సిద్ధము జేయించి, యొక భిషగ్వరు నుంచి పెక్కండ్ర కుచితముగ నౌషధము లిచ్చున ట్లేర్పాటు గావించిరి. ఈ విధానము కొంత కాలమువఱకు జరిగినది. కాని తత్సమీపముననే యాంగ్లేయౌషధశాల (Hospital) యుండుటచే నీ యాయుర్వేదౌషధశాలకు వచ్చు వా రరుదగు చుండుటచేఁ బ్రస్తుత మిది నిలిపివేయఁబడెను.

ఒకప్పు డనఁగా 1918 సం॥ లో దుర్భిక్షము సంప్రాప్తమయి పేదసాదలు జీవింప నాధారము గనఁజాలక క్షుద్బాధచేఁ బ్రాణములు వోవుచున్న తఱిని బందరు చుట్టుపట్ల గ్రామ

ములందుఁగల కొందఱు నిఱుపేదలు ప్రాణములకుఁ దెగించి బియ్యపుకొట్లను దోపిడి చేయసాఁగిరి. వీరు కేవల మన్నాపన్నులయి కావించుచుండిన వారగుటచే నట్టి వారికి రెండు దినములు తమ సొంత బియ్యపు బస్తాలను దెప్పించి విరివిగఁ బంచిపెట్టించిరి. పిమ్మటఁ గూడఁ గొన్నాళ్ళ వఱకు బజారు వెలకంటె మిక్కిలి తక్కువ వెలకు నిచ్చుచు బీదల కృతజ్ఞతకుఁ బాత్రులయిరి.

వీరు జర్మనుల సంగ్రామకాలమైన 1917 వ సంవత్సరమున నాయా సందర్భములయందు విరివిగ బీదల కన్నప్రదానము లను గావించి యుండిరి. ఇంకను మఱికొన్ని కారణములచే సంతృప్తినొంది దొరతనమువారు శ్రీయుత ప్రెగింగు వెంకట రంగయ్యగారికి 1920 వ సం॥ జనవరి 1 వ తేదీని "రావుసాహెబ్" బిరుద మొసంగి గౌరవించిరి.

అంతియగాక బందరునందలి మునిసిపల్ కౌన్సిలు సభ్యుఁడుగను, బెంచిమేజస్ట్రీటుగను నెన్నుకొనఁబడిరి. మఱియు పబ్లిసిటీబీరోయందు గౌరవ సభ్యులుగను మదరాసు శాసనసభాసభ్యులుగను నెన్నుకొనఁ బడిరి.

వీరిలో రాజకీయోద్యోగమునందును ఘనతర పదవుల నలంకరించినవారు కొందఱు గలరు. గొప్ప యింజనీయరు

పదవియం దుండి బెజవాడ చెంతఁ గృష్ణానది కానకట్ట గట్టించిన బరంపుర వాస్తవ్యులు కీర్తిశేషు లగు దివాన్ బహాదరు వాతాడ వెంకటరెడ్డి నాయుఁడుగారును, రాజమహేంద్ర వరమున డిస్ట్రిక్టు సర్జనుగఁ బనిచేసిన కీర్తిశేషులును, బర్లాకిమిడి వాసులును నగు కొప్పాడ జగ్గారావు నాయుఁడుగారును నగ్నికుల క్షత్రియవంశోద్భూతులే. మదరాసునందు న్యాయవాద వృత్తియందున్న వారును మఱికొన్ని యున్నతోద్యోగము లందున్న ప్రముఖులును గలరు.

ఇఁక నీచరిత్ర ముగియుచున్నది. సృష్టియందు నొకప్పుడు మహోన్నత దశ నందిన యొక వ్యక్తి కాలక్రమముచే మఱి కొంతకాలమున కథఃపతితమై యూరును బేరును లేకుండ నదృశ్య మగుటఁ జరిత్రలవలనఁ దెలిసికొనుచుంటిమి గదా! భూగతమై యంతరించిన సామ్రాజ్యములు చరిత్ర పరిశోధకులకు గోచరించుచునే యున్నవి.

యవనపండితుఁ డగు యరిస్టాటిల్ జీవరాసులకుం బోలె జాతులకును బాల్య యౌవన వృద్ధ మరణావస్థలు గలవని విశదీకరించి యుండెను. జాతియుఁ దొలుత బాల్యదశయం దుండి క్రమక్రమమున విజృంభించి కీర్తిసంపద లంది మఱి కొంతకాలమునకు శిథిల మయి పిమ్మట నామమాత్రావశిష్ట

ములుగ జీవన్మృతి ననుభవించు చుండుట ప్రకృతిధర్మము. వసంతర్తువునందుఁ బత్ర కుసుమ ఫల సముపేతము లై పరిశోభించు భూరుహములు, శిశిర్తువు ప్రవేశించువఱకు శోభాయమానంబుగ నుండి పిమ్మట ఋతుధర్మము ననుసరించి తమ పూర్వశృంగారమును బాసి మోడు లై కళావిహీనము లై యుండునుగదా. ఇట్టివి కొన్ని మఱల వసంతాగమమునఁ జగిరింప వచ్చును. కొన్ని యట్లే నిలచిపోవచ్చును. ఇవ్విధముననె జాతుల పరిస్థితులను నీచోచ్చదశల నందుచుండును. ఇది భగవంతుని విలాసకృత్య మని యోజింపఁ దగి యున్నది.

కావున నెల్లరును దమతమ పూర్వౌన్నత్యంబుల స్మరణకుఁ దెచ్చికొని విధివశంబున నోడలు బండ్లు బండ్లోడ లగునట్లు తమ ప్రస్తుతస్థితికిఁ గాలచక్రపరిభ్రమణమాహాత్మ్యమని యోచింపుచు నోపినంతవఱకు నున్నతస్థితి వడయఁ గృషి సల్పుటయ కర్తవ్య మని యెంచి తమ విధ్యుక్త ధర్మములఁ నెఱవేర్చుకొనుచుందురుగాక.

—* సంపూర్ణము *—

ఏతద్గ్రంథకర్తచే రచింపఁబడి ప్రకటింపఁ బడిన గ్రంథవివరము.

1 నానారాజన్య చరిత్రము. శ్రీ వేంకటగిరి మహారాజాగారిచే రూ॥ 500 లును, శ్రీ రాజా భుజంగరావు బహాదరుగారిచే నొక సువర్ణపతకమును బహుమతి వడసినది. శ్రీయుత చిర్రావూరి లక్ష్మీ నారాయణ ప్రసాదు బి. ఏ. గారిచే (డిప్టీ కలెక్టరు-గుంటూరు) వ్రాయఁబడిన పీఠిక గలదు. చిత్రపట శోభితము. 300 పేజీలు, కాలికో బైండు. 3—0—0

2 పల్లవరాజ చరిత్రము 1—0—

3 తుఖారామ్ (గజపతిరాజపుత్రిని కృష్ణరాయలు పెండ్లాడిన విధానము తెలుపు పద్యకావ్యము). 1—0—

4 చంద్రకాంత. (ఆఱంకముల నాటకము-నాల్గవ కూర్పు) 1—0—0

5 జపానీయము. (రష్యా జపాన్ యుద్ధము. అయిదంకముల నాటకము). 0—12—0

6 వాసంతిక. (స్కాటు నవలనుండి యనువాదింపఁబడిన యైదంకముల నాటకము. ఇంటర్ మీడియేటుకు 1923-24 లలో బఠనీయ గ్రంథము. రెండవకూర్పు). 1—4—

7 వినోదిని. (Social Drama in 6 Acts) 1—0—

8 ప్రియదర్శిక. (మనోహరమైన నవల). 0—12—

9 మార్కండేయ విలాసము. (హరికథ). 0—12—0

10 పాదుకా పట్టాభిషేకము. (హరికథ). 0—12—0

11 గిల్టుశాస్త్రము. 0—4—0

12 శ్రీ విశ్వాత్మప్రభు శతకము. 0—4—

13 హాస్యరసమంజరి. 0—2—

Printed at the Vani Press, Bezwada.

1792

1792

END OF
TITLE